

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

14-10-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 254, పేజీలు : 12 వెల : 6.50


ఆంగ్‌శాన్ సూకీకి 25 యేళ్లు జైలు పొడిగింపు 9లో

నడిరోడ్డుపై కాలిన బస్సు 21 మంది సజీవ దహనం

## వచ్చే జనవరి-ఫిబ్రవరికి అన్ని స్కూళ్లలో ఇంటర్నెట్



- పేద, సామాన్య,మధ్య తరగతి విద్యార్థులకు ఖరీదైన విద్యను అందిస్తున్నాం: సిఎం జగన్
- విద్యా, ఆరోగ్యం, వ్యవసాయరంగాల్లో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు
- ఎటువంటి వక్రీకరణలను పట్టించుకోం, మా బాటలో లక్ష్యాల వైపు అడుగులు వేస్తాం
- ప్రతి మండలంలో 17 నుంచి నాన్ అకడమిక్ అధికారి నియామకం

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యా, ఆరోగ్యం, వ్యవసాయరంగాల్లో తమ ప్రభుత్వ మూడేళ్ళ పాలనలో విప్లవాత్మక మార్పులను తీసుకుని వచ్చామని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఎన్నడులేని రీతిలో ఈ మూడు రంగాలపై డబ్బు ఖర్చుచేసామన్నారు. ప్రభుత్వం తలెత్తుకుని గర్వంగా చెప్పుకునేట్లుగా ఈ మూడు రంగాల్లో పనులు చేసామన్నారు. విద్యారంగంలో కార్పోరేట్‌రంగంలో లేని సంస్కరణలను తీసుకుని వచ్చామన్నారు, పేద, సామాన్య, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు ఖరీదైన విద్యను అభ్యసించేందుకు వీలు కల్పించామన్నారు. దురదృష్టవశాత్తు విపక్షాలు, కొన్ని ప్రసార, ప్రచురణ మాధ్యమాలు తమ ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంను చదవలేక మానేస్తున్నారంటూ వక్రీకరణ చేస్తున్నారన్నారు. ఇలాంటి వక్రీకరణ చేయడం వెనుక ఉద్దేశం ఏంటన్నారు. మంచి మాటలు చెప్పి. పిల్లల భవిష్యత్తుకు నైతిక స్థైర్యాన్నివ్వాలన్నారు. అయినప్పటికి వారు బాధ్యతయుతంగా వ్యవహరించకుండా వక్రీకరిస్తున్నారంటే ఆశ్చర్యం వేస్తోందన్నారు. ఇటువంటి వాటిని ఎదుర్కొంటూ తమ లక్ష్యాల వైపుకు ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. గురువారం తన వ్యక్తిగత కార్యాలయంలో సిఎం జగన్ పాఠశాల విద్యపై సమీక్షను నిర్వహించారు. ముఖ్యమంత్రి ఆదేశాలను అనుసరించి గత సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఈ సమావేశంలో అధికారులు ≫2

# 'అనంత'కు భారీగా వరద నష్టం

### మూడు రోజులుగా ఎడతెరిపిలేని వర్షం

### నిండుకుండలా చెరువులు

### ఆక్రమణలకు గురైన నడిమివంక

**అనంతపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లా అంటేనే కరువులకు ప్రసిద్ధి. ఎప్పుడూ వర్షాభావంతో విలవిలలాడుతుండేది. ఈ ఏడాది అందుకు విరుద్ధం, వద్దుబాబోయ్ వర్షాలు అనే రీతిలో వర్షాలు పడుతున్నాయి. అనంతపురం జిల్లాలో ఎక్కడ చూసినా చెరువులు నిండుకుండలా తయారయ్యాయి. ఏ చెరువు ఎప్పుడు తెగుతుందో అన్న భయం చెరువులోతట్టు ప్రాంతాల్లో వున్న ప్రజల్లో ఆందోళన నెలకొంది. ముఖ్యంగా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల అనంతపురం నగరం శివారు ప్రాంతాలు జలమయమయ్యాయి. పట్టణ నడిబొడ్డున వున్న 4,5,6 రోడ్లలోకి నీరు వచ్చాయంటే పరిస్థితి ఎలా వుందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా గురువారం రాత్రి జిల్లాలో భారీవర్షాలు కురిశాయి. అనంతపురంలో 152 మిల్లీ మీటర్లు, బుక్కరాయముద్రం 120, రాయదుర్గం 136, పెద్దపప్పూరు 116, గుత్తి 98, యాడికి 83, పుట్లూరు 85, డి.హీరేహాల్ 65, విడపనకల్లు 58, ఉరవకొండ 56, బొమ్మనహాల్ 50 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. ఈ విధంగా ఎక్కడ చూసినా మంచి వర్షాలు పడ్డాయి. ఈ వర్షాల ప్రభావం అనంతపురం నగరానికి సమస్యగా తయారైంది. ఇందులో భాగంగా బుక్కరాయసముద్రం వద్ద అనంతపురం చెరువు ప్రవాహం ఎక్కువై ఓ సిమెంట్‌ట్యాంకర్ నీటి ప్రవాహంలో కొట్టుకపోయింది. ఈ సంఘటనలో డ్రైవర్‌ను ప్రాణాలతో పోలీసులు రక్షించారు. ప్రధానంగా పట్టణ నడిబొడ్డున వున్న నడిమివంక నిలువునా ఆక్రమణకు గురైంది. నడిమి వంక పెద్దస్థాయివంకలావుంది. 6వరోడ్డు ప్రాంతంలో 120 మీటర్లు వెడల్పు వుండేది. ఎగువభాగాన, ≫2



నీటిలో కొట్టుకపోతున్న సిమెంట్ ట్యాంకర్

## తక్షణ సాయం రెండు వేలు: సిఎం

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** అనంతపురంలో భారీవర్షాల కారణంగా ముంపు సమస్యను ఎదుర్కొంటున్న బాధితులందరిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. వారందరికి పునరావాసం కల్పించడంతో పాటుగా బాధిత కుటుంబాలోక్కింటికి తక్షణ సాయంగా రూ.రెండువేల చొప్పున అందించాలని ఆదేశించారు. అనంత పురంలో కురిసిన భారీ వర్షాలు, అనంతర పరిస్థితులపై సిఎం జగన్మోహనరెడ్డి తన వ్యక్తిగత కార్యాలయంలో అధికారులతో అత్యవరస సమావేశాన్ని నిర్వహించారు. అక్కడి కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులతోను ≫2

## నేటినుంచి విజయవాడలో సిపిఐ జాతీయ మహాసభలు

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో ఈ నెల 14 నుంచి 18వ తేది వరకు సిపిఐ జాతీయ మహాసభలు జరగనున్నాయి. 47 ఏళ్ల విరామం తరువాత విజయవాడ నగరం వేదికగా ఈ సభలు జరుగుతున్నాయి. సభల ప్రారంభ రోజైన శుక్రవారం విజయవాడ నగరంలో ఎర్రదండు కవాతు, భారీ ప్రజా ప్రదర్శన, బహిరంగ సభలు జరుగుతాయి. దేశం నలుమూలలనుంచి ఈ సభకు భారీగా కార్యకర్తలు హాజరు కానున్నారు. 15వ తేది నుంచి 18వ తేది వరకు ప్రతినిధుల సభలు జరుగుతాయి, ఈ సందర్భంగా అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రీయ పరిణామాలపైన, పార్టీ భవిష్యత్తు వ్యవహార సరళిపైన చర్చిస్తారు. పార్టీ నూతన కార్యవర్గ ఎన్నిక కుడా జరుగుతాయి. ఈ సభల గురించి మాజీ ఎంఎల్ఏ, సీపీ రాష్ట్ర సమితి కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ నిరుపేదలు, బడుగు బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పని చేస్తోందన్నారు. రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం తమ పార్టీ 97 ఏళ్లుగా అహర్నిశలు శ్రమిస్తోందన్నారు. విజయవాడలో 1961లో తొలి సారిగా సిపిఐ ఆరవ మహాసభలు, ఆ తరువాత 1975లో 10వ మహాసభలు జరిగాయన్నారు. సుదీర్ఘ విరామం అనంతరం విజయవాడలో తిరిగి 24వ జాతీయ మహాసభలు జరుగుతున్నాయన్నారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిణామాల నేపథ్యంలో జరుగుతున్న ఈసభలకు అత్యంతప్రాధాన్యత సంతరించుకుందన్నారు. 12 దేశాల నుంచి కమ్యూనిస్టు నాయకులు, వామపక్ష పార్టీలనేతలు, విపక్షాల నాయకులు ఈ మహాసభలకు హాజరవుతారని తెలిపారు.

**భవసారూప్యపార్టీలు ఏకం కావాలి: సిపిఐ నారాయణ**

కాంగ్రెస్, బిజెపిలకు వ్యతిరేకంగా రాజకీయ ప్రత్యామ్నయం ఏర్పాటుకు భావసారూప్యం కలిగిన పార్టీలన్ని ఐక్యం కావాల్సిన అవసరం ఉందని సీపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ వ్యాఖ్యానించారు. ప్రాంతీయ పార్టీలో బలమైన శక్తిగా ఉన్న పార్టీ వైకాంగ్రెస్ అన్నారు. అంతటి గట్టిగా ఉన్న పార్టీ భారతీయ జనతాపార్టీకి ఎందుకు సహకిస్తున్నారనే విషయం అర్ధం కావట్లేదన్నారు. కేంద్రం ఆడించినట్లు ఎపి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. విజయవాడలో శుక్రవారం నుంచి సిపిఐ 24వ జాతీయ మహాసభలు జరుగుతున్న నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ జాతీయ స్థాయిలో బిజెపికి ప్రత్యామ్నయ శక్తులను ఏకం ≫2



## 'గర్జన' సక్సెస్ చేయండి

### వైవి సుబ్బారెడ్డి

**విశాఖపట్నం (అల్లిపురం), అక్టోబరు 13, ప్రభాత వార్త :** విశాఖ పాలనా రాజధానిగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించారు. ఆ నిర్ణయం కార్యరూపం దాల్చవలసిన అవసరం ఎంతైనా ఉందని ఉమ్మడి విశాఖ జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి అన్నారు. ఈనెల 15వ తేదీన విశాఖలో నిర్వహించ నున్న విశాఖ గర్జన కార్యక్రమం సన్నాహక సమావేశం మద్దిలపాలెం వైఎస్సార్సీ కార్యాలయంలో గురువారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే అధికార వికేంద్రీకరణకు శ్రీకారం చుట్టారని, దీనికి ప్రతిపక్ష పార్టీ అడుగడుగునా అడ్డు పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో వికేంద్రీకరణ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. రాష్ట్ర ≫2

## విద్య, వైద్యంలో ఎపి విధానం భేష్

### బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్



బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్‌తో మాట్లాడుతున్న మంత్రి విడదల రజని

**సచివాలయం, అక్టోబరు13, ప్రభాతవార్త:** విద్య, వైద్య రంగాల అభివృద్ధి విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు అద్భుతంగా ఉన్నాయని బ్రిటీష్ డెప్యూటీ హై కమిషనర్ హెచ్ఇ గారెత్ విన్ ఓవెన్ తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజినితో బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గురువవారం ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూకే-భారత్ మధ్య విద్యార్థుల పరస్పర మార్పిడి విధానం అమలులోఉందని, ఈ విధానంతో భారతీయవిద్యార్థులకు ఎంతోమేలు జరుగుతుందని వివరించారు. ముఖ్యంగా వైద్య విద్యలో అత్యాధునిక విధానాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంపై భారతీయ విద్యార్థులకు కావాల్సినంత పట్టు లభిస్తుందని తెలిపారు. ఎపి వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలో 104, 108 కాల్ సెంటర్లను సందర్శించానని, అద్భుతంగా పనిచేస్తున్నాయని ఇలాంటి వ్యవస్థలను యూకేలోనూ నెలకోల్పేలా చూస్తామని తెలిపారు. కొత్తగా 17 మెడికల్ కాలేజీలు ఎపిలో నిర్మిస్తుండడం ప్రశంసనీయమన్నారు. యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) యాక్షన్ ≫2





ప్రాణాలకు తెగించి ప్రజలను కాపాడుతున్న డిఎస్‌పి శ్రీనివాసులు, తదితరులు


నడిమివంక ఉధృతంగా పారుతున్న దృశ్యం

# భారీగా వరద నష్టం

≫ దిగువభాగాన 20 మీటర్లు కూడా లేదంటే పరిస్థితి ఎలా వుందో అర్థం చేసుకోవచ్చు. పెరిగిపోతున్న నగర జనాభాకు తగ్గట్లు పాలకులు ఇళ్లపట్టాలు ఇవ్వకపోవడం వల్ల నడిమివంకను ఎగువభాగం, దిగువభాగాన్ని పేదలు ఆక్రమించుకుని ఇళ్లు నిర్మించుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఈ విధంగా నిర్మించు కున్న ఇళ్లకు పట్టాలు కూడా ఇచ్చారు. 6వరోడ్డు వద్ద 120 మీటర్లు వెడల్పు వున్న నడిమివంక రుద్రంపేట వద్ద 20 మీటర్లు కూడా లేదంటే పరిస్థితి ఎలా వుందో అర్థం చేసుకోవచ్చు. నడిమివంక పైభాగం నుండి కింద భాగం వరకు ఆక్రమణలు తొలగించాల్సిన అవసరం ఎంతైనావుంది. ఆక్రమణలు తొలగించి నిరాశ్రయులకు జగనన్న కాలనీల్లో ఇళ్లపట్టాలు ఇచ్చి ఇళ్లు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా వుంది. భారీ వర్షాలవల్ల నడిమివంక ఆక్రమణకు గురికావడం వల్ల ఎన్నో కాలనీలు నీట మునిగాయి. ముఖ్యంగా రుద్రంపేట, చంద్రబాబు కాలనీ, వికలాంగులకాలనీ, ఆదర్శనగర్, జాకీర్‌కొట్టాల్, సుందరయ్యకాలనీ, 5వ రోడ్డు, 6వరోడ్డు, రజకకాలనీ, రంగస్వామినగర్, మహదేవకాలనీ, శ్రీశ్రీనగర్, ప్రశాంతినగర్, తదితర కాలనీలు నీట మునిగాయి. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి గురువారం దగ్గరుండి రుద్రంపేట వద్ద వున్న మరువవంక ఆక్రమణలను తొలగించాల్సి వచ్చింది. రుద్రంపేట పైభాగంలో ఆలుమూరు చెరువు, కాట్నేకాలువచెరువు, కక్కలపల్లిచెరువు నిండుకుండలా వున్నాయి. ఆ చెరువులు తెగితే భవిష్యత్తులో పెద్ద ప్రమాదం అనంతపురం శివారు కాలనీలకు నష్టం జరిగే అవకాశం వుంది. గతంలో ఎప్పుడూలేని విధంగా అనంతపురం శివారు కాలనీల్లో పడవలు, రబ్బర్‌ట్యూబులపై వెళ్లి బాధితులను పిలుచుకుని రావడం, ఆహారం పొట్లాలు పంపిణీ చేయడం లాంటివి చేస్తున్నారు. ఈ వరద నష్టాన్ని దృష్టిలో వుంచుకుని నడిమివంక, మరువవంక ఆక్రమణలు తొలగించే విషయంలో తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

# తక్షణ సాయం రెండు వేలు

≫ వర్చువల్ విధానంలో సీఎం జగన్ మాట్లాడారు. అనుహ్యంగా భారీ వర్షాలకు అనంతపురం జిల్లాలో వరదలు రావడంతో నిర్వాసితులైన వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. అధికారులు వెంటనే బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక చేయూ తతో పాటుగా నిత్యావసర సరుకులు అందజేయా లన్నారు. బియ్యంతో పాటుగా పామాయిల్, కంది పప్పు. బంగాళాదుంపలు, ఉల్లిపాయలు, వంటకు అవసరమైన వస్తువులన్నింటిని అందించాలన్నారు. ఈ వస్తువులు ప్రతి బాధిత కుటుంబానికి కచ్చి తంగా అందజేయాలని స్పష్టం చేసారు. వరా ్షలు తగ్గుముఖం పట్టిన తరువాత ఆస్తి, పంట నష్టంపై అంచనాలు తయారుచేసి నిర్ణీత సమయంలో వారికి పరిహారం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు.

# మహాసభలు

≫ చేసే అంశంపై జాతీయ సమావేశాల్లో కీల కంగా చర్చిస్తామన్నారు. భారతీయ జనతాపార్టీని వ్యతిరేకించేందుకు ఎవరు ముందు కొచ్చినా మేము సహకరిస్తామన్నారు. కేంద్ర విధానమైన, వ్యవ సాయ మోటార్లకు విద్యుత్తు మీటర్లను బిగించా లనే నిర్ణయాన్నిఎందుకు అమలు చేయడ మని ప్రశ్నించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే వ్యవసాయ మోటార్లకు బిగించడం లేదన్నారు. విశాఖలో అధికార పార్టీ నేతలే పెద్ద ఎత్తున భూ అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. విశాఖలో అధికారపార్టీ ఎంపీ భూములు ఎలా అక్రమించుకుంటున్నారో విజయ సాయిరెడ్డి చెప్పారన్నారు. దేశంలో మంచి సిఎంగా పేరు తెచ్చుకుంటున్న జగన్ తమ పార్టీ నేతల భూకబ్జాలపై సమాధానం చెప్పాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహిస్తు న్నామన్నారు.


గురువారం గవర్నర్ బిశ్వభూషణ్‌తో భేటీ అయిన సిఎం జగన్

# గవర్నర్‌తో సిఎం జగన్ భేటీ

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, భారతీరెడ్డి దంపతులు గురువారం సాయంత్రం గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌తో మర్యాద పూర్వకంగా సమావేశమయ్యారు. తాడేపల్లి నుంచి విజయవాడ రాజ్‌భవన్‌కు సతీసమేతంగా చేరుకున్న సిఎం జగన్‌కు రాజ్‌భవన్ సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాశ్ స్వాగతం పలికారు. వారిని గవర్నర్ హరిచందన్, ఆయన సతీమణి సుప్రవ హరిచందన్‌లు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిఎం జగన్ దంపతులు, గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ దంపతులను ఘనంగా సత్కరించారు. వారికి వృక్ష జ్ఞాపికతో పాటుగా శ్రీవెంకటశ్వరస్వామి ప్రతిమను అందించారు. సిఎం దంపతులను గవర్నర్ దంపతులు సముచిత రీతిన సత్కరించారు. అనంతరం గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అర్ధ గంటకు భేటీ పైగా అయ్యారు. పలు అంశాలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు, పురోగతిపైన, సమకాలీన రాజకీయ అంశాలపైన ఇరువురు చర్చించినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలులోకి తీసుకుని రానున్న కొన్ని పథకాల గురించి, తాజా రాజకీయ పరిణామాల పైన సిఎం జగన్ గవర్నర్ వద్ద ప్రస్తావించినట్లు సమాచారం.

అయితే వీరి ఇరువురి భేటీలో చోటు చేసుకున్న అంశాల గురించి అధికారికంగా ఎటువంటి సమాచారం వెలవడలేదు. రాజ్‌భవన్‌లో సిఎం జగన్‌ను స్వాగతించిన వారిలో ఆయన కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురామ్, సాధారణ పరిపాలన శాఖ రాజకీయ కార ్యదర్శి ముత్యాల రాజు, జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా, ఉప కమీషనర్ విశాల్ గున్ని, నగర పాలక సంస్థ కమీషనర్ స్వప్నిల్ దినకర్, ప్రోటోకాల్ డైరెక్టర్ బాల సుబ్రహ్మణ్య రెడ్డి తదితరులున్నారు.

# 'గర్జన' సక్సెస్ చేయండి

≫ విభజన సమయంలో ఏర్పాటు చేసిన శివరామకృష్ణన్ కమిషన్ రాష్ట్ర తర్వాత సర్వతోముఖాభివృద్ధికి అధికార వికేంద్రీకరణ అవసరమని పేర్కొన్నప్పటికీ అప్పటి ప్రభుత్వం అమరావతినే రాజధానిగా నిర్ణయించిందని సుబ్బారెడ్డి అన్నారు. అమరావతి కొంతమందికి మాత్రమే ఉపయోగ పడుతుందని దాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకునేందుకు అనువుగా మార్చుకున్నారని ఆయన అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి అమరావతి వాసులు ఎందుకు అడ్డుకుంటున్నారని సుబ్బారెడ్డి ప్రశ్నించారు. అమరావతి ప్రాంత అభివృద్ధికి ఉత్తరాంధ్ర ప్రజలు అడ్డుకోవడం లేదు కదా అని ఆయన అన్నారు. ఉత్తరాంధ్ర పౌరుడిగా ప్రతి ఒక్కరూ విశాఖ గర్జనకు స్పందించాల్సి అవసరం ఎంతైనా ఉందన్నారు. 15వ తేదీ ఉదయం 9 గంటలకు ఎల్ఐసి కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు హాజరుకావాలని అక్కడి నుంచి పార్క్ హోటల్ వద్ద ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వరకు పాదయాత్ర సాగుతుందని మార్గమధ్యంలో ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆయా ప్రాంత ఇన్‌చార్జి చర్యలు తీసుకుంటారని సుబ్బారెడ్డి తెలిపారు. మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాదయాత్రగా వస్తున్న అమరావతివాసులు ఉత్తరాంధ్రప్రజలను రెచ్చగొడుతున్నారని అన్నారు. విశాఖను ఎందుకు రాజధాని చేయాలనే విషయాన్ని పాదయాత్ర చేస్తున్న వారికి తెలిసేలా విశాఖ గర్జన ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్, అనకాపల్లి ఎంపీ సత్యవతమ్మ, ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు, పెందుర్తి ఎమ్మెల్యే ఆదీప్‌రాజ్, నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాజీ మంత్రి బాలరాజు, ఎమ్మెల్సీ వరుదుకళ్యాణి, మాజీ ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్‌బాబు, తిప్పల గురుమూర్తి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్ఏ రెహమాన్, విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఇన్‌చార్జి ఆడారి ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:13/10/22

| DAY - SINGAM SERIES Dr No:156 | DAY - KUIL SERIES Dr No:156 |
|---|---|
| 1st Prize Rs.100000/- 574683 | 1st Prize Rs.100000/- 338467 |
| 2nd Prize Rs.7000/- 06934 | 2nd Prize Rs.7000/- 10346 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02949 13824 14775 25176 33574 | 06446 20509 44876 47452 53520 |
| 45528 92754 92881 94494 97737 | 70006 74447 88263 95890 99780 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0439 1002 1287 1921 2105 2390 3110 | 1599 2100 3994 4099 4104 5511 6144 |
| 3141 6864 6523 | 7260 8158 9244 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0492 2500 2601 5357 6331 6858 7391 | 1456 2282 2890 3392 7297 7412 7597 |
| 8216 8548 9182 | 8123 8198 9873 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0023 1177 2491 3798 4753 6426 8510 | 0030 2599 4162 5683 6682 7915 9375 |
| 0079 1227 2731 3809 4813 6521 8543 | 0090 2676 4244 5815 6686 8116 9540 |
| 0223 1340 2791 4060 4938 6594 8907 | 0172 2810 4560 5851 6700 8276 9550 |
| 0467 1350 2819 4141 5010 6637 9205 | 0334 3001 4686 5972 6752 8311 9626 |
| 0504 1358 2897 4178 5155 6777 9354 | 0414 3095 4761 6044 6866 8415 9638 |
| 0556 1439 3025 4239 5473 7013 9485 | 0850 3230 4799 6058 6916 8549 9687 |
| 0590 1832 3083 4253 5497 7420 9717 | 1208 3254 4801 6065 7181 8777 9700 |
| 0803 1901 3142 4257 5640 7560 9731 | 1469 3261 4865 6098 7213 8782 9845 |
| 0901 2150 3203 4290 5670 7582 9742 | 1590 3413 4969 6104 7322 8855 9881 |
| 0946 2193 3209 4365 6028 7747 9984 | 1743 3484 4974 6274 7343 8919 9996 |
| 1012 2285 3343 4406 6093 7872 | 2225 3507 5061 6309 7467 9151 |
| 1042 2299 3389 4408 6213 8132 | 2271 3728 5106 6348 7473 9153 |
| 1085 2347 3601 4599 6246 8152 | 2420 3731 5393 6373 7646 9184 |
| 1144 2377 3626 4600 6248 8272 | 2483 3824 5539 6589 7783 9249 |
| 1173 2430 3738 4686 6371 8501 | 2572 3912 5619 6655 7871 9328 |

**ROSA DEER PLATINUM THURSDAY**
DrawDate on:13/10/22

| DAY - ROSA SERIES Dr No:156 | DAY - DEER SERIES Dr No:156 |
|---|---|
| 1st Prize Rs.100000/- 162159 | 1st Prize Rs.100000/- 917234 |
| 2nd Prize Rs.7000/- 58398 | 2nd Prize Rs.7000/- 49992 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01926 07995 13071 36776 37880 | 09000 16831 38827 46977 49439 |
| 46970 54136 73152 81361 85134 | 68141 73307 73923 74220 86733 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1827 3958 4001 4204 4859 5444 6271 | 0045 0567 0704 1045 1529 3288 3433 |
| 6610 6694 7366 | 3709 4432 4542 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0013 0916 1782 5765 6659 7939 8640 | 0816 3019 3345 5088 6087 6810 7026 |
| 8711 9043 9329 | 7673 7881 8183 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0012 2231 3925 4798 6515 7618 8952 | 0144 1400 3212 4603 5618 7946 8946 |
| 0274 2425 4047 4986 6558 7621 9079 | 0255 1432 3304 4618 5724 7954 8977 |
| 0416 2597 4049 5016 6583 7814 9220 | 0281 1526 3460 4683 5735 8179 9056 |
| 0598 2743 4177 5034 6629 7897 9234 | 0305 1951 3542 4685 5782 8201 9129 |
| 0717 3015 4181 5076 6660 7984 9344 | 0396 2069 3634 4791 6086 8261 9161 |
| 0938 3064 4225 5287 6749 8054 9675 | 0422 2280 3691 4793 6497 8353 9172 |
| 1002 3343 4249 5346 6818 8246 9738 | 0470 2419 3708 5073 6648 8373 9315 |
| 1111 3357 4326 5347 6820 8381 9808 | 0540 2486 3876 5084 6843 8390 9320 |
| 1178 3405 4460 5470 7042 8626 9859 | 0618 2503 3899 5097 6868 8417 9352 |
| 1550 3630 4619 5489 7166 8644 9980 | 0819 2578 3940 5181 7168 8446 9557 |
| 1669 3634 4623 5599 7227 8658 | 0895 2794 4092 5213 7196 8672 |
| 1753 3717 4666 5659 7255 8787 | 1040 2800 4159 5339 7233 8781 |
| 1829 3787 4669 5764 7299 8824 | 1200 3136 4212 5397 7590 8824 |
| 1889 3817 4721 5841 7469 8869 | 1249 3146 4570 5404 7671 8892 |
| 1987 3849 4763 6448 7551 8910 | 1304 3149 4596 5469 7942 8911 |

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:13/10/22

| DAY - THANGAM SERIES Dr No:156 | DAY - VAIRAM SERIES Dr No:15 |
|---|---|
| 1st Prize Rs.100000/- 456482 | 1st Prize Rs.50000/- 265741 |
| 2nd Prize Rs.7000/- 23008 | 2nd Prize Rs.7000/- 06407 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00934 38654 39766 52602 58708 | 02323 13694 14427 19345 30777 |
| 65762 82141 84756 84766 98737 | 51583 55671 68401 68690 89532 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0578 1709 1794 2746 4141 6932 7065 | 0272 0386 1128 3503 3525 4431 4610 |
| 7274 8228 8357 | 7998 8937 9467 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0705 1713 2411 4582 5514 5929 6342 | 0519 0830 1071 1263 1778 2761 3038 |
| 8119 8311 8518 | 3464 7562 8147 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0000 1724 3166 4825 6144 7446 8706 | 0067 1881 3272 4328 5651 6547 8059 |
| 0372 1733 3466 4838 6206 7669 8847 | 0319 1930 3275 4410 5662 6583 8514 |
| 0460 1905 3729 4941 6208 7835 8881 | 0416 1970 3339 4589 5678 6703 8517 |
| 0568 2036 3831 4957 6216 7855 8999 | 0509 1995 3365 4614 5705 6788 8542 |
| 0612 2131 4038 5163 6346 8058 9311 | 0513 2072 3459 4693 5708 7024 9146 |
| 0681 2377 4070 5211 6408 8075 9356 | 0607 2131 3500 4784 5714 7252 9165 |
| 0713 2529 4107 5261 6651 8081 9395 | 0670 2285 3517 4837 5757 7405 9569 |
| 0878 2676 4159 5396 6680 8212 9407 | 0874 2429 3519 4895 5917 7418 9725 |
| 0891 2706 4229 5751 6923 8233 9590 | 1137 2453 3638 4921 5931 7434 9771 |
| 0977 2774 4278 5863 7107 8387 9691 | 1175 2541 3640 5020 5936 7486 9844 |
| 1274 2897 4387 5892 7191 8447 | 1544 2591 3643 5075 6128 7607 |
| 1363 2966 4435 5970 7193 8449 | 1554 2707 3763 5148 6223 7757 |
| 1529 2969 4533 5990 7237 8556 | 1648 2818 3908 5295 6277 7819 |
| 1555 2977 4635 6033 7287 8643 | 1871 2900 3974 5416 6279 7938 |
| 1641 3071 4715 6072 7398 8690 | 1875 3198 4126 5494 6459 7988 |

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:13/10/22

| DAY - NALLANERAM SERIES Dr No:156 | DAY - MANI SERIES Dr No:15 |
|---|---|
| 1st Prize Rs.50000/- 678419 | 1st Prize Rs.50000/- 659617 |
| 2nd Prize Rs.7000/- 17220 | 2nd Prize Rs.7000/- 74613 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03202 16887 29441 40506 59112 | 37793 41079 41806 53222 59195 |
| 65432 69592 76686 83897 94436 | 61742 69569 70394 82317 90119 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0285 1872 2078 2842 3148 4760 5746 | 0450 3081 3474 5828 7134 7487 7588 |
| 6050 8582 9270 | 7940 8078 8812 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0602 2704 3439 3756 4182 5106 5217 | 0031 2356 2966 3379 4772 4986 5238 |
| 6581 7076 9153 | 6373 8654 9278 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0271 1539 3280 4457 5992 7446 8987 | 0072 2044 3521 5540 7095 8512 9260 |
| 0316 1789 3313 4473 6171 7611 9083 | 0098 2116 3720 6039 7117 8570 9284 |
| 0488 1950 3519 4486 6207 7655 9106 | 0354 2123 3800 6083 7130 8753 9426 |
| 0617 2005 3605 4560 6279 7968 9250 | 0415 2216 3843 6097 7234 8755 9488 |
| 0654 2154 3772 4625 6413 8020 9279 | 0451 2335 4243 6167 7369 8864 9589 |
| 0686 2179 3794 4740 6692 8078 9322 | 0531 2353 4447 6210 7388 8867 9728 |
| 0714 2286 3908 4864 6757 8094 9630 | 0534 2446 4540 6270 7483 8902 9766 |
| 0751 2302 3956 4879 6915 8213 9641 | 0837 2450 4828 6281 7531 8907 9813 |
| 0762 2554 4181 5313 6917 8381 9757 | 0977 2490 4829 6347 7755 8942 9888 |
| 0963 2677 4237 5485 6976 8435 9932 | 1032 2870 5082 6612 7814 8988 9890 |
| 1016 2702 4267 5589 7065 8617 | 1203 2882 5152 6665 7870 9035 |
| 1246 2794 4299 5650 7139 8767 | 1490 3009 5204 6746 8045 9084 |
| 1248 2815 4364 5661 7144 8823 | 1525 3106 5353 6767 8085 9143 |
| 1390 3020 4437 5860 7217 8916 | 1827 3140 5355 6939 8251 9179 |
| 1452 3205 4439 5955 7230 8929 | 1856 3243 5406 7069 8406 9224 |

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:13/10/22

| DAY - KUMARAN SERIES Dr No:156 | DAY - VISHNU SERIES Dr No:156 |
|---|---|
| 1st Prize Rs.50000/- 536832 | 1st Prize Rs.50000/- 132918 |
| 2nd Prize Rs.7000/- 26105 | 2nd Prize Rs.7000/- 47520 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04766 08637 15536 27841 28562 | 17032 19156 21402 23675 51068 |
| 29206 40756 45443 77265 89846 | 54306 55155 68437 98000 99093 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0407 1114 2312 2781 4054 5746 5748 | 0418 2796 3758 3759 4469 4645 5199 |
| 6082 8369 8588 | 5249 5275 6593 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0600 1641 2489 3741 4227 4955 7122 | 2769 4944 5883 7626 8843 8972 9019 |
| 7768 7870 9384 | 9049 9533 9848 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0126 1592 2806 4009 5213 7076 8939 | 0042 1476 3022 4311 5540 7672 9020 |
| 0207 1639 2833 4036 5301 7191 9013 | 0127 1748 3030 4362 5856 7679 9043 |
| 0271 1848 3073 4143 5456 7337 9500 | 0442 1867 3204 4390 6159 7743 9193 |
| 0340 1865 3085 4158 5700 7374 9506 | 0541 2117 3311 4404 6181 7749 9323 |
| 0447 1868 3113 4209 5818 7881 9574 | 0607 2150 3419 4504 6360 7780 9351 |
| 0463 1937 3254 4248 5849 8227 9576 | 0696 2153 3458 4629 6372 8093 9466 |
| 0500 1979 3297 4260 5957 8334 9766 | 0728 2216 3463 4698 6427 8153 9469 |
| 0780 2079 3382 4314 6002 8468 9782 | 0854 2424 3505 4747 6515 8218 9508 |
| 1094 2096 3548 4316 6284 8500 9847 | 0912 2516 3729 4849 6609 8330 9510 |
| 1331 2265 3618 4949 6397 8535 9960 | 1129 2568 3761 4936 6738 8409 9608 |
| 1415 2314 3776 5007 6460 8673 | 1141 2578 3827 5040 6879 8508 |
| 1433 2496 3801 5054 6687 8680 | 1235 2745 3860 5211 7051 8614 |
| 1501 2516 3835 5116 6939 8757 | 1239 2879 3889 5267 7063 8805 |
| 1546 2629 3852 5126 6981 8791 | 1419 2947 4078 5341 7415 8830 |
| 1555 2754 3979 5160 7068 8875 | 1427 2990 4294 5442 7598 8986 |

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:13/10/22

| SWARNALAXMI SERIES Dr No:156 | DAY - LION SERIES Dr No:15 |
|---|---|
| 1st Prize Rs.50000/- 929413 | 1st Prize Rs.50000/- 863105 |
| 2nd Prize Rs.7000/- 75488 | 2nd Prize Rs.7000/- 52123 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18414 29220 31107 31922 42505 | 17559 28274 39323 41218 52373 |
| 53836 64606 75710 86516 97149 | 63866 74379 74871 85755 96542 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0240 0641 1039 1124 3589 3787 4045 | 0153 0915 2987 2996 3255 3820 4996 |
| 5105 6206 6413 | 5812 6702 7064 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1113 1461 2851 4034 4103 5237 6426 | 0022 0209 0914 2926 6590 6842 7926 |
| 6647 7588 9288 | 8363 8684 9570 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0042 1301 3170 4944 5903 7416 8604 | 0239 1792 3384 4368 6147 7753 9069 |
| 0049 1555 3370 4968 6031 7418 8637 | 0276 1862 3390 4582 6165 7831 9185 |
| 0126 1582 3404 4969 6124 7431 8652 | 0362 2087 3429 4661 6301 7951 9325 |
| 0429 1647 3602 4994 6141 7532 8659 | 0374 2198 3468 4682 6333 8040 9387 |
| 0635 1648 3652 5122 6144 7551 8734 | 0736 2427 3590 4685 6352 8086 9460 |
| 0675 1703 3931 5190 6162 7595 8803 | 0953 2523 3612 4772 6457 8091 9577 |
| 0703 1854 4070 5410 6309 7635 8983 | 1239 2771 3669 5076 6560 8122 9606 |
| 0817 1883 4124 5607 6433 7997 9037 | 1406 2780 3948 5157 6643 8221 9660 |
| 0909 2136 4139 5635 6602 8030 9167 | 1418 2898 3995 5221 6662 8294 9725 |
| 1016 2374 4225 5693 6951 8114 9678 | 1432 2907 4043 5348 6782 8394 9882 |
| 1023 2736 4358 5701 6969 8317 | 1557 3061 4149 5859 7138 8529 |
| 1062 2741 4366 5798 7206 8399 | 1645 3067 4171 5869 7337 8749 |
| 1092 2898 4603 5799 7232 8408 | 1742 3263 4268 5898 7453 8783 |
| 1110 2922 4809 5852 7264 8488 | 1750 3267 4294 6059 7502 8924 |
| 1150 3149 4831 5872 7276 8517 | 1769 3376 4362 6145 7625 8986 |

# సిఎం జగన్‌ను కలిసిన క్రిబ్‌కో చైర్మన్



**విజయవాడ, అక్టోబరు13, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను క్రిబ్‌కో చైర్మన్ డాక్టర్ చంద్రపాల్ సింగ్ యాదవ్ కలిసారు. ఈ ఏడాది డిసెంబర్‌లో నెల్లూరు జిల్లా సర్వేపల్లిలో క్రిబ్‌కో బయో ఇథనాల్ ప్లాంట్ శంఖుస్థాపనకు సిఎంను ఆహ్వానించారు. రూ.300 కోట్లతో మొదటి దశ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఎపిలో పెట్టుబడులు అవకాశాలపై వీరుద్దరు చర్చించారు. దీనితోపాటు డిఏపీ కాంప్లెక్స్ ఎరువుల తయారీకి సంబంధించిన ప్రాజెక్ట్ ఏర్పాటుపై కూడ సిఎం జగన్‌తో క్రిబ్‌కో చైర్మన్ ప్రస్తావించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ ఎలాంటి సహకారాలందించడానికైనా సిద్ధంగా ఉన్నామని సీఎం జగన్ తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామికంగా అనుసరిస్తున్న పారదర్శక విధానాలను సిఎం జగప్ ఈ సందర్భంగా క్రిబ్‌కో చైర్మన్ డాక్టర్ చంద్రపాల్ సింగ్ యాదవ్ వివరించారు. సుశిక్షుతులైన మానవ వనరులు, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. సమావేశంలో క్రిబ్‌కో వైస్ చైర్మన్ వల్లభనేని సుధాకర్ చౌదరి, క్రిబ్‌కో ఎండీ రాజన్ చౌదరి, మార్కెటింగ్ డైరెక్టర్ ఏఎస్ఆర్ ప్రసాద్, సిఎంవో అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్నెట్

≫ ఆయనకు వివరించారు. పాఠశాలల మెరుగైన నిర్వహణ కోసం మండల విద్యాశాఖాధికారితో పాటుగా మరో అధికారిని పెడుతున్నామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. సెర్ప్‌లో పనిచేస్తున్న ఏపీఎంలను నాన్ అకడమిక్ వ్యవహారాలను పర్యవేక్షించడానికి నియమిస్తున్నామని అధికారులు వ్యాఖ్యానించారు. ఈ విధానం ఈ నెల 17 నుంచి అమలులోకి వస్తోందన్నారు. నాడు, నేడుకోసం ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.1120కోట్లు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరం పాఠశాలలు తెరిచే నాటికి విద్యాకానుకలను అందించేందుకు కచ్చితమైన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ఈ సందర్భంగా సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి టెండర్ల ప్రక్రియ జరుగుతుందని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. పాఠశాలల నిర్వహణపై క్రమం తప్పకుండా సచివాలయ ఉద్యోగుల నుంచి నివేదికలను తెప్పించుకోవాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఈ నివేదికల్లో లోటుపాట్లు ఉండ కూడదన్నారు. ఎక్కడా నివేదికలు ముక్తసరిగా ఉండకూడదన్నారు. కచ్చితమైన సమాచారం నివేదికల్లో ఉంటే, మనం తీసుకుని వస్తున్న మార్పులపై మరిన్ని ఫలితాలను సాధించవచ్చునన్నారు. క్రమ తప్పకుండా నివేదికలు వస్తున్నట్లు అధికారులకు సీఎం జగన్‌కు తెలిపారు. అందుకు అనుగుణంగా స్పందిస్తున్నామన్నారు. అది మంచి అంశమని సీఎం జగన్ వ్యాఖ్యానిస్తూ సరిగ్గా పనితీరులేని పాఠశాలల నిర్వహకులపై అలసత్వం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు ఇచ్చే స్కీం విజయవంతంగా అమలు చేయాలన్నారు. మొత్తంగా ఈ విధానంలో మనం టీచర్లతో కలిపి 5,18,740 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు ఇవ్వాలనుకున్నామన్నారు. ఎంత వరకు ఇందులో పురోగతి ఉందని అధికారులను ప్రశ్నించారు. ఈ ప్రక్రియలో ట్యాబ్‌ల రాకడ మొదలైందని అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. ఇప్పటి వరకు లక్షన్నరకుపైగా ట్యాబ్‌లు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. ట్యాబ్‌లు వచ్చాక కంటెంట్‌ను లోడ్ చేసే కార్యక్రమం వెంటనే ప్రారంభం కావాలని సిఎం జగన్ అధికారులకు ఆదేశించారు. ట్యాబ్‌లను ముందుగా టీచర్లకు పంపిణీ చేసి, అందులో కంటెంట్‌పై వారికి అవగాహన కల్పిస్తామన్నారు. అంతే కాకుండా బైజూస్ ఇ- కంటెంట్‌ను నాలుగవ తరగతి నుంచి 10వ తరగతి వరకు అందిస్తామని అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. ట్యాబ్‌లు పొందిన వారు కాకుండా ఈ తరగతులకు చెందిన మిగిలిన విద్యార్థులు కుడా కంటెంట్‌ను అందుబాటులోకి తీసుకుని రావడానికి ఏర్పాట్లు చేసామన్నారు. తమ ఇంట్లో సొంత ఫోన్లలోఈ- కంటెంట్‌ను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. దీంతో పాటుగా పాఠ్యపుస్తకాల్లోను ఈ కంటెంట్ ఉండాలని సిఎం జగన్ ఆదేశించారు. 1వ తరగతి నుంచి 6వ తరగతి విద్యార్థులకు మీడియం సైజు, ఆపై తరగతుల విద్యార్థులకు పెద్ద బ్యాగులు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నాణ్యతను పెంచేందుకు కేంద్రప్రభుత్వ సంస్థను థర్డ్ పార్టీగా పెడతామన్న అధికారులకు సీఎం జగన్ అనుమతినిచ్చారు.

షూ సైజులను ముందుగానే తీసుకుని తదనుగుణంగా వాటిని తెప్పించాలన్నారు. జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో కచ్చితంగా సార్టెక్స్ బియ్యం కచ్చితంగా పంపిణీ చేయాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశించారు. కోడి గుడ్లు పాడైపోకుండా ఉండేందుకు వీలుగా మంచి విధానాలను పాటించాలన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతలో లోపం ఉండకూడదన్నారు. విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, పాఠశాల విద్యాశాఖ ఎస్‌సీఎస బుడితి రాజశేఖర్, కమీషనర్ ఎస్.సురేష్‌కుమార్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమీషనర్ ఎంవి శేషగిరిబాబు, ఎస్ఎస్ఏ డైరెక్టర్ బి శ్రీనివాసులు, ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ బి,ప్రతాపరెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఎపి విధానం భేష్

≫ ప్లాన్‌పై నవంబర్ 25, 26 తేదీల్లో ఏపీ వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జరగబోతున్న కాన్ఫరెన్సులో తాముకూడా భాగమవుతామని తెలిపారు.

**జగనన్న పాలనలో నూతన అధ్యాయం**

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని మాట్లాడుతూ అతి త్వరలో తాము ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయబోతున్నట్టు తెలిపారు.

ఈ విధానానికి సంబంధించిన వివరాలను డిప్యూటీ హై కమిష నర్‌కు వివరించారు. ఆశ్చర్యపోయిన హై కమిషనర్ యూకేలోనూ జనరల్ ప్రాక్టీషనర్స్ సర్వీసెస్ పేరుతో ఇలాంటి విధానాన్నే అమలు చేస్తున్నామని, ఇప్పుడు ఏపీలో అమలు చేయబోతున్న విధానానికి తమవంతు సహకారం అందిస్తామన్నారు.

రాష్ట్రంలో వైద్య ఆరోగ్యరంగం బలోపేతానికి సిఎం జగన్ ఏకంగా రూ.16 వేల కోట్లకుపైగా నిధులు ఖర్చు చేస్తు న్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంద్వారా కార్పోరేట్ వైద్యాన్ని పేద లకు పూర్తి ఉచితంగా తమ ప్రభుత్వం అందజేస్తోం దన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక కార్య దర్శి జీఎస్ నవీన్‌కుమార్, ఎపివివిపి కమిషనర్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**14-10-2022 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తె చిత్త
పంచమి తె.03-20; రోహిణి రా.08-40
వర్జ్యం మ.12-05 ల 01-47
తిరిగి వర్జ్యం రా.02-46 ల 04-30
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ప్రత్యర్థులను చాకచక్యంతో ఎదుర్కొంటారు.

**వృషభం:** వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది. విద్యార్థులకు శుభయోగం.

**మిథునం:** ఉద్యోగులకు స్థాన చలనం. శుభ కార్యాలకు హాజరవుతారు.

**కర్కాటకం:** సంతానాభివృద్ధి బాగుంటుంది. బ్యాంకు రుణాలు మంజూరు.

**సింహం:** దుష్ట సాంగత్యం మంచిది కాదని స్వీయానుభవంతో తెలుసుకుంటారు.

**కన్య:** ఆకస్మిక ప్రయాణం లాభిస్తుంది. వ్యాపారులకు పోటీ పెరుగుతుంది.

**తుల:** క్రయ-విక్రయాలు సామాన్యం. పెట్టుబడులు లాభిస్తాయి. గృహ యోగం.

**వృశ్చికం:** వ్యవసాయ భూమి కొనుగోలు చేస్తారు. సాహస నిర్ణయాలు అమలు.


**ధనుస్సు:** అనుకోని ఖర్చులు వచ్చి పడతాయి. విలువైన వస్తువులు లభిస్తాయి.

**మకరం:** విలువైన బహుమతులు లభిస్తాయి. వృత్తి వ్యాపారులకు సామాన్యం.

**కుంభం:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. అనుకోని ఖర్చులు ఉంటాయి.

**మీనం:** వ్యాపారులకు పోటీ అధికం. నూతన వస్త్రాభరణాలు కొనుగోలు చేస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 62.84 కోట్లు
మరణాలు-65.66 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 2780
మరణాలు - 6

**తెలంగాణలో**

తాజా కేసులు- 84
మృతులు -0



## బివిఆర్‌ను అభినందించిన సిఎం జగన్

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైఎస్సార్సీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అమలులోనూ, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన రెడ్డి ఉభయగోదావరి జిల్లాల బూత్ కమిటి రీజనల్ కోఆర్డినేటర్ బీవీఆర్.చౌదరికి సూచించారు. గురువారం సీఎం జగన్మోహన్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో బివిఆర్ చౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు. బివిఆర్ జన్మదినోత్సవం సందర్భంగా ఆయనకు సిఎం జగన్ స్వీట్ తినిపించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్సీ ఆవిర్భావం నుంచి బివిఆర్ ఎంతో సేవలందించారని సిఎం జగన్ బివిఆర్‌ను అభినందించారు.

## ములాయం కుటుంబ సభ్యులను పరామర్శించిన యనమల



**మంగళగిరి, అక్టోబరు 13, ప్రభాతవార్త :** సమాజ్ వాది పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ మృతిపట్ల టిడిపి సీనియర్ నేత,పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు విచారం వ్యక్తంచేశారు.ములాయం స్వగ్రామమైన ఉత్తరప్రదేశ్‌లోని ఇటావా జిల్లా సాయిఫాయి వెళ్లిన యనమల ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ములాయం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ములాయం కుమార్డు అఖిలేష్‌యాదవ్ తో మాట్లాడి ధైర్యం చెప్పారు.ములాయం మరణంతో దేశం ఒక దార్శనికుడిని, గొప్ప రాజకీయ నేతను కోల్పోయిందన్నారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ఆయన సాధించిన విజయాలు అసాధారణమైనవని, తన జీవితకాలం పేద,బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కోసమే ములాయం పనిచేశారని ఈ సందర్భంగా యనమల గుర్తుచేసుకున్నారు.



## స్విమ్స్ ట్రస్ట్ పథకాలకు రూ.కోటి విరాళం

### విదేశీ భక్తుల విశ్వాసం

**తిరుమల,అక్టోబరు 13ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న స్విమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో పలు రకాల పథకాలకు వినియోగించుకునేందుకు వీలుగా యుఎస్‌ఎలో స్థిరపడిన భక్తులు కోటిరూపాయలు విరాళం ఇచ్చారు. గురువారం ఉదయం దేగా వినోద్ కుమార్, దేగా రాధికారెడ్డిలు ఈ కోటి రూపాయలు విరాళాల డిడిలను టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. దాతలను ఈ సందర్భంగా అభినందించారు.

## ఎ కొండూరు మండలంలో కేశినేని శివనాథ్ పర్యటన

**ఎ కొండూరు, అక్టోబరు 13, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఐసిఎంఆర్ రిసెర్చ్ సెంటర్ ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరులో ఏర్పాటు చేయాలని ఐసిఎంఆర్ బృందంచే నియోజకవర్గంలో పర్యటించాలని చంద్రబాబు నాయుడు కోరిన పిమ్మట తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలోని కిడ్నీ బాధితుల సహాయార్థం ఈ నెల 14న శుక్రవారం ఉదయం పర్యటించి బాధితులను పరామర్శించి సేవలందిస్తారని కేశినేని ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కేశినేని శివనాథ్ (చిన్ని) మండలంలోని 21మంది డయాలసిస్ రోగులను పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం అందచేసి, అనంతరం 190మంది కిడ్నీ బాధితులకు 3 నెలలకు సరిపడ మందులు 15 రోజులలోపు అందచేసే విధంగా కార్యాచరణ తయారు చేస్తున్నట్లు కార్యాలయ వర్గం తెలిపారు. మండలంలోని రామచంద్రాపురం,చీమలపాడు, కృష్ణారావుపాలెం, దీప్లానగర, చైతన్యనగర్, రేపూడి తండా, కుమ్మరికుంట్ల తండా, గొల్లమందల, కంభంపాడు, గోపాలపురం, పోలిశెట్టిపాడు, కోడూరు, అట్లప్రగడ, మత్రియా తండా గ్రామాల్లో శుక్రవారం ఉదయం పర్యటిస్తారని కేశినేని ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కేశినేని శివనాథ్ (చిన్ని) గురువారం స్థానిక విలేకరులకు చరవాణి ద్వారా తెలిపారు.

# స్వామి సేవకు రాజకీయ 'సిఫార్సు'!

## అంగప్రదక్షిణ టోకెన్లకు స్థానికుల తిప్పలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** "దేవుడు వరమిచ్చినా పూజారి అనుగ్రహం ఉండాలి" కదా అనే చందంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి చెంత అంగప్రదక్షణచేయడానికి టిటిడి అధికారులు ఆచరిస్తున్న విధానంతో స్థానిక భక్తుల తిప్పలు తప్పడంలేదు. గతంలో కొండపై పిఎసి 1 వద్ద కౌంటర్లలో గంటలతరబడి నిరీక్షించి ఆఫ్‌లైన్‌లో ఉచితంగా అందుకునే ఈ టోకెన్లను ఆన్ లైన్ చేయడంతో స్థానికంగా ఉంటున్న ప్రియభక్తులు ఇక్కట్లు పడుతున్నారు.అనాదికాలం నుంచి తరతరాలుగా తిరుమల,తిరుపతి స్థానికులు వెంకన్న భక్తులు వారంలో శనివారంరోజు తెల్లవారుజామున అంగప్రదక్షణ చేయడం భక్తితో ఆచరిస్తున్నారు. కొందరు భక్తులు రెండు మూడుదశాబ్దాలుగా శనివారం రోజు తిరుమల ఆలయంలో అంగప్రదక్షిణ కొనసాగిస్తూ తమ ఇలవేల్పు వడ్డీకాసుల వెంకన్న మొక్కులు తీర్చుకుంటుడటం పరిపాటిగా వస్తోంది. అయితే తిరుమలేశుని అంగప్రదక్షిణ టోకెన్లను కూడా టిటిడి అధికారులు తమ ఇష్టానుసారం ఆఫ్‌లైన్‌లో జారీచేసే వాటిని కూడా నాలుగైదు నెలలుగా ఆన్‌లైన్‌లో కేటాయించారు. రోజుకు (శుక్రవారం అంగప్రదక్షిణలేదు)750 మంది భక్తులకు అవకాశంకల్పిస్తోంది. ఈ టోకెన్లను ఆయా నెలకు సంబంధించి వారం,పదిరోజుల ముందు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. ఈ టోకెన్లను చాలావరకు తిరుమల,తిరుపతిలో నివాసముంటున్న స్థానికులు పొందలేకపోతున్నారు. రోజు వారీగా ఆన్‌లైన్‌లో విడుదలచేసిన అంగప్ర దక్షిణ టోకెన్లను పొందిన భక్తులు కూడా చాలావరకు బయటి ప్రాంతాలనుంచి ఆయా రోజుల్లో తిరుమలకు చేరుకోవడం లేదనేది టిటిడి వర్గాల



సమాచారం. ఆ టోకెన్లు వృధాగానే పోతున్నాయి. ఆన్‌లైన్‌లో ఉచిత టోకెన్లు పొంది కొండకు వచ్చిన భక్తులను మాత్రం తిరుమలలోని స్వామివారి పవిత్ర పుష్కరిణిలో పుణ్యస్నానం ఆచరించిన భక్తులను తడిబట్టలతో తెల్లవారుజామున 1.30గంటలకు వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ క్యూలైన్‌ల్లో ఆలయంలోనికి అనుమతినిస్తారు.

ఈ భక్తులు కంపార్టుమెంట్లలో వేచివుంటే శ్రీనివాసుడికి తెల్లవారుజామున 2.30గంటలకు జరిగే సుప్రభాత సేవసమయంలో ఆలయంలోనికి అనుమతించి బంగారువాకిలి సమీపంలోనుంచి అంగప్రదక్షిణ చేయిస్తారు. భక్తులు ఇదీఎంతో పుణ్యప్రదంగా భావిస్తారు. అయితే టిటిడి అధికారులు తీసుకున్న నిర్ణయంతో జీవితాంతం ప్రతి శనివారం తప్పకుండా అంగప్రదక్షణ చేయాల్సిన స్థానిక భక్తులు గత నాలుగునెలలుగా టోకెన్లు అందుకోలేక తంటాలుపడుతున్నారు. అంతేగాక అధికారపార్టీ నేతల పేరుచెప్పుకుని కొందరు చేతివాటం చూపుతున్నారనే ఆరోపణలు లేకపోలేదు.

**ఆపదమొక్కులవాడికి అంగప్రదక్షిణ ఇష్టం!:**
కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వెంకన్నకు తన ప్రియభక్తులు సమర్పించే నిలువుదోపిడీలు, తలనీలాలు, అంగప్రదక్షిణ చేయడం, కాలినడకన వచ్చి మొక్కులు తీర్చుకునే భక్తులంటే మహాప్రీతి అని పురాణాల్లో గాథ.అంతటి విశిష్టత ఉన్న అంగప్రదక్షిణ చేయడానికి ఎన్నోఏళ్ల నుంచి స్థానికులు శుక్రవారం రోజు మధ్యాహ్నాం నుంచి గతంలో తిరుమలలో పడిగాపులు కాసి టోకెన్లను అందుకునేవారు. ఇప్పుడు ఆన్‌లైన్ చేయడంతో వందలాది మంది స్థానిక భక్తులు తొలిరోజుల్లోనే నిరసన తెలిపారు. దీంతో స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు, టిటిడి అధికారులు స్థానికులకు ఆఫ్‌లైన్‌లో 250 టోకెన్లు జారీచేస్తామని హామీ ఇచ్చారు. గత నాలుగునెలలుగా తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి ఆలయం వద్ద జారీచేస్తూ వచ్చిన ఈ టోకెన్లను ఏకంగా రెండువారాలుగా స్థానికులకు తికమకపెట్టిస్తున్నారు. ఓ దశలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కూడా ఆన్‌లైన్‌లో మిగిలిన టోకెన్లను శనివారం ఉదయానికి అంగప్రదక్షణకు సంబంధించి స్థానికులకు జారీచేస్తామని ప్రకటించారు. అయితే ఇదీ అధికారికంగా ఆచరణ కావడంలేదని స్థానిక శ్రీవారి భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా టిటిడి అధికారులు, పాలకమండలిలో స్థానికంగా ఉన్న ముగ్గురు సభ్యులు జోక్యం చేసుకుని స్థానిక భక్తులు భక్తిభావంతో, స్వామివారిపై విశ్వాసంతో అంగప్రదక్షిణ ప్రశాంతంగా చేసుకునే అవకాశం కల్పించాలని శ్రీవారి భక్తులు కోరుతున్నారు.

## తిరుపతిలోని పాతహుజూర్ ఆఫీసు భవనాలు చారిత్రకంగా పరిగణింపు

### 'వార్త' కథనంపై స్పందించిన టిటిడి

**తిరుమల,అక్టోబరు 13ప్రభాతవార్తప్రతినిధి:** దాదాపు వందేళ్ళకుపైగా చరిత్ర ఉన్న ఆధ్యాత్మికనగరం తిరుపతిలోని తిరుమల తిరుపతి దేవస్థానాల పూర్వపు పరిపాలన భవనం(హుజూర్ ఆఫీసు)చారిత్రక కట్టడాలుగా పరిగణించేందుకు నిర్ణయించింది. ఇందుకు సంబంధించి ఈ భవనాలను ఆధునీకరించి సంగీత నృత్య కళాశాలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధిచేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు. ఈ పాత హుజూర్‌ఆఫీసులో స్వామివారి బంగారు ఆభరణాల తయారీ, బంగారు తాపడం వంటి (జ్యువలరీ విభాగం)పనులు చేపడుతున్నారు. ఇక్కడ విలువైన బంగారు,వస్తువులు ఉన్నాయి.ఎంతో పురాతన భవనం కావడంతో కూలిపోకముందే బాగుచేయాలని రెండు నెలల క్రిందట 'వార్త' దినపత్రిక కథనం ప్రచురించింది. ఈ కథనంపై తాజాగా టిటిడి అధికారులు ముందుకు కదిలారు. పురాతన హుజూర్ ఆఫీసు భవనాలను పరిరక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. ఇందుకు గురువారం ఉదయం టిటిడి జెఇఒ సదాభార్గవి, చీఫ్ ఆడిట్ ఆఫీసర్ శేషశైలేంద్ర, డిఇఒ గోవిందరాజన్, విద్యుత్ ఎస్‌ఇ వెంకటేశ్వర్లు, రెవెన్యూ ఎఇఒ మునిరత్నం, సంగీత నృత్యకళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్‌తో కలసి ఆమె పురాతన భవనాలను పరిశీలించారు. వందేళ్ళకుపైగా చరిత్ర ఉన్న కట్టడాలను ,భవనాలను చారిత్రకంగా పరిగణించాలని సూచించారు.

## ప్రతి ఒక్కరికి జగనన్న కాలనీల్లో ఇళ్లు నిర్మిస్తాం: మంత్రి ఉషాశ్రీచరణ్



వరదముంపు ప్రాంత ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి ఉషాశ్రీచరణ్

**అనంతపురం, అక్టోబరు 13 ప్రభాతవార్త బ్యూరో :** అధైర్యపడకండి మీకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా వుంటుందని, జగనన్న కాలనీల్లో ప్రతి ఒక్కరికి ఇళ్లు నిర్మిస్తామని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖామంత్రి ఉషాశ్రీచరణ్ బాధితులకు భరోసా కల్పించారు. అనంతపురం జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు రాప్తాడు నియోజకవర్గం అనంతపురం రూరల్ మండలం సుందరయ్యకాలనీలో నీట మునిగిన ప్రాంతాల్లో చేపడుతున్న సహాయక చర్యలను మంత్రి పరిశీలించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తక్షణసహాయంగా బాధిత కుటుంబాలకు ప్రకటించిన ఒక్కొక్క కుటుంబానికి 2 వేల రూపాయల చొప్పున కాలనీవాసులకు పంపిణీ చేశారు. అనంతరం దుప్పట్లు అందచేసి వారికి ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఎంపి గోరంట్ల మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

**ఉచిత బోరును ప్రారంభించిన మంత్రి ఉషాశ్రీచరణ్**
అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు గ్రామంలో తోపుదుర్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద రైతులకు ఉచితంగా వేస్తున్న బోరును గురువారం రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖామంత్రి ఉషాశ్రీచరణ్ ప్రారంభించారు. ముందుగా మంత్రి పూజలు నిర్వహించి టెంకాయ కొట్టి బోరును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అండగా ఉంటాం.. అధైర్య పడొద్దు

### జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి



సహాయక శిబిరంలోని వారితో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

**అనంతపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త బ్యూరో :** వరద ప్రభావం ఎదుర్కొంటున్న ప్రాంతాల ప్రజలకు జిల్లా అధికార యంత్రాంగం అండగా వుంటుందని అనంతపురం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని మూడవ రోడ్డులోని జిఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సహాయక శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. శిబిరంలో వున్న వారికి కనీస వసతులు ఏర్పాటు చేశామన్నారు. సమయానికి భోజనం, చిన్నపిల్లలకు పాలు, శిబిరంలో వైద్యసేవలు అందించేందుకు డాక్టర్లు, పరిశుభ్రంగా వుంచేందుకు పారిశుద్ధ్య కార్మికులను అందుబాటులో వుంచామన్నారు. జిఆర్ ఫంక్షన్‌హాల్‌లోని సహాయక శిబిరం పరిశీలన అనంతరం నడిమి కాలువ మీదుగా సుందరయ్య కాలనీని సందర్శించారు. సుందరయ్యకాలనీలో అప్పటికే సహాయక చర్యల్లో పాల్గొన్న మంత్రి ఉషాశ్రీచరణ్‌తో రానున్న రోజుల్లో కార్యాచరణపై చర్చించారు. నీటి ప్రవాహం తగ్గిన తరువాత ప్రభుత్వం ప్రకటించిన తక్షణ సాయం 2 వేల రూపాయలను ప్రతి ఒక్క బాధిత కుటుంబానికి అందిస్తామన్నారు. 17వతేదీ వరకు వర్షసూచనవున్నందున కాలనీవాసులకు సియోన్‌పురం ప్రాథమిక పాఠశాలలో భోజన వసతి ఏర్పాటు కొనసాగిస్తామన్నారు. అంతకుముందు నడిమి కాలువ వద్ద మాజీ మంత్రి పరిటాల సునీతతో మాట్లాడి బాధితులకు అండగా వుంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఒ మధుసూదన్, మున్సిపల్ కమీషనర్ భాగ్యలక్ష్మి, తహాశీల్దార్ శ్రీధర్‌మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా ఫలితాలను పెంచేందుకు పటిష్ట చర్యలు

### పదవ తరగతి, ఇంటర్‌కు ప్రణాళికలు సిద్ధం


### తరగతి గదిలో పాఠాలు విన్న మంత్రి మేరుగు నాగార్జున



విద్యార్థులతో పాటు తరగతిగదిలో కూర్చొని పాఠాలు వింటున్న మంత్రి మేరుగు

**బి.మఠం, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ఎస్సీ గురుకులాల్లో పదో తరగతి, ఇంటర్ పరీక్షలలో మరింత మెరుగైన ఫలితాలను పెంపొందేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టామని, దీనికోసం ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నామని రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున వెల్లడించారు. విద్యార్థులతో పాటు ఆయన తరగతి గదిలో కూర్చొని పదవ తరగతి పాఠాలను విన్నారు. కడప జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి మేరుగు నాగార్జున గురువారం బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల ఆశ్రమ పాఠశాలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి నాగార్జున మాట్లాడుతతూ, ప్రస్తుతం ఎస్సీ గురుకులాలకు చెందిన విద్యార్థులు పదోతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో మంచి ఫలితాలనే సాధిస్తున్నారని చెప్పారు. అయితే ఈ ఫలితాలతో సంతృప్తి చెందకుండా వంద శాతం ఫలితాలను సాధించాలన్న లక్ష్యంతో ప్రణాళికలను రూపొందించి వాటిని పటిష్టంగా అమలు చేస్తున్నామని చెప్పారు.

టీచర్లు పాఠ్యాంశ ప్రణాళిక ప్రకారంగానే విద్యార్థులకు పాఠాలను బోధించాలని, ఏడాదిలో పూర్తిచేయాల్సిన సిలబస్‌ను రెండు, మూడు నెలల్లో పూర్తి చేయకూడదని స్పష్టమైన ఆదేశాలను జారీ చేసామనివెల్లడించారు. విద్యార్థులకు వారాంతపు పరీక్షలను నిర్వహించి వాటిలో విద్యార్థులు సాధించిన ఫలితాల మేరకు తక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రత్యేకంగా తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగానే ఆయన పదవ తరగతి విద్యార్థులకు బోధిస్తున్న పాఠశాలను తరగతి గదిలో విద్యార్థులతో పాటుగా కూర్చొని ఆలకించిచారు. కాగా ఇటీవల ఇదే ఆశ్రమ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులను వారి తల్లిదండ్రుల వెంట మినహా ఒంటరిగా బయటికి పంపించకూడదని ప్రిన్సిపల్ చెన్నయ్యకు ఆదేశించారు. విద్యార్థులు పెన్నులు, పెన్సిళ్ల కోసం సమీపంలోని దుకాణాలకు వెళ్తున్నారని తెలియడంతో అక్కడికి కూడ విద్యార్థులను పింపించకూడదనికోరారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ వారికి తగిన సహాయం చేస్తామని మంత్రి నాగార్జున హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిఒ సుకన్య తదితరులు పాల్గొన్నారు.



గవర్నర్‌కు జ్ఞాపిక అందజేస్తున్న విసి రాజశేఖర్

# గవర్నర్‌తో ఎఎన్‌యు విసి భేటీ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అక్టోబరు13, ప్రభాతవార్త:** వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ గురువారం రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్సలర్ బిశ్వభూషణ్ హరిచందన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వీసి రాజశేఖర్ గవర్నర్‌ను జ్ఞాపిక, శాలువతో సత్కరించారు. ఏఎన్‌యుకు వైస్-ఛాన్సలర్‌గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. విశ్వవిద్యాలయం అభివృద్ధికి అహర్నిశలు శక్తివంచన లేకుండా కృషిచేస్తానని, విశ్వవిద్యాలయాన్ని ఉన్నతమైన స్థితిలో ఉంచేందుకు పాటుపడతానని ఈ సందర్భంగా గవర్నర్‌కు తెలియజేశారు. అనంతరం విశ్వవిద్యాలయం సాధించిన ర్యాంకులు, రికార్డులు, అవార్డులు, సర్టిఫికెట్‌ల వివరాలను, భవిష్యత్ కార్యచరణ, ముందున్న లక్ష్యాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. విసి రాజశేఖర్‌కు గవర్నర్ హరిచందన్ శుభాకాంక్షలు తెలిపారు. విశ్వవిద్యాలయాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు.

**విద్యాశాఖా మంత్రి బొత్స సత్యన్నారాయణతో భేటి**
వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్ గురువారం రాష్ట్ర విద్యాశాఖా మంత్రిబొత్స సత్యన్నారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. వీసిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. విశ్వవిద్యాలయంలో జరుగుతున్న కార్య క్రమాలను, విద్యావిషయక అంశాలను మంత్రి దృష్టికి వీసి తీసుకెళ్ళారు. విశ్వవిద్యాలయం సర్వతోముఖాభివృద్ధికి మీవంతు సహకారం అందించాలని విసికోరారు. ఈ సందర్భంలో మంత్రి వీసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్రంలో జిసిసి అభివృద్ధికి రవాణా కీలకం

**రాజవొమ్మంగి, అక్టోబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జిసిసి అభివృద్ధికి రవాణాయే కీలకమని జిసిసి రాష్ట్ర రవాణాధికారి డి.యస్.నాయుడు అన్నారు. గురువారం అల్లూరి జిల్లాలో రంపచోడ వరం డివిజన్ రాజవొమ్మంగి జిసిసి బ్రాంచ్ పరిధిలో వినియోగించే వాహన తనిఖీల పరిశీలన నిమిత్తం ఆయన వచ్చారు. ఈసందర్భంగా డి.యస్.నాయుడు ప్రభాతవార్తతో మాట్లాడుతూ 36 సం.లపాటు ఆర్టీసీ డిపో మేనేజర్‌గా యస్. కోట, మద్దిలపాలెంల్లో పనిచేసానన్నారు. రాష్ట్రంలో జిసిసి సంస్థ ఆద్వర్యంలో 9 డివిజన్ ఆఫీసులు, 26 బ్రాంచ్‌ల్లో వినియోగించే లారీలు, టాటా 207 వాహనాలు, ఐసర్, బోలోరా, కార్డు, టూవీలర్స్ కలిపి 79 వాహనాలను వినియోగిస్తున్నారని తెలిపారు. ఈవాహనాల మరమ్మత్తులను గుర్తైతే వాటిని తిరిగి వినియోగంలోకి తేవడానికి రూ.10 వేలు ఖర్చు దాటిన వాటిని స్వయంగా పరిశీలించిన పిదప వాటికి మరమ్మత్తులు చేయడం జరుగుతుందని అన్నారు. జిసిసి ఆద్వర్యంలో రాష్ట్రంలో 14 హెచ్.పి.సి.యల్ రిటైల్ పెట్రోల్ బంకు ఉన్నాయన్నారు.

రంపచోడవరం, అడ్డతీగలల్లో ఐ.ఓ.సి రిటైల్ పెట్రోల్ బంకు మార్పు జరుగుతుందన్నారు. జెడ్డంగిలో పెట్రోల్ బంకు నిర్మాణస్థలాన్ని పరిశీలించారు. రాజవొమ్మంగి, అడ్డతీగల బ్రాంచ్‌లు, రంపచోడవరం డివిజన్ ఆఫీసు పరిధిలో వాహనాలను చూసారు. ఈకార్యక్రమంలో రాజవొమ్మంగి జిసిసి బ్రాంచ్ మేనేజర్ విజయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ గౌరమ్మ,జూనియర్ అసిస్టెంట్ జె.శ్రీని వాస్, టైపిస్ట్ వీరభద్రరావు పాల్గొన్నారు.

## రాయలసీమ విశ్వవిద్యాలయానికి హైకోర్టులో ఊరట

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు రాయలసీమ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీలకు పెద్ద ఊరటను ఇచ్చింది. ట్యూషన్ ఫీజు రీఎంబర్సు మెంట్ విషయంపై ఈ విశ్వ విద్యాలయంలో 2019-20కి సంబం ధించి బకాయిలు చెల్లింపులు జరగలేదనే పిటిషన్‌ను గురువారం ఏపీ హైకోర్టు విచారించింది. విద్యార్థులకు రీఎంబర్స్ మెంట్ ఇస్తామన్న నేపథ్యంలో ఆ దిశలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి వుందని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. సాంకేతిక కారణాలు చూపి స్కాలర్‌షిప్‌ను నిలిపివేయడం సరైన చర్య కాదన్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
టెండర్ షార్ట్ నోటీసు
నెం.12(1)/టి.ఓ/2022-23 తేది: 06.10.2022
2022-23 సం॥నకు బిల్డింగ్ మరమ్మతులు నిమిత్తం 1 పనికి గాను అంచనా విలువ: రూ.1.99 లక్షలకు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ చేసుకొనుటకు తేది: 13.10.2022, సా.3గం. నుండి. టెండర్లు అప్‌లోడ్ చేసుకొనుటకు చివరి తేది: 19.10.2022, సా.3 గం.ల వరకు. ఇతర వివరాలను ఈ కార్యాలయములో పొందవచ్చును. ఫోన్ నెం.08672-252500.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ)శాఖ, మచిలీపట్నం.
DIPR.No.6272/CL/Advt/1/1/2022-23 తేది: 13.10.2022



నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
జోనల్ కార్యాలయం: 3-6-666, వాల్డెల్ ఛాంబర్స్, వీధినెం.10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029, తెలంగాణ రాష్ట్రం. ఫోన్ నెం.040-29701389. మొబైల్: 8885002445.
నిర్వహణ మరియు రవాణా కాంట్రాక్టర్ల నియామకం కోసం
టెండరు ఆహ్వాన ప్రకటన (ఇ-టెండరు)
M/s నేషనల్ ఫర్టిలైజర్స్ కార్పొరేషన్, పేరొందిన CPSU, NFL కోసం దిగువ తెలుపబడిన రేక్ పాయింట్ల వద్ద రెగ్యులర్ ప్రాతిపదికన 2 సం॥ల కాలానికిగాను నిర్వహణ మరియు రవాణా కాంట్రాక్టర్ల నియామకం జరపాలని ఆశిస్తున్నది. ప్రతీ రేక్ పాయింట్ టెండరు వివరాలను వెబ్‌సైట్:www.nationalfertilizers.com and http://etenders.gov.in/eprocure/app వద్ద వీక్షించి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

| రాష్ట్రం | రేక్‌పాయింట్ | చివరి తేదీ |
|---|---|---|
| తెలంగాణ | ఖమ్మం, వరంగల్ | 05.11.2022 |
| ఆంధ్రప్రదేశ్ | వడుగుపాడు, చీరాల | 05.11.2022 |
| ఆంధ్రప్రదేశ్ | ఒంగోలు, చిత్తూరు, విజయనగరం,శ్రీకాకుళంరోడ్ | 14.11.2022 |

ఇ-టెండరు మాత్రమే అంగీకరించబడతాయి. ఒకవేళ, టెండరునకు సవరణ/పేర్పుగానీ ఉన్న పక్షంలో అట్టివి వెబ్‌సైట్లలో తెలుపబడతాయి.
జోనల్ మేనేజరు



Fullerton India FULLERTON INDIA CREDIT COMPANY LIMITED
Rishta Samman Ka కార్పొరేట్ కార్యాలయము: సుప్రీం బిజినెస్ పార్క్, 5 & 6 అంతస్తులు, 'B' వింగ్, పోవాయ్, ముంబై 400076
డిమాండ్ ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (చట్టం) మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (ద రూల్స్) యొక్క నిబంధల ప్రకారం జారీ దిగువ సంతకందారు ఫుల్లర్‌టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (FICCL) యొక్క అధీకృత అధికారి అయినందున, చట్టపు రూల్ 3 చట్టపు విభాగము 13(12) ద్వారా చదువదగు విధంగా నిర్దేశించిన అధికారములను వినియోగిస్తూ, చట్టపు విభాగము 13(2) క్రింద దిగువ రుణగ్రహీత(లు) తెలుపబడిన నోటీసుల యందు పేర్కొన్న బకాయిలను ఈ నోటీసు స్వీకరింపబడిన 60 రోజులలోపుగా చెల్లించవలసినదని పిలుపునివ్వబడుచున్నారు. సదరు రుణగ్రహీతలు డిమాండ్ నోటీసు(లు)ను తీసుకొనేందుకు నిరాకరిస్తున్నట్లుగా దిగువ సంతకందారు నమ్ముచున్నారు, కావున నోటీసును నిబంధనల మేరకు ప్రచురణ మాధ్యమం ద్వారా ఇవ్వబడుచున్నవి. డిమాండ్ నోటీసు(ల) యొక్క వివరములు దిగువన పేర్కొనబడుచున్నవి.

| రుణగ్రహీతల పేర్లు | డిమాండ్ ప్రకటన తేదీ, మొత్తం |
|---|---|
| 1. M/s. శ్రీకృష్ణ సామిల్ 2. Mr. జలసూత్రం శంకర్ రావు 3. Mr. జలసూత్రం వెంకట నాగరాజా 4. Mr. జలసూత్రం వెంకట జయలక్ష్మి అకౌంట్ నెం.192420910561205 మరియు 192420910837262 | 12.10.2022 రూ.58,27,010.73/- 11.10.2022 నాటికి |

స్థిరాస్తి వివరములు/తనఖాపెట్టబడిన ఆస్తులు
షెడ్యూలు 'A' ఆస్తి-కృష్ణా జిల్లా, S.R.O. నూజివీడు పరిధిలోని ఆగిరిపల్లి మండలం, వడ్లమాను పిన్-521211 గ్రామంలోని డోర్ నెం.1-67, అసెస్‌మెంట్ నెం.67 యందు R.S. నెం.150/1B పన్ను రశీదు ప్రకారముగా గల 'శ్రీ కృష్ణా సామిల్' పేరిట గల మొత్తం ఎ.1.02½ సెంట్ల విస్తీర్ణం గల భూమి యందు ఎ.0.40 సెంట్లు లేదా 0.161 హెక్టార్ల విస్తీర్ణంలో గల A.C.C. రేకుల షెడ్డు. సరిహద్దులు: తూర్పు: సింహాద్రి బాబూ రావుకు చెందిన భూమి, దక్షిణం: వాగు, పడమర: డొంక/రోడ్డు, ఉత్తరం: మిగతా ఆస్తి జలసూత్రం శంకర్‌రావు మరియు జలసూత్రం వెంకటేశ్వర రావులకు చెందినది.

ఇట్టి రుణగ్రహీతలు ఈ డిమాండ్ ప్రకటన(లు) అనుగుణంగా ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపుగా పేర్కొనబడిన మొత్తాన్ని చెల్లింపు తేదీ వరకు వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, వ్యయాలు మరియు ఖర్చులతో కలుపుకొని చెల్లించాల్సిందిగా సలహానివ్వబడుచున్నారు. రుణగ్రహీతలు గమనించవలసినది ఏమనగా, FICCL సెక్యూర్డ్ రుణదాతగాయుండి, రుణగ్రహీతలు తమ స్థిరాస్తులను తనఖాగా యుంచి రుణమును పొందియున్నారు. రుణగ్రహీతలు నిర్దేశిత గడువులోగా రుణంగా తీసుకొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైన పక్షంలో, FICCL బకాయిలను రాబట్టుకొనేందుకు చట్టపు విభాగము 13(4) యందలి నిబంధనల మేరకు సదరు ఆస్తులను స్వాధీనం చేసుకొనేందుకు అన్ని చర్యలను చేపట్టడమే కాకుండా, సదరు ఆస్తిని అమ్మకము ద్వారా లేదా చట్టంలో పేర్కొనబడిన నిబంధనల ప్రకారం అవసరమైన అన్ని చర్యలను చేపట్టగలదని గ్రహింపగలరు. FICCL అమ్మకపు హక్కును పొందు లేదా బదిలీ చేయుటకు మునుపు సదరు ఆస్తిని అటాచ్ మరియు/సీలు చేయు అధికారాన్ని కూడా కలిగియున్నారు. తనఖాపెట్టబడిన ఆస్తుల అమ్మకం తదుపరి, ఒకవేళ తనఖాపెట్టబడిన ఆస్తుల అమ్మకం ద్వారా వచ్చిన సొమ్ము బకాయిపడిన మొత్తానికి సరిపోనిపక్షంలో మిగులు బకాయి వసూలు కొరకు FICCL ప్రత్యేక చట్టపరమైన చర్యలను చేపట్టే హక్కును కూడా కలిగియున్నది. చట్టము యొక్క ఏదేని ఇతర పరిష్కారములకు ఇట్టి పరిష్కారము అదనంగా మరియు స్వతంత్రంగా FICCL కి కలదు. బకాయి చెల్లింపునకు గల కాలపరిమితి విషయంలో రుణగ్రహీతలు విభాగము 13(8)ను గమనించగలరు. మరియు చట్టపు విభాగము 13(13) ప్రకారముగా FICCL వారి రాతపూర్వక అనుమతి లేకుండా రుణగ్రహీతలు (సాధారణ వ్యాపార కార్యకలాపాలు [illegible]) తనఖాపెట్టబడిన ఆస్తుల విక్రయం, లీజుకివ్వడం లేదా ఇతరత్రా చర్యలు తీసుకొనరాదు. ఒకవేళ అలా చేసిన పక్షంలో చట్టపు విభాగము 29 ప్రకారముగా శిక్షార్హులు. ఈ డిమాండ్ నోటీసు యొక్క ప్రతి దిగువ సంతకందారు కార్యాలయంలో లభ్యంగా గలదు మరియు ఒకవేళ రుణగ్రహీత(లు) దానిని పొందాలనుకున్న పక్షంలో దిగువ సంతకందారు కార్యాలయం నుండి అన్ని పని దినాలలో సాధారణ పని వేళలయందు పొందవచ్చును.
సం/- అధీకృత అధికారి
తేది: 14.10.2022, ప్రదేశము: కృష్ణా జిల్లా ఫుల్లర్‌టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్

దూరతీరాలు చేర్చేందుకు
పుస్తకాన్ని మించిన నౌకలేదు.

-డికిన్సన్

# ధరల మంటలు!

సన్నాయినొక్కులే కానీ సంగీతం లేదన్నట్లుగా ఉంది ధరల విషయంలో పాలకులు వ్యవహరిస్తున్నతీరు. అదుపుఆజ్ఞ లేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం, నల్లబజారులపై ఉక్కుపాదం మోపుతామని పాలకులు పదేపదే ప్రకటనలు, హెచ్చరికలు చేస్తున్నారే తప్ప ఆచరణలో మాత్రం ఏమీ చేయలేకపోతున్నారు. అధికారంలోకి ఎవరు వచ్చినా ఇదే పరిస్థితి. స్వరం మారుతున్నదే తప్ప పాటమాత్రం పాతదే అన్నట్లుగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆవేదన, ఆందోళనలు వ్యక్తం చేసి, రోడ్లపైకి వచ్చి, ఉద్యమాలు చేపడుతున్న పెద్దలే అధికారంలోకి రాగానే మారిపోతున్నారు. ఇటీవల పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్యులు విలవిల్లాడిపోతున్నారు. ముఖ్యంగా పండుగ సీజన్‌లో ప్రజల అవసరాలను ముందుగానే పసిగట్టి కృత్రిమ కొరత సృష్టించి ఇష్టానుసారంగా ధరలను పెంచుకుంటున్నారు. ఒక్కరోజు ఉన్న ధర మరుసటి రోజు ఉండడంలేదు. ఈ ధరలు కొండెక్కడానికి కారకులు ఎవరో? కారణాలు ఏమిటో? ఎవరికి చెప్పుకోవాలో ? చర్యలు ఎవరు తీసుకుంటారో దిక్కుతోచక సన్నజనంతోపాటు మధ్యతరగతి కుటుంబాలు కొట్టుమిట్టాడుతున్నాయి. మరొకపక్క గతంలో ఎన్నడూలేని విధంగా ద్రవ్యోల్బణం పరిస్థితి ఆందోళనకరంగాఉన్నట్టు ఆర్థికనిపుణులే వ్యక్తం చేస్తున్నారు. రీటైల్ ద్రవ్యోల్బణం వరుసగా తొమ్మిదో నెల రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియాకు కేంద్రం నిర్దేశిస్తున్న ఆరుశాతం వద్ద కట్టడి పరిధి దాటిపోయింది. ఆగస్టులో ఏడు శాతం ఉంటే, సెప్టెంబరులో 7.4శాతానికి పెరిగింది. గత యేడాది సెప్టెంబరులో రీటైల్ ద్రవ్యోల్బణం 4.35 శాతంమాత్రమే. ఆగస్టులో పారిశ్రామిక ఉత్పత్తి సూచీ వృద్ధిలేకపోగా దాదాపు 0.8 శాతానికి తగ్గిపోయింది. పారిశ్రామిక ఉత్పత్తి గత ఒకటిన్నర సంవత్సరాల్లో ఎన్నడూలేనంతగా తీవ్ర పతనానికి క్షీణించింది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, చైనాలో కరవు పరిస్థితులు దీనికితోడు అనాలోచిత నిర్ణయాలు ఈ పరిస్థితికి కారణమనే ఆరోపణలను తోసిపుచ్చలేం. పెట్రోల్, డీజిల్ లాంటి ఇంధనాల ధరలు అకాశాన్ని అంటడంతోనే వాటి ప్రభావం అన్నిరంగాలతోపాటు వ్యవసాయరంగంపై తీవ్రంగా పడింది. దీంతో వ్యవసాయరంగంలో పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. పండించిన పంటలకు ధరలు తగ్గిపోతున్నాయి. గిట్టుబాటు ధరరాక అన్నదాతలే అల్లాడిపోతున్నారు. రైతుల వద్ద పంటలు ఉన్నప్పుడు వాటి ధరలు విపరీతంగా తగ్గి, వారి వద్ద నుంచిప్రైవేట్ వ్యక్తుల గోదాముల్లోకి చేరుకోగానే అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి. ఇదేదో ఇప్పటికిప్పుడు కొత్తగా వచ్చిందని చెప్పడం లేదు. ఏనాటి నుంచో జరుగుతున్నది. రానురాను పెరిగిపోతున్నది. ఈ విషయాలన్నీ పాలకులకు తెలియందికాదు. కొందరు దళారులు, కమిషన్‌ల రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. చట్టప్రకారం లైసెన్సులు పొందినా నిబంధనలను అతిక్రమించి అటు రైతులను, ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దళారుల దోపిడీకి గురికాకుండా నివారించి రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించి ఇటు వినియోగదారులకు సరైన ధరలకు నిత్యాసవర వస్తువులను అందించడంలో కీలక పాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు, ఇటు రైతులు, వినియోగదారులకు భక్షక కంపెనీలుగా రూపాంతరం చెందాయి. అందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజా స్వామ్యం అంటూ వేదికలెక్కి అరిచే పెద్దలే మార్కెట్ కమిటీల విషయంలో ఇదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేస్తున్నారు. నామినేషన్ పద్ధతి ఎవరు, ఎప్పుడు ప్రవేశపెట్టారో కానీ ఈ మార్కెట్ కమిటీలు రైతుల పాలిట శాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక కావాల్సిన రైతు ప్రతినిధులకు బదులు అధికారంలో ఉన్న పార్టీనేతల బంధుమిత్రులనో, లేక తమ తోకాలుగానో, బాకాలుగానో ఉన్న రాజకీయ కార్యకర్తలనో ఈ కమిటీల్లో నియమించుకున్నారు. మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా రూపాంతరం చెందాయి. ఇందులో ప్రజలచే తిరస్కరించబడిన వారు, ఎన్నికల్లో పోటీ చేసే సత్తా లేనివారు, ప్రజాసేవ అంటే ఏమిటో తెలియనివారిని ఈ కమిటీల్లో చొప్పిస్తున్నారు. పాలకుల దయాదాక్షిణ్యాల మీద ఎంపికైన పాలక మండళ్ల ఉనికి నామమాత్రమేకాదు దళారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాయి. దీంతో రైతుల నుంచి వచ్చే సరుకుల ధరలను నియంత్రిస్తున్నారు. అవసరమైతే ఇతర ప్రాంతాల నుంచి సరుకులను తెప్పించి రైతుల ఉత్పత్తులను దెబ్బతీస్తున్నారు. ఈ భాగోతం అంతా బహిరంగంగా జరుగుతున్నా కోట్లాది మంది రైతులు, ప్రజలు అల్లాడుతున్నా పాలకులు ప్రకటనలు, హెచ్చరికలు, సమీక్షలు, సమావేశాలతో కాలం గడుపుతున్నారే తప్ప ఏమీ చేయలేకపోతున్నారు. ప్రైవేట్ సంస్థలు పెంచితే ఏదో అనుకోవచ్చు. అయినా వారి మీద చర్యలు తీసుకుంటామని పాలకులు హెచ్చరిస్తూనే ఉంటారు. కానీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వఆధీనంలో నడుస్తున్న రైల్వేలు, మరి కొన్నిసంస్థలు ఛార్జీలు భారంగా పండగ సీజన్‌లో మరింత పెంచి సొమ్ముచేసుకోవడం ఎంతవరకు సమంజసం? రైల్వే శాఖ పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని ప్లాట్‌ఫారం టిక్కెట్టుధర ఏస్థాయిలో పెంచారో వేరే చెప్పక్కర్లేదు. ఇది ప్రజల అవసరాలతో వ్యాపారం చేయడం కాదా? మేము చేస్తే తప్పేంటని దళారుల ప్రశ్నలకు జవాబులు లేవేమోననే చెప్పొచ్చు. అదుపులేకుండా పెరిగిపోతున్న ఈధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. బడుగు, పేద వర్గాలే కాదు మధ్యతరగతి ప్రజలు అల్లాడిపోతున్నారు. రెక్కాడితేకానీ డొక్కాడని ప్రజలు, నెలసరి జీతగాళ్లు, పరిమిత ఆదాయవర్గాల పరిస్థితి అయోమయంగా తయారైంది. ఇతర మార్గాల్లో ఆదాయం ఉంటే తప్ప సంసారం నడపలేని దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి.

తను చేసే ప్రతి పనికి పదిమంది నుంచి ప్రశంసలు అందుకోవాలని ఆరాటపడటమే మనిషి యొక్క గొప్ప బలహీనత.



విలియం జేమ్స్

పరిస్థితులు మానవుడి ఆధీనంలో ఉండవు. అయితే అతడి ప్రవర్తన మాత్రం అతడి ఆధీనంలోనే ఉంటుంది.



బెంజమిన్ డిజ్రాయలీ

## ప్రజావాక్కు



### అధికారులేం చేయగలరు?

గడపగడపకు కార్యక్రమంలో ఆయాగ్రామాల్లో ప్రజలు సమస్యలపై నిలదీస్తుంటే నేతలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిధులు కేటాయించకుండా, బిల్లులు చెల్లించకుండా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తే సమస్య పరిష్కారం అవుతుందా? మంత్రులు రాష్ట్ర సచివాలయానికి రావడం మానేశారు. ఇక పాలన అంతా బటన్ నొక్కుడుతోనే సరిపోతుంది. మూడు సంవత్సరాలపాటు గ్రామాలవైపు తొంగిచూడకుండా, ఇప్పుడు అధికారులపై వీరంగం వేస్తే వారు మాత్రమే ఏమి చేయగలరు? నేతలు వివిధ శాఖలు చెల్లించవలసిన బకాయిలకు చెల్లింపు జరిగేలా చూస్తే అధికారులు పనులు చేయించగలరు. ప్రభుత్వం ప్రాధాన్యతలను విస్మరించడంతో ఉద్యోగులకు పనిలేకుండాపోయింది.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### బస్టాండ్లలో సమస్యల తిష్ట

నిత్యం లక్షలాది మంది ప్రయాణికులను చేరవేస్తూ కోట్లాది రూపాయలను ఆర్జిస్తున్న ఆర్టీసీ ప్రయాణికులు వేచి ఉండేబస్టాండ్లలో కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమవుతుందనే విమర్శలువినిపిస్తు న్నాయి. తాగునీరు, మొదలు వినోదంవరకు అన్నీసమస్యలే. దాహం తీర్చుకునేం దుకు శుద్ధజలం అందుబాటులో ఉండడం లేదు. ఉక్కపో తకు ఉపశమనం పొందేందుకు ఏర్పాటు చేసిన ఫ్యాన్లు, వినోదం కోసంఏర్పాటుచేసిన టీవీలు, భద్రత కోసం ఏర్పా టు చేసిన సీసీకెమెరాలు అలంకారప్రాయంగానే దర్శనమి స్తున్నాయి. రాత్రిసమయాలలో విద్యుత్ దీపాల నిర్వహణ సరిగా ఉండట్లేదు. పారిశుద్ధ్యం, టాయిలెట్స్ నిర్వహణ అంతంత మాత్రమే. దోమల బెడద ఎక్కువగా ఉంటుంది. బస్టాండ్ ఆవరణ లోని దుకాణాలలో వస్తువులు కొనాలంటే అధిక ధరలు చెల్లించాల్సివస్తుంది. ఆర్టీసీ ఉన్నతాధికారు లు సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

కొందరు ఎక్కడపడితే అక్కడ చెత్తను వేస్తూ పరిసరాలను పాడు చేస్తున్నారు. ఇలా చెత్తను ఎక్కడబడితే అక్కడ వేయడం వల్ల అక్కడ దోమలు, ఈగలు చేరి వాటివల్ల ప్రజలు అనారోగ్యపాలవుతున్నారు. పర్యావరణం కలుషితం అవుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరు ఇంటి ముందుకు వచ్చే చెత్త బండిలోనే చెత్తను వేయాలి. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### దిశ చట్టం కాలేదు?

పట్టపగలు నడిరోడ్డుపై యువతిని దారుణంగా హత్య చేస్తే ముఖ్యమంత్రి పోలీసులను దిశచట్టం కింద చర్యలు తీసుకోమని ఆదేశించారు. 2019లో అనేక లోపాలతో దిశ బిల్లు ఆమోదం కోసం కేంద్రానికి పంపితే వారు లోపాలు సవరించి పంపమని తిప్పి పంపారు. ఆ పైన బిల్లు చట్టంగా రూపొందడానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవచూపలేదు. ఆబిల్లు ఇంతవరకు చట్టంగా రూపొంద లేదు. ఇలా మహిళలపై అఘాయిత్యాలు రోజురోజుకు పెరిగిపోతున్నా నిందితులకు శిక్షపడిన దాఖలాలు లేవు. ఇంకా చెప్పాలంటే కేసులను నీరుగార్చడానికి పోలీసులపై రాజకీయ ఒత్తిళ్లు పెరిగిపోతున్నాయి. రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### న్యాయం నాలుగు కాలాలు బతకాలి

న్యాయాన్యాయాలను తూచిచెప్పే న్యాయస్థానంలో చట్టం అందరికీ చుట్టంకావాలి. ఐటీయాక్టులోని సెక్షన్ 66ఏను 2015లోనే సుప్రీంకోర్టు కొట్టివేసి ఏడేళ్లు అవుతున్నా దేశంలోని చాలా ప్రాంతాల్లో పోలీసులు ఇదే సెక్షన్ ఆధారంగా కేసులు నమోదు చేస్తున్నారని యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ దాఖలు చేసిన పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు సిజెఐ జస్టిస్ యూయూలలిత్, జస్టిస్ ఎస్ రవీంద్ర భట్, జస్టిస్ అజయ్ రస్తోగీల నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపడుతూ ఇటీవల చట్టంలో రద్దుచేసినసెక్షన్ల ఆధారంగా కేసులుఎలానమోదు చేస్తారని, నిలదీయడమే కాక రద్దు చేసిన సెక్షన్ల ఆధారంగా కేసులు పెడుతున్న వైనంపై అన్ని రాష్ట్రాలకు సమాచారం చేరవేయాలని, రద్దు చేసిన సెక్షన్‌పై ఇకపై ఎలాంటి కేసులు నమోదు కాకుండా ఉత్తర్వులు జారీ చేయాలని కూడా కేంద్రానికి సుప్రీంకోర్టు సూచించడంశుభపరిణామం. దీనివలన న్యాయవ్యవస్థపై సామాన్యునికి సైతం విశ్వాసం పెరుగుతుంది.

-డా.దన్నాన అప్పలనాయుడు, విజయనగరం

### అధికారం ఒక్కరిదేనా!

పాలన బాగోలేకపోయినా పాలకులుతమను ఎన్నితిప్పలు పెడుతున్నా తెలుగురాష్ట్రాల ప్రజలు వీరికే జేజేలు పలుకుతున్నారు. ఏ ఎన్నికలు జరుగుతున్నా వీరినే గెలిపిస్తున్నారు. అది కూడా ఏకపక్షంగా. గుజరాత్, హిమాచల్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలోను ఇలానే జరుగుతోంది. ఆయా రాష్ట్రాలలోని బిజెపి ప్రభుత్వాలు ఎన్ని తప్పులు చేస్తున్నా ప్రజలు క్షమిస్తున్నారు. పాలకులుగా మళ్లీ వారినే ఎన్నుకుంటున్నారు. ప్రజలు ఆలోచాన విధానంలో మార్పురావాలి. పాలించే అవకాశం అందరికి ఇవ్వాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆహార భద్రతలో నిల్వలను అరికట్టాలి

**సార్వజనీన ఆహార భద్రతకు కేంద్ర రాష్ట్రాలు కృషి చేయాలి. పిడిఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేయకుండా బయోమెట్రిక్ క్రాప్స్ టెక్నాలజీని మరింత సమర్థవంతంగా వినియోగించాలి. అక్రమ బియ్యం, సరఫరాదారులపై పిడి కేసులు పెట్టాలి. రేషన్ డీలర్ల కమిషన్ పెంచాలి. ఆహార సబ్సిడీకి బదులు డిబిటిఎల్ ప్రత్యక్ష నగదు బదలీ ప్రయత్నం మరింత ఆకలి మరణాలకు కారణం కావచ్చు. ఎందుకంటే చట్టం అమలైన నాడు ప్రపంచ ఆకలి సూచిలో 55వ స్థానంలో ఉన్న భారత్ 2021లో 116 దేశాలలో 101వస్థానంలో ఉంది.**



తండ ప్రభాకర్

మానవుని ప్రాథమిక కనీస అవసరాలలో ముఖ్యమైనది ఆహారం. ఆకలి దప్పులతో అలమటించేవానికి అభివృద్ధి లెక్కలు చెవికెక్కవు. ఏ దేశ అభివృద్ధి అయినా ఆ దేశ మానవాభివృద్ధిపై ఆధారపడి ఉంటుంది. నాణ్యమైన మానవ వనరులతోనే ఎక్కువ మానవాభివృద్ధి జరిగి తద్వారా దేశాభివృద్ధి సాధ్యమవుతుంది. నాణ్యమైన ఆహారం, నీరు ఆరోగ్య సమాజ నిర్మాణంలో కీలక పాత్ర వహిస్తాయి. స్వాతంత్య్ర అమృతోత్సవాల వేళ నేడు దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు మూడుపూటల భోజనం చేసేలా చేయడం పెనుసవాలే. 2013 జాతీయ ఆహార భద్రతా చట్టం ఈ సవాలును సుసాధ్యం చేస్తూ దేశంలో ఎక్కడా ఆకలికేకలు వినిపించకుండా చేస్తూ రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కును ప్రతి భారతీయుడు పొందేలా చేస్తుంది. స్వాభావికంగా వ్యవసాయ ప్రధాన దేశమైన భారత్ వలసపాలన వల్ల 1943లో తీవ్ర ఆహార కొరతను ఎదుర్కొంది. ప్రపంచ యుద్ధాల ప్రభావం, బ్రిటిషు వారు వ్యవసాయ, నీటిపారుదల రంగాల పట్ల వహించిన నిర్లక్ష్యం, కరవులు, కృత్రిమ కొరత, నల్లబజారు వ్యాపారం తదితర కారణాలతో 40 లక్షల మంది బెంగాల్, ఇతర ఉత్తరఈశాన్య రాష్ట్రాలలో అసువులు బాసారు. స్వరాజ్యం సిద్ధించాక బహుళార్థ సాధక పథకాల నిర్మాణం జరిగి ఆహారోత్పత్తి పెరిగినప్పటికీ కరవు కాటకాలు, ఆహార సరఫరా గొలుసు వైఫల్యాలు, దిగుమతులపై ఆధారపడే పరిస్థితులు ప్రజల ఆకలి కేకలకు కారణమయ్యాయి. 2010 నాటికి దేశంలోని ఎఫ్‌సిఐ గోడౌన్లలో పుష్కలమైన ధాన్యాలున్నా అనేక రాష్ట్రాలలో ఆహారం కొరత వల్ల మరణాలు, ముక్కిపోయిన ధాన్యాన్ని సముద్రం పాలు చేసిన ఉదంతాలు సుప్రీం దృష్టినాకర్షించాయి. ఆహార ధాన్యాల ఉత్పత్తి, సరఫరాను మెరుగుపరిచి ఆహార భద్రత ప్రతి ఒక్కరికి పార్లమెంటు ఆమోదించిన జాతీయ ఆహార భద్రత చట్టం అమలులోకి వచ్చింది. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో మొదటిది ఆకలి నివారణ కావడం. ఐ.రా.స యునిసెఫ్, డబ్ల్యుహెచ్‌ఒ, ఎఫ్ఎఒల సూచనలు, సుప్రీంకోర్టు ఆదేశాలు దేశవ్యాప్తంగా ప్రజల నుండి వచ్చిన సూచనలతో ఈ చట్టాన్ని నాటి యుపిఏ ప్రభుత్వం పటిష్టంగా రూపొందించింది. రాజ్యాంగంలోని 21వ నిబంధన 39వ నిబంధనల ప్రకారం ఆహారం ప్రధానాంశంగా 13చాప్టర్లు, 45 సెక్షన్లు, 4 షెడ్యూల్డులో చట్ట రూపకల్పన జరిగింది. 1వ షెడ్యూల్‌లో లబ్దిదారుల నిర్వచనం, 2వ షెడ్యూల్‌లో వారికందించవలసిన ఆహారం, కెలరీలు, 3వ షెడ్యూల్‌లో చట్టం అమలులో పాల్గొనే విభాగాలు, 4వ షెడ్యూల్‌లో విధివిధానాలు ఉన్నాయి. దేశంలో ఎక్కడా ఆకలి మరణాలు ఉండకూడదనే ఉదాత్త ఆశయంతో ప్రవేశపెట్టిన ఈ చట్టం గ్రామీణ భారతంలో 75శాతం మందికి, పట్టణ ప్రాంతాల్లో 50 శాతం మందికి ఆహార ధాన్యాలనందిస్తున్నది. మన తెలంగాణలో 61 శాతం మందికి అనగా రెండు కోట్ల ఎనభై లక్షల మందికి ఆహార భద్రతను సమకూరుస్తున్నది. కేంద్రం, రాష్ట్రాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ చట్టం అమలుపథకాలలో పిడిఎస్ ప్రధానమైనది. జాతీయ ప్రజాపంపిణీ వ్యవస్థగా చెప్పే ఈ కార్యక్రమంకింద కేంద్రం ఆహార భద్రతకార్డులు, అంత్యోదయ కార్డులు, రాష్ట్రకార్డుల ద్వారా బియ్యం, ఇతర నిత్యావసరాలను సరఫరా చేస్తున్నాయి. కేంద్రం ఐదు కేజీలు మూడు రూపాయల చొప్పున ఇస్తుండగా రాష్ట్రం అదనంగా ఒక కేజీ కలిపి ఆరుకేజీలు రూపాయికి కిలోలాగా ప్రజలకు అందేలా చేస్తుంది. ఇందులో కేంద్రం 32 రూపాయలకు కిలోకి సేకరించి 29కిరాష్ట్రాలకు ఇవ్వగా, మిగిలిన మూడు రూపాయలలో ఒకరూపాయి లబ్ధిదారుడు ఇస్తుండగా రెండు రూపాయలు రాష్ట్రం భరిస్తున్నది. కేంద్రం సేకరణ ఎఫ్‌సిఐ ద్వారా, రాష్ట్రం సరఫరా బాధ్యతలను పంచుకున్నాయి. ప్రతి సంవత్సరం కేంద్రం 1,30,000 కోట్ల రూపాయలు సబ్సిడీలో ఈ ఆహార ధాన్యాలను పిడిఎస్ ద్వారా సమకూరుస్తుండగా, రాష్ట్రాలలో విస్తరించిన రేషన్ దుకాణాల ద్వారా బయోమెట్రిక్



క్రాప్స్ సాంకేతికత ద్వారా అవినీతిరహితంగా అందించేలా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నది. దేశంలోని 25 కోట్లమంది పాఠశాల పిల్లలకు, తెలంగాణలోని 26 లక్షల మంది బాలలకు ఎమ్‌డిఎమ్ మధ్యాహ్నభోజనం అందించడం, ఐసిడిఎస్ అంగన్‌వాడీ కేంద్రాలద్వారా 0-3సంవత్సరాల పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు పౌష్టికాహారం అందించే బృహత్ కార్యక్రమం ఈ ఆహారభద్రత చట్టం -2013ద్వారా దేశంలో అమలువుతుంది. పేదరికం, పౌష్టికాహారం లేకపోవడం, గిడసబారిపోవటం, వృధా, చదువులో ధారణలేకపోవడం, గైర్హాజరు, రక్తహీనత, తదితర సమస్యల నివారణ లక్ష్యంలో ఈఎమ్‌డిఎమ్ కార్యక్రమం అమలవుతుంది. స్త్రీ సాధికారతను పెంచేలా గ్రామీణ దళితమహిళలు, ఒంటరి వితంతు మహిళలకు ఉపాధి కల్పించేలా వారితోనే వండించి, వేడి, నాణ్యమైన వైవిధ్యమైన మెనూను అందించడం జరుగుతుంది. కులవివక్ష నిర్మూలన లక్ష్యం కూడా ఇందులో ఉంది. గ్రామీణ పట్టణ ప్రాంతాలలో పేద, మధ్యతరగతి స్త్రీలలో సహజ ప్రసవాలను ప్రోత్సహించడం, హిస్టరెక్టమాలను తగ్గించడం, ఆసుపత్రి ఖర్చులనుండి ప్రజలను కాపాడటం, సురక్షిత ప్రసవాలు తదితర లక్ష్యంతోఇస్తున్న కెసిఆర్ కిట్‌లు ప్రభుత్వ ఆస్పత్రుల పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పొందుకొల్పాయి. 2013 ఆహార భద్రతచట్టం పేదలకు ఆహార భద్రతతోపాటు దేశ ప్రజలందరికి ఆకలి సమస్య లేకుండా చేస్తున్నది. ఈచట్టం అమలుకు విస్తృత వ్యవస్థ ఏర్పాటు జరిగింది. చట్టంలోని సెక్షన్-4,5 లబ్ధిదారుల హక్కులు బాధ్యతలను వివరిస్తున్నాయి. లబ్ధిదారులు ఎన్ఎఫ్ఎస్ఎ కార్డు, అంత్యోదయకార్డుల కోసం ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవచ్చు. రాకపోతే డిజిఆర్ఒ, ఎమ్ఆర్ఒ రాష్ట్ర ఆహార భద్రత కమిషన్‌ను నేరుగా సంప్రదించవచ్చు. పిడిఎస్ ద్వారాగాని, ఎమ్‌డిఎమ్, ఐసిడిఎస్, కెసిఆర్‌కిట్ తదితర పథకాల ద్వారా తాను తగిన లబ్ధిపొందలేదని భావించినప్పుడు, తగిన కెలరీల పౌష్టికాహారం తనకు అందడం లేదని భావించినప్పుడు లబ్ధిదారులు న్యాయస్థానాలను సంప్రదించవచ్చు. సెక్షన్-8 ప్రకారం లబ్ధిదారులు తమకు జరిగిన నష్టానికి తగిన అలవెన్స్ పొందవచ్చు. సెక్షన్ 14 ప్రకారం చట్టం అమలులో ఎదురయ్యే సమస్యలను నివారించడానికి ఒక అంతర్గత సమస్య నివారణ వ్యవస్థ ఉంటుంది. సెక్షన్-29 ప్రకారం గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు విజిలెన్స్ కమిటీలను నియమించడం జరిగింది. సెక్షన్-15 ప్రకారం డిజిఆర్ఒ జిల్లాస్థాయి పిడిఎస్ తదితర సమస్యలను పరిష్కరించాలి. మండలస్థాయిలో ఎమ్ఆర్ఒ, ఎమ్‌డిఒలు నోడల్ అధికారులుగా చట్టం అమలునుపర్యవేక్షించాలి. విద్యాశాఖలో ఎమ్‌డిఎమ్‌ను ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, ఎమ్ఇఒ, డిఇఒలు పర్యవేక్షించాలి. చట్టం ఆశయం మంచిదే అయినా అమలులో పిడిఎస్‌ను సంస్కరించాల్సి ఉంది. ఒకదేశం- ఒకే కార్డు వలస కూలీలకు, ఉపాధికోసం పట్టణాలకు వెళ్లేవారికి ఉపయోగపడుతున్నా, తెలంగాణలో ఒక కోటి 91లక్షలమందికే కేంద్రం సబ్సిడీ ఇస్తుండగా 86 లక్షల మందికి రాష్ట్రమే ఇవ్వాల్సి వస్తున్నది. ఇది ఫెడరల్ స్ఫూర్తికి దెబ్బగా చెప్పాలి. సార్వజనీన ఆహార భద్రతకు కేంద్ర రాష్ట్రాలు కృషి చేయాలి. పిడిఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేయకుండా బయోమెట్రిక్ క్రాప్స్ టెక్నాలజీని మరింత సమర్థవంతంగా వినియోగించాలి. అక్రమ బియ్యం, సరఫరాదారులపై పిడి కేసులు పెట్టాలి. రేషన్ డీలర్ల కమిషన్ పెంచాలి. ఆహార సబ్సిడీకి బదులు డిబిటిఎల్ ప్రత్యక్ష నగదు బదలీ ప్రయత్నం మరింత ఆకలి మరణాలకు కారణం కావచ్చు. ఎందుకంటే చట్టం అమలైన నాడు ప్రపంచ ఆకలి సూచిలో 55వ స్థానంలో ఉన్న భారత్ 2021లో 116 దేశాలలో 101వస్థానంలో ఉంది. నేడు దేశంలో 22 శాతం మందిరోజుకు 160 రూపాయల కంటే తక్కువ ఆర్జిస్తున్నారు. 2022 ఆగస్టులో 7.7 శాతం గ్రామీణ నిరుద్యోగం, 9.4 శాతం పట్టణ నిరుద్యోగం నమోదైంది. ఆహార భద్రతపై మరిన్ని పరిశోధనలను ప్రోత్సహించాలి. ఎమ్‌డిఎమ్‌లో నాణ్యతను పెంచాలి. ఉదయం అల్పాహారం అందించాలి. గ్రామాలలో 2400 కెలరీలు, పట్టణాలలో 2100 కెలరీలు ఇచ్చే కనీసఆహారధాన్యాలు అందేలా, ప్రజలు ఆహారంగా తీసుకునేలా పర్యవేక్షించాలి. ప్రజలు ఆహారాన్ని కొనుగోలు చేసేలా, సమతుల ఆహార బాస్కెట్ కలిగి ఉండేలా ఆహార ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయాలి. బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించాలి. పిడిఎస్ ద్వారా ఇచ్చే సరుకుల సంఖ్యను పెంచాలి. ప్రతినియోజకవర్గంలో ఒక సామూహిక వంటశాలలు, వృద్ధులకు ఆహార కేంద్రాలను నెలకొల్పాలి. పిడిఎస్ సరఫరా, నిల్వలో వృధాను అరికట్టాలి. అనర్హులకు బిపిఎల్, ఎన్ఎఫ్ఎస్ఎ కార్డులు అందకుండా కఠిన నిబంధనలు చేర్చాలి. ●

# రష్యా ప్రతీకార చర్య అమానుషం!

కనుమ ఎల్లారెడ్డి

అందరూ ఊహించినట్లుగా రష్యా, ఉక్రెయిన్‌పై ప్రతీకార చర్యకు దిగింది. దీనితో యుద్ధం ఇంకా పెచ్చరిల్లే ప్రమాదం ఉంది. ఉక్రెయిన్‌లోని జపార్జియాలో రష్యా విధ్వంసం సృష్టించింది. ఆ దాడికి అక్కడి పౌరులు బెంబేలెత్తారు. దీనికి కారణం రష్యాలో కీలకమైన రైలు వంతెనపై ఉక్రెయిన్ దాడి చేసిందనే రష్యా అనుమానం. దానితోరష్యా క్షిపణులతో దాడి చేసింది. ఈ దాడిలో ఉక్రెయిన్‌లోని జపార్జియాలో అనేకమంది నిరాశ్రయులయ్యారు. ఇందులో పసిపిల్లలు ఉండటం బాధాకరం. అర్ధరాత్రి వేళ రష్యాదాడి చేయడం తీవ్ర అమానుష చర్యగా ఉక్రెయిన్ పేర్కొంది. రష్యా తన పాపాన్ని ఇంకా విడనాడినట్లు కనిపించడం లేదు అని ఉక్రెయిన్‌పేర్కొంది. ఉక్రెయిన్ నాశనానికే రష్యా కట్టుబడి ఉన్నట్లు ఉంది. ఇలా పరస్పర దాడులతో ఇరువురికి ఏమి లాభం వస్తుందో అర్థం కాని ప్రశ్న. దాడులు, ప్రతిదాడులు చేసుకుంటూపోతే పౌరభద్రత ఎక్కడ ఉంటుంది? ఇప్పటికే రష్యాదాడిలో ఉక్రెయిన్ దెబ్బతిన్నా వెనక్కి తగ్గకపోవటం గమనార్హం. ఉక్రెయిన్, కూడా రష్యాను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నా రైలు వంతెన కూలడం రష్యాకు ఆగ్రహం కలిగించింది. ఇక్కడ రష్యా సంయమనం పాటించి ఉంటే బాగుండేది. ఊహించినట్లుగా ప్రతీకార చర్యకు దిగి తన బలం ఏమిటో నిరూపించుకున్నట్లయింది. రష్యా ఆరు క్షిపణులతో దాడి చేసింది. అపార పౌరనష్టం సంభవించింది. దీనికి ప్రతీగా ఉక్రెయిన్ ఏమైనా ప్రతీకారచర్యలకు దిగవచ్చు. ఇప్పటి వరకు దాడి, ప్రతిదాడులలో ఎవరు పెద్దగా లాభపడింది లేదు. ఆయా దేశాలలోని పౌరులు రష్యా, ఉక్రె యిన్ దేశాధినేతలను ఈసడించుకుంటున్నారు. సువిశాల విశ్వంలో ఎవరూ తమ



సమస్యని పరిష్కరించలేరా! దాడులు ఇలాగే కొనసాగవలసిందేనా! అని పౌరులు ఆవేదనతో ఉన్నారు. ఇక కొత్త సంవత్సరం రావడానికి రెండు నెలలకుపైగా సమయం ఉంది. ఈ లోగా యుద్ధం సమాప్తి అవుతే మేలు. నూతన సంవత్సరంలో రెండు దేశాలు కలిసిపోతాయని, కలసిపోవాలని అందుకు రెండు దేశాలు చొరవ చూపాలని ప్రజల అభిప్రాయంగా ఉంది. యుద్ధం ఆపడానికి ఏదేశం ముందుకు వస్తుందో కానీ, రెండు దేశాలు దాడులు చేయకుండా ఉంటే బాగుంటుంది. కొద్ది రోజులపాటు అటు రష్యా, ఇటు ఉక్రెయిన్ దాడులకు చరమగీతం పాడితే యుద్ధం ఆగిపోవచ్చు. ఎక్కడ దాడులు జరిగిన యుద్ధం సమాప్తి కాదు. శాంతి, శాంతి అని చెప్పుకునే ఐక్యరాజ్యసమితి కూడా ఈయుద్ధానికి ఓ పరిష్కారం కనుగొనలేకపోవడం దురదృష్టకరం. ఇక ఐక్యరాజ్య సమితి ఏమి చేస్తున్నట్లు? ఐక్యరాజ్యసమితికి ఇప్పుడు కావాల్సినంత పనిఉంది. ఉట్టిగా వివిధ సమావేశాలలో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి గుటెర్రస్ పాల్గొని సుస్థిర అభివృద్ధి, శాంతి అని మాటలు వల్లెవేస్తే చాలదు. అందుకు చర్యలు చేపట్టాలి. లేకపోతే ఐక్యరాజ్యసమితికి గుర్తింపు, విలువ ఉండదు. ఈ దిశలో ఐక్యరాజ్యసమితి బలమైన ప్రణాళిక రూపొందించుకోవాల్సి ఉంది. మరోసారి ఐక్యరాజ్యసమితి కృషి చేయాలి. ఇక ఇరు దేశాలు పరస్పర దాడులు, ప్రతిదాడులు చేయకుండా మౌనంగా ఉంటే యుద్ధం సమాప్తిగానే భావించవచ్చు. ఇక అప్పుడు రెండు దేశాలు తమ దేశ పునర్నిర్మాణానికి తగిన ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలి. రష్యా ప్రతీకారదాడులు ఆపు తుందని, ఆదిశలో ఉక్రెయిన్ కూడా దాడులు చేయదని రెండూ కూడా సమన్వయంతో ఉంటాయని, ఉండాలని ఆశిద్దాం. ●

# ప్రాణాలు తీస్తున్న నాసిరకం ఔషధాలు!



మేకిరి దామోదర్

మనుషులకు జబ్బు చేస్తే వైద్యుని దగ్గరకి వెళ్లి ఔషధాలు వాడి ప్రాణం కాపాడుకోవడం పరిపాటిగా జరుగుతుంది. ఆధునిక వైద్యశాస్త్రం ఎంతో అభివృద్ధి చెందింది. మనుషుల ఆయుప్రమాణం పెంచుకున్నాం. కానీ ఈ మధ్య కొండనాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిందన్న చందంగా ఆధునిక వైద్యశాస్త్రం అభివృద్ధి చూస్తుంటే? వ్యాధులను నివారించే మందులే వికటించి ప్రాణాలు తీస్తున్న సంఘటనలు పెరిగిపోతున్నాయి. దీనికి కారణం ఔషధాలు తయారు చేసే ఫార్మా కంపెనీలా, నియంత్రణ చేసే నియంత్రణ అధికారులా, ఆరోగ్యాన్ని పరిరక్షించే వైద్యులా, వీటన్నింటిని నియంత్రణ చేసే ప్రభుత్వాలా! ఏదిఏమైనా ప్రజల ప్రాణానికి బాధ్యత ఎవరువహిస్తారు? పై అధికారులందరూ వారివారి విధులను చిత్తశుద్ధితో ఎలాంటి ప్రలోభలకు లోనుకాకుండా అన్ని సంస్థలు సమన్వయంతో పనిచేసి ఇకనుండైనా మనుషులకు ప్రాణభయం తొలగించి భరోసా, బాధ్యత నివ్వాల్సి ఉంది. ప్రపంచంలోనే ఎక్కడ లేనంత వైద్య ఖర్చులు సామాన్య, మధ్యతరగతి వారికి పెనుభారంగా మారుతుంది. దీనికి తోడు మనదేశంలో వైద్యచికిత్సకయ్యే ఖర్చులో మూడోవంతు సొంతంగా జనమే భరిస్తున్నారు. ఇదిలా ఉంటే మరోవైపు ప్రభుత్వాలు ఔషధాల నాణ్యత తనిఖీల్లోనిర్లక్ష్యం తోడవడంతో ఫార్మా సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. ఇలా 2014-16లో వచ్చిన 'జాతీయ ఔషధ సర్వే' ప్రకారం మనదేశంలో 3.16 శాతం, తెలంగాణలో 2.91 శాతం ఔషధాలు నాసిరకం అని తేలింది. అలాగే సర్కారు వైద్యంలో 12.57 శాతం ఔషధాలలో నాణ్యత ప్రమాణాలు కొరవడినట్లు తేలింది. అంతేకాదు ఈ సర్వే కొన్ని స్పష్టమైన సిఫారసులు చేసింది. ఔషధాల కొనుగోలుకు ముందే ఉత్పత్తి సంస్థల్లో నాణ్యత ప్రమాణాలపై తనిఖీలు చేయాలని సూచించింది. ఔషధాలను ఎప్పటికప్పుడు జాతీయ గుర్తింపు పొందిన ప్రయోగశాలలో పరీక్షించాలంది. ఫార్మాసిస్టులకు ఔషధాలు నిల్వ చేయడంలో శిక్షణ ఇప్పించాలని సూచించింది. అన్నింటికంటే అతి ప్రధానమైన కార్యక్రమం ఔషధాల నాణ్యత ప్రమాణాల తనిఖీ వ్యవస్థను పటిష్టం చేయాలని స్పష్టం చేసింది. దేశం, రాష్ట్రాలలోని ఔషధ ఉత్పత్తి సంస్థలకు, ఔషధ దుకాణాల సంఖ్యకు అనుగుణంగా ఔషధ నియంత్రణ అధికారులను (డ్రగ్ ఇన్స్పెక్టర్లను) నియమించాలి. ఆ వైపుగా కేంద్ర, రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖలు నియామకాలు చేపట్టాలి. నేడు మన రాష్ట్రం నుండే విదేశాలకు ఔషధాల ఎగుమతులు, ముడిసరుకులు ఉత్పత్తి చేసే సంస్థలు



ఉన్నాయి. ఔషధ నియంత్రణ అధికారులు ఉత్పత్తిలో మరోవైపు విక్రయాల్లో నియంత్రణ, నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షించాల్సి ఉన్నది. వీరి నియామకాలను తగినంత చేపట్టాలి. గతంలోని అధికారులు ఏళ్లతరబడి ఒకేచోట ఉద్యోగం చేస్తూ ఫార్మా సంస్థలకు, ఔషధాధికారులకు సంబంధాలు బలపడి ముడుపులు తీసుకుంటూ తనిఖీలు తూతూమంత్రంగా చేస్తున్నట్లు తెలుస్తుంది. అందుకోసం వీరికి మూడేళ్లకో మారు బదలీలు చేపట్టాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా నకిలీ ఉత్పత్తి వాడకం పెరిగిపోయి ప్రజారోగ్యాన్ని కాపాడవలసిన ఔషధాలే మనుషుల ప్రాణాలు తీస్తున్నాయి. స్వార్థం, నిర్లక్ష్యం, వెరిసి మనదేశ ప్రతిష్టకు భంగం కలుగుతుంది. ఈ మధ్య మనదేశంలోని హర్యానా రాష్ట్రంలోని సోనెపట్ కేంద్రంగా మైడన్ ఫార్మా సంస్థ ఉత్పత్తి చేసిన నాలుగు సిరప్ల కారణంగానే సెప్టెంబర్‌లో 66 మంది చిన్నారులు మృతి చెందారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ఈ విషాదం ఆఫ్రికా దేశంలోని గాంబియాలో సంభవించింది. చనిపోయిన చిన్నారుల్లో కిడ్నీలు దెబ్బతినడానికి ఇవే కారణమని తెలిసింది. ప్రోమెథామేజైన్ ఓరల్ సొల్యూషన్, కోఫేక్స్మాలిన్ బేబి కాఫ్ సిరప్, మాకోఫ్ బేబీ కాఫ్ సిరప్, మ్యాగ్రిఇప్ఎన్ కోల్డ్ సిరపులు వాడినట్లు తేలింది. ఈ మందుల వినియోగం, సరఫరాను తక్షణమే నిలిపివేయాలని ప్రపంచ దేశాలకు ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆదేశాలు జారీ చేసింది. ఈ జలుబు, దగ్గు సిరప్‌లను వాడొద్దంటూ గాంబియా ప్రభుత్వం ఇంటింటా ప్రచారం చేస్తుంది. ఈ సిరప్‌లను ప్రయోగశాలల్లో పరీక్షించగా ప్రమాదకరస్థాయిలో డైతిలిన్ గైకాల్, ఇతిలిన్ గైకాల్ ఉన్నట్టు తేలింది. దీని తయారీ సంస్థ మైడేన్ ఫార్మా సిటికల్స్ సంస్థ ఇంకా స్పందించలేదని తెలుస్తుంది. దీనిపై భారత డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియాను ప్రపంచ ఆరోగ్యసంస్థ అప్రమత్తం చేసింది. హర్యానా రాష్ట్రంలో మైడేన్ ఫార్మాస్టికల్స్ తయారు చేసిన దగ్గు, జలుబు సిరప్‌లు ఎగుమతి కోసం మాత్రమే అనుమతి పొందాయని, వాటిని భారత్‌లో విక్రయించడానికి, మార్కెటింగ్ చేయడానికి వీలులేదని ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తెలిపారు. ఈ ఔషధాలను కోల్‌కతాలోని సెంట్రల్ డ్రగ్స్ లేబరేటరీ పరీక్షించాల్సి ఉందని తెలిపారు. ఇలా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ లోపంతో పర్యవేక్షణ, ఔషధ నియంత్రణ లోపంతో ప్రపంచదేశాల ముందు మన దేశం అప్రతిష్టపాలయింది. అభంశుభం తెలియని 66 మంది చిన్నారుల మృతికి ప్రభుత్వాలు, నియంత్రణాధికారులు, ఫార్మా సంస్థలు కారణం కాదా! ఖడ్గంతో పెన్సిల్ చెక్కుకోలేం. బ్లేడుతో కూరగాయలను కోసుకోలేం. గుండు సూదితో సుత్తిని కొట్టలేం. ఇలా దేనికి పనికి వచ్చే వస్తువుల్ని అంతే పద్ధతిగా దానికి మాత్రమే వాడుతాం. కాని మనకు ప్రాణం పోయగల, ఏ కొద్ది పాటి తేడా వచ్చినా ప్రాణాలు తీయగల ఔషధాల్ని తయారు చేయడంలో ఫార్మాకంపెనీలు, ఔషధ నాణ్యత నియంత్రణ అధికారులు, అనుమతులు ఇచ్చే ప్రభుత్వాలు ఇంత నిర్లక్ష్యంగా, ఉదాసీనంగా వ్యవహరించడం భావ్యమా! ఇది ప్రపంచంలో ఎక్కడో జరిగినా భారత్‌లోనే ఔషధాలు తయారు చేయడం జరిగింది. కావున మనం బాధ్యతను విస్మరించరాదు. విలువకట్టలేనిది విశ్వంలో ఏదైనా ఉన్నదంటే అది ప్రాణం ఒక్కటే. అత్యంత ప్రధానమైన ప్రాణాన్నికాపాడవలసిన వారే స్వార్థంతోనో, నిర్లక్ష్యంతోనో కాటేస్తుంటే ఈ సమాజం ఏమైపోవాలి? ●

# గవర్నర్ బిశ్వభూషణ్‌తో ఏఎన్‌యు వీసి భేటీ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు13, ప్రభాతవార్త:**
వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ గురువారం రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్సలర్ బిశ్వభూషణ్ హరిచందన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వీసి రాజశేఖర్ గవర్నర్‌ను జ్ఞాపిక, శాలువతో సత్కరించారు. ఏఎన్‌యుకు వైస్-ఛాన్సలర్‌గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. విశ్వవిద్యాలయం అభివృద్ధికి అహర్నిశలు శక్తివంచన లేకుండా కృషిచేస్తానని, విశ్వవిద్యాలయాన్ని ఉన్నతమైన స్థితిలో ఉంచేందుకు పాటుపడతానని ఈ సందర్భంగా గవర్నర్‌కు తెలియజేశారు. అనంతరం విశ్వవిద్యాలయం సాధించిన ర్యాంకులు, రికార్డులు, అవార్డులు, సర్టిఫికెట్ల వివరాలను, భవిష్యత్ కార్యచరణ, ముందున్న లక్ష్యాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్ళారు. వీసి రాజశేఖర్‌కు గవర్నర్ హరిచందన్ శుభాకాంక్షలు తెలిపారు. విశ్వవిద్యాలయాన్ని మరింత అభివృద్ధిపథంలో నడిపించాలని సూచించారు.


గవర్నర్‌కు జ్ఞాపిక అందజేస్తున్న వీసి రాజశేఖర్

**విద్యాశాఖా మంత్రి బొత్స సత్యన్నారాయణతో భేటి**
వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్ గురువారం రాష్ట్ర విద్యాశాఖా మంత్రిబొత్స సత్యన్నారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. వీసిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత మంత్రిని కలిసి కృతజ ్ఞతలు తెలియజేశారు. విశ్వవిద్యాలయంలో జరుగుతున్న కార్య క్రమాలను, విద్యావిషయక అంశాలను మంత్రి దృష్టికి వీసి తీసుకెళ్ళారు. విశ్వవిద్యాలయం సర్వతోముఖాభివృద్ధికి మీవంతు సహకారం అందించాలని వీసి కోరారు. ఈ సందర్భంలో మంత్రి వీసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్రంథాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కారంకు కృషి

**గుంటూరు, అక్టోబరు 13, ప్రభాతవార్తః** రాష్ట్రంలోని గ్రంథాలయ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషిచేస్తామని ఏపీ గ్రంథాలయ ఉద్యోగ సంఘం గౌరవాధ్యక్షులు తిరుమలశెట్టి నరసింహారావు అన్నారు. గుంటూరు జిల్లా గ్రంథాలయంలో గురువారం రా ష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన



ఉద్యోగ సంఘాల నాయకులతో సమావేశం జరిగింది. సమావేశంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో భాగంగా నరసింహారావుతో పాటుగా గుంటూరు జిల్లా గ్రంథాలయసంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, కార్యదర్శి చిన్నసాని శ్రీనివాసరెడ్డి ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ భర్త ఆర్.వెంకటపిచ్చయ్యలను సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కోన దేవదాస్, ప్రసాద్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

**- జిల్లా ఎస్పీ అరిఫ్ హాఫీజ్**

**గుంటూరు క్రైం, అక్టోబరు 13, ప్రభాతవార్తః** స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ అరిఫ్ హాఫీజ్ సూచించారు. విధి నిర్వహణలో భాగంగా ఆయన గురువారం మేడికొండూరు సర్కిల్ ఫిరంగిపురం స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్‌కు సంబంధించిన వివిధ రికార్డులను పరిశీలించారు. స్టోర్ రూంలో పలు కేసుల్లో పట్టుబడిన గుట్కా, మద్యంను పరిశీలించారు. స్టేషన్ పరిసరాలను నిశితంగా పరిశీలించారు. సచివాలయం మహిళా పోలీసులతో మాట్లాడారు. గ్రామాల్లో జరిగే నేరాలకు సంబంధించిన విషయాలను వెంటనే స్టేషన్ ఎస్సైకు తెలియజేయాలని కోరారు. అనంతరం ఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయన్నారు. ఎలాంటి నేరాలు లేవన్నారు. రోడ్డు మలుపులు, డివైడర్ల వద్ద రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చివరగా రైల్వేస్టేషన్‌ను సందర్శించి అక్కడ స్టేషన్ మాస్టర్‌తో భద్రతపై ఆరా తీశారు. ఎస్పీ వెంట తుళ్లూరు డీఎసీ ్ర పోతురాజు, మేడికొండూరు సీఐ అల్తాఫ్ హుస్సేన్, ఫిరంగిపురం ఎస్సై ఐ.లక్ష్మీనారాయణరెడ్డి, సీసీ శ్రీనివాసరావు, సీఐ నరసింహారావు ఉన్నారు.



# వర్సిటీ ఫోటోగ్రాఫర్ సునీల్‌కు ఫోటోగ్రాఫిక్ ఫెలోషిప్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు13, ప్రభాతవార్త:**
వర్సిటీలో ఫోటోగ్రాఫర్‌గా ఉన్న జి.సునీల్‌కుమార్‌కు న్యూఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్ ఫెలోషిప్‌కు ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత- సంస్కృతి సమితి సౌజన్యంతో జాషువా సాంస్కృతిక వేదిక, ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో బుధవారం అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రఫీలో ఛాయా చిత్రాలను గ్రామీణ జీవనశైలి నలుపు-తెలుపు విభాగంలో సునీల్ ప్రతిభ కనబర్చారు. సునీల్ ప్రతిభను గుర్తించి ప్రతిష్టాత్మక ఫెలోషిప్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపి అసెంబ్లీ మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ద ప్రసాద్, న్యూఢిల్లీలోని నేషనల్ మెడికల్ కమీషన్ డైరెక్టర్ జె.బి.రావులచే అవార్డుల ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి గోళ్ళ నారాయణరావు, ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్ డిజిటల్ అండ్ ఫోటో జర్నలిజం డివిజన్ ఛైర్మన్ తమ్మ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఛైర్‌లో ప్రశాంత్‌కు డాక్టరేట్ ప్రదానం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు13, ప్రభాతవార్త:**
వర్సిటీలోని సెంటర్ ఫర్ డాక్టర్ అంబేద్కర్ ఛైర్ ఆధ్వర్యంలో పరిశోధన చేసి గ్రంథం సమర్పించినందుకు చింతాబత్తిని ప్రశాంత్‌కు డాక్టరేట్ డిగ్రీ ప్రదానం చేసినట్లు రీసెర్చ్‌సెల్ కోఆర్డినేటర్ ఆచార్య ఎల్.ఉదయకుమార్ తెలిపారు. ప్రశాంత్ ' ఎంప్లాయీస్ వెల్ఫేర్ అండ్ సోషల్ సెక్యూరిటీ డూరింగ్ కోవిద్ పాండమిక్ అండ్ పోస్ట్ పాండమిక్ ఇన్ సెలక్టెడ్ సెక్షన్స్ ' అనే అంశంపై పరిశోధనా గ్రంథం సమర్పించారు. ప్రశాంత్‌కు పరిశోధనా పర్యవేక్షకులుగా డాక్టర్ బట్టు నాగరాజు వ్యవహరించారు.



# భారత్ జోడో యాత్రకు సంఘీభావం

**పెదకాకాని, అక్టోబర్13, ప్రభాతవార్త:** పెదకాకాని మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో వెనిగండ్ల బోసుబొమ్మ సెంటర్ నుండి పెదకాకాని సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్రకు సంఘీభావంగా పెదకాకాని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాదయాత్ర చేయాటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావుస్టేట్‌ఎస్సి సెల్ ప్రెసిడెంట్ కొరివి వినయ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కంతేటి యలమందరావు మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పార్లమెంటుసభ్యులు రాహుల్‌గాంధీ ప్రజస్వామ్య హక్కుల పరిరక్షణ కొరకు. బె.జె.పి ప్రభుత్వానికి ప్రజలను ఐక్యత పరుస్తు, ధరల నియంత్రణకు, నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి, రాజ్యాంగ పరిరక్షణ కొరకుకాంగ్రెస్‌పార్టీ భారత ఐక్యత యాత్ర తలపెట్టిందాని అన్నారు. ఈ కార్యక్రమంలో సీటి కాంగ్రెస్ ప్రెసిడెంట్ షేక్. ఉస్మాన్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి. చిన్నపాలిరెడ్డి, మండలనాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఐఎంఏ నూతన కార్యవర్గం ఏర్పాటు

**గుంటూరు మెడికల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :**
ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరు శాఖ నూతన కార్యవర్గం ఏర్పాటైంది. స్థానిక ఐఎంఏ హాల్లో జరిగిన ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఎన్నికల నిర్వహణ అధికారి డాక్టర్ చేబ్రోలు విశ్వేశ్వరరావు ప్రకటించారు. ఐఎంఏ నూతన అధ్యక్షులుగా డాక్టర్ ఆవుల



శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా డాక్టర్ టి.సేవాకుమార్, కార్యదర్శిగా డాక్టర్ వెలగా మహేష్, సంయుక్త కార్యదర్శిగా డాక్టర్ డి.అమర లింగేశ్వరరావు ఎన్నికయ్యారు. వీరితోపాటు మరో 25మంది వైద్యులు కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నికయ్యారు. గుంటూరు ఐఎంఏ శాఖలో 1305మంది ఓటర్లు ఉన్నారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని పలువురు వైద్యులు అభినందించారు.

గుంటూరు వార్త

# యార్డుకు 42వేలకు పైగా మిర్చిబస్తాల రాక

**గుంటూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :**
గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 42,490 బస్తాల మిర్చి గురువారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి. వీటిలో 40,857 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.
ఇంకా 10,247 బస్తాల మిర్చి నిల్వఉంది. కామన్ వెరైటీ 334 రకం రూ.8,000నుంచి 25,000వరకు, ఐదవ నంబర్ రకం రూ.12,000నుంచి 18,500 వరకు, 273 నంబర్ రకం రూ.17,000 నుంచి రూ.20,000 వరకు, 341 నంబర్ రకం రూ.8,300 నుంచి 26,000 వరకు, తేజ రకం రూ.7,600నుంచి రూ.24,000వరకు, బాడిగి రూ.14,000 నుంచి 27,000వరకు, తాలురకం రూ.4,000 నుంచి రూ.13,500 వరకు ధరపలికింది.

# పేద ప్రజల అభ్యున్నతే వైకాపా లక్ష్యం

**చిలకలూరిపేట, అక్టోబరు13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగనన్న పరిపాలన చేసు ్తన్నాడని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో మూడవరోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత మూడున్నర సంవత్సరాల కాలంగా జగనన్న పేద, బడుగు, బలహీన వర్గాలకు నవరత్నాలతో ఆర్ి ్ధక పరిపుష్టిని కల్పించారని మంత్రి తెలిపారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వంనుంచి మూడున్నర సంవత్సరాల కాలంలో చేకూరిన లబ్ధి గురించి ముద్రించిన బుక్‌లెట్స్‌ను అందచేశారు. రానున్న కాలంలో ప్రతి ఒక్కరూ జగనన్నకు అండగా ఉండాలని మంత్రి కోరారు. గ్రామంలో ఉన్న శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట జడ్‌పిటిసి కోడె సుధారాణి, మండల పార్టీ అధ్యక్షుడు గుత్తా యామలయ్య, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మద్దిరాల విశ్వనాథం, వైసిపి నాయకులు విడదల గోపి, పెదవల్లి రాజకుమార్, పెదవల్లి రాజశేఖర్, కక్కెర శ్రీనివాసరావు, గ్రామ సర్పంచి హమిదాబి, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ప్రత్తిపాటితో నియోజకవర్గం గురించి సమీక్ష నిర్వహించిన టిడిపి అధినేత చంద్రబాబునాయుడు

**చిలకలూరిపేట, అక్టబరు13, ప్రభాతవార్త:**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఉండవల్లిలోని తన నివాసంలో చిలకలూరిపేట నియోజకవర్గంపై టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటితో గురువారం సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో జరుగుచున్న పార్టీ కార్యక్రమాల గురించి చంద్రబాబు నాయుడుకు ప్రత్తిపాటి వివరించారు.
టిడిపిలో అనుభంద సంఘాల నియామకాలు పూర్తిచేసి, బాదుడేబాదుడు కార్యక్రమంతో ప్రజలలో చైతన్యాన్ని తీసుకురావటం అనే అంశంపై చిలకలూరిపేట నియోజకవర్గం రాష్ట్ర స్దాయిలో ముందంజలో ఉండటంతో చంద్రబాబు నాయుడు ప్రత్తిపాటిని అభినందించారు. ఇదే విధంగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ రాబోయే ఎన్నికలకు సంసిద ్ధంగా ఉండాలని, ఎలాంటి సవాళ్లు ఎదురైనా గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలనను ముందుకు నడిపించాలని ప్రత్తిపాటికి చంద్రబాబు తెలియచేశారు. ప్రత్తిపాటి చంద్రబాబుతో మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రభుత్వంపై, మంత్రిపై ప్రజలలో తీవ్రమైన వ్యతిరేకత ఉన్నదని, వాళ్ల అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలైనా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, నియోజకవర ్గంలో అభివృద్ధి ఆనవాళ్లుకూడా కనపడటంలేదని, అలాగే నియోజకవర్గంలో అవినీతి, అరాచకం అక్రమకేసులతో టిడిపి శ్రేణులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలియచేశారు. ఇదే అంశంపై ప్రజలలో అవగాహన కల్పిస్తూ ముందుకు సాగుతామని చంద్రబాబు నాయుడుకు ప్రత్ ్తిపాటి తెలియచేశారు.


నియోజకవర్గంపై ప్రత్తిపాటితో సమీక్ష నిర్వహిస్తున్న టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు

# వాడివేడిగా రెవెన్యూ అధికారుల సమీక్షా సమావేశం

**--రెవెన్యూ అధికారి రవికుమార్‌కు షోకాజ్ నోటీసు జారీ --అధికారుల తీరుపై కమీషనర్ ఆగ్రహం**

**గుంటూరు నగరపాలక సంస్థ, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** నగరంలో వార్డు సచివాలయాల వారీగా వినియోగం ప్రకారం ఆస్తిపన్ను లేని అన్ అసెస్మెంట్, అండర్ అసెస్మెంట్ భవనాలను గుర్తించి వెంటనే పన్నులు విధించాలని నగర కమీషనర్ కీర్తి చేకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కమీషనర్ చాంబర్‌లో పన్ను వసూళ్ళు, సివి విధానంలోకి అనుసంధానం, వార్డు సచివాలయం వారీగా అసెసె ్మంట్ల మ్యాపింగ్, షాప్స్ లీజులు, రెవెన్యూ కోర్టు కేసుల పరిష్కారం తదితర అంశాలపై రెవెన్యూ ఇన్‌సె ్పక్టర్లు, రెవెన్యూ అధికారులు, డిపూ ్యటీ కమీషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో తొలుత ఏటి అగ్రహారం రోడ్డు విస్తరణలో ఇంటి పన్నులేని గృహాలను గుర్తించామని సదరు విషయంపై సంబంధిత ఆర్ఐ (ఉదయ రంగకుమార్), ఆర్ఓ (రవికుమార్)లను వివరణ అడిగి 88వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శి, ఆర్ఐ, ఆర్ఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేసి 2రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ గతంలోనే అండర్ మరియు అన్ అసెసె ్మంట్లకు పన్ను విధింపుపై గడువు కేటాయించామని, అయినా కొందరు నిర్లక్ష్యంగా ఉన్నారని, అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పన్ను వసూళ్ళపై తక్కువ శాతం వసూళ ్ళ కలిగిన ఆర్ఐ వారీగా సమీక్షించి మొండి బకాయిలు గమనించి ఆర్ఐలు, ఆర్ఓలపై ఆగ్రహం వ్యక్తంచేసి పన్ను చెల్లించగలిగే స్థితిలో ఉండి, పన్ను చెల్లించని మొదటి 10బకాయిదార్లను గుర్తించి వారికి రెవెన్యూ రికవరీ యాక్టు (ఆర్.ఆర్.యాక్టు) నోటీసులు జారీకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమీషనర్లను ఆదేశించారు. మిగిలిన వారికి మార్చి వరకు వేచి చూడకుండా ఇప్పటి నుండే రెడ్ నోటీసులు జారీ చేయాలన్నారు.
సి.వి.లోకి అనుసంధానం, అసెస్మెంట్లను వార్డు సచివాలయాకు అనుసంధానం ప్రక్రియ 10రోజుల్లో పూర్తిచేయాలని ఆదేశించారు. అనంతరం నగరపాలక సంస్థ దుకాణాల వారీగా, కాంప్లెక్స్‌ల వారీగా అద్దె బకాయిలు, ెన్యూవల్స్, కోర్టు కేసుల వివరాలను సమగ్ర సమాచారంతో అందించాలన్నారు. దుకాణాల రెన్యూవల్స్ వెంటనే పూర్తి చేయాలని, కోర్టు కేసులకు కౌంటర్లు ఫైల్ చేయాలన్నారు. సమావేశంలో అడిషనల్ కమీషనర్(ఇన్‌చార్జ్) బి.శ్రీనివాసరావు, డిప్యూటీ కమీషనర్ టి.వెంకట కృష్ణయ్య, ఆర్ఓలు ప్రసాద్, బాలాజీ బాష, రవికుమార్, పోలేశ్వరరావు, ఆర్ఐలు పాల్గొన్నారు.



# భార్య చనిపోయిందని రెండో పెళ్లి చేసుకున్న భర్త అరెస్ట్

**- వివరాలు వెల్లడించిన ఏఎస్పీ సుప్రజ**

**గుంటూరు క్రైం, అక్టోబరు 13, ప్రభాతవార్తః** భార్య బతికుండగానే చనిపోయిందని చెప్పి మరొక మహిళలను వివాహం చేసుకున్న యక్కటి బాజీ నారాయణ అనే యువకున్నిగురువారం నగరంపాలెం దిశ పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ వివరాలను ఏఎస్పీ సుప్రజ దిశ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. పొన్నూరు మండలం కట్టెంపూడికి చెందిన బాజీనారాయణకు చేబ్రోలుకు చెందిన గూడపాటి నాగతేజశ్రీ తో ఈ ఏడాది మే 20న వివాహం జరిగింది. ఆ సమయంలో ఆమె తరపున రూ.50లక్షల నగదుతో పాటుగా 23 తులాల బంగారంను కుటుంబ సభ్యులు కట్నం కింద అతనికి అప్పచెప్పారు. అనంతరం భార్యను తన తల్లి వద్ద వదిలిపెట్టి అమెరికా వెళ్లాడు. ఈ నేపథ్యంలో నాగతేజశ్రీని అత్తతో పాటుగా కుటుంబ సభ్యులు పలు రకాలుగా వేధించసాగారు. మా అబ్బాయికి రూ.కోటిన్నర కట్నం ఇచ్చేవాళ్లు ఉన్నారు. నీవు తెచ్చిన డబ్బులు ఖర్చులకు కూడా చాల్లేదు అంటూ వేధింపులకు గురిచేస్తూఉండేవాళ్లు. అమెరికా వెళ్లిన బాజీనారాయణ అక్కడ గాయత్రి మెహతా అనే యువతికి కోటిన్నర జీతం అని తెలిసి వివాహం చేసుకున్నాడు. అనంతరం అతను ఇటీవల అమెరికా నుంచి స్వగ్రామం వచ్చాడు. తన తల్లి అన్న మాటలను ఆమె భర్తకు చెప్పుకొని కన్నీటి పర్యంతమైనది. అతను కూడా ఏమి మాట్లాడకుండా మిన్నకుండా ఉండేవాడు. భర్త వాలకంపై అనుమానం రావడంతో ఆమె అతని మెయిల్ అడ్రస్ చెక్ చేసింది. దానిలో 'మై వైఫ్ ఈజ్ డెత్ డ్యూటూ యాక్సిడెంట్ సి ఎల్ అండ్ వర్క్ ఫ్రం హోం' అని వేరే మహిళకు మెయిల్ చేసినట్లుగా గుర్తించి అతన్ని నిలదీసింది. అతను వెంటనే మెయిల్‌ను డిలైట్ చేశాడు. ఆగ్రహంతో నేను చెప్పినట్లు వినకపోతే న్యూడ్ ఫోటోలు, వీడియోలు షోషల్ మీడియాలో పెడతానంటూ బెదిరించాడు. నేను అమెరికా వెళితే నన్ను ఎవరూ ఏమి చేయలేరు...అంటూ బెదిరింపులకు దిగాడు. తనకు జరిగిన అన్యాయంపై బాధితురాలు దిశ పోలీసులకు ఫిర్యాదు చేసింది. రెండవ వివాహంకు సంబంధించిన పోటోలను కూడా ఫిర్యాదుకు జత చేసింది. అతను ఇతర దేశాలకు వెళ్ళకుండా ఇమ్మిగ్రేషన్ అధికారులకు లేఖ వ్రాస్తాం. కేసుకు సంబంధించి మరొక 10 మందిని విచారిస్తున్నట్లు ఏఎస్పీ చెప్పారు. జిల్లా ఎస్పీ అరిఫ్ హాఫీజ్ ఆదేశాల మేరకు ఏఎస్పీ సుప్రజ పర్యవేక్షణలో దిశా పోలీస్ స్టేషన్ ఇంఛార్జి డీఎస్పీ ప్రశాంతి ఆదేశాల మేరకు సీఐ ఆర్.సురేష్‌బాబు అతన్ని అరెస్ట్ చేశారు.



# టిడిపి రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ నరేంద్ర జిజిహెచ్‌కు తరలింపు

**గుంటూరు లీగల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** గన్నవరం ఎయిర్‌పోర్టులో బంగారం స్మగ్లింగ్ జరిగిందన్న అంశంపై సోషల్ మీడియాలో వచ్చిన పోస్టుపై సిఐడి పోలీసులు 3వ నిందితుడిగా నమోదుచేసి బుధవారం రాత్రి అరెస్టుచేసిన తెలుగుదేశంపార్టీ రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ దారపనేని నరేంద్రను గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించాలని గుంటూరు 6వ మున్సిఫ్ మెజిస్ట్రేట్, సిఐడి కేసులు విచారించే ప్రత్యేక న్యాయసా ్ధనం న్యాయాధికారి కొల్లి శృతవింద గురువారం రాత్రి ఆదేశించారు. నరేంద్ర ప్రభుత్వ వ్యతిరేకమైన పోస్టులు చేశారంటూ జర్నలిస్టు అంకబాబు ఒకటవ నిందితుడిగా ఉన్న ఈ కేసులో నరేంద్రను ఎఫ్ఐఆర్‌లో 3వ నిందితుడిగా చేర్చి పోలీసులు అరెస్టు చూపించారు. ఈ నేపధ్యంలో గురువారం సాయంత్రం 6గంటల ప్రాంతల్లో మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచేందుకు కోర్టుకు తీసుకురాగా అప్పటికే ఆమె ఇంటికి వెళ్ళిపోవడంతో మెజిస్ట్రేట్ ఇంటిలో నరేంద్రను హాజరు పరిచారు. మేజిస్ట్రేట్‌కు నరేంద్ర తన వాగ్మూలంలో సిఐడి పోలీసులు తనను తీవ్రంగా హింసించారని దుస్తులు తొలగించి కాళ్ళు చాపించి మర్మాయవాలపై వికృత చర్యలు చేపట్టారని కాసేపటికి నడిపించి ఆయింట్‌మెంట్ రాశారని గోడకుర్చీ, గుంజీళ్ళు తీయించారని వాగూ ్మలం ఇచ్చారు. రా త్రి 11.30గంటల నుంచి ఉదయం 5గంటల వరకు తనను చిత్రహింసలకు గురిచేశారని మెజిస్ట్రేట్‌కు వివరించారు. అనంతరం ఈ కేసులో సిఐడి పోలీసుల తరపున వాదనలు వినిపించేందుకు హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లు ప్రయత్నిస్తుండగా డిఫెన్స్ న్యాయవాదులు వ్యతిరేకించారు. గుంటూరు కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాత్రమే వాదనలు వినిపించాలని పిపికి హైకోర్టు న్యాయవాదులు సహకరించవచ్చని న్యాయమూర్తి పేర్కొనడంతో ఆ వివాదం సద్దుమణిగింది. అనంతరం నరేంద్ర తరపున డిఫెన్స్ న్యాయవాదులు దొడ్డాల కోటేశ్వరరావు, హైకోర్టు న్యాయవాదులు ఎం లక్ష్మీనారాయణ, కె.కృష్ణారెడ్డి, చుక్కపల్లి రమేష్, సరిపూడి నాగేశ్వరరావు, ఎస్.ఆర్.రాజీవ్ ఆనంద్, మాగులూరి హరిబాబు, కట్టా కాళిదాసు, కొప్పాకుల నారాయణ తదితరులు నరేంద్ర తరుపున వాదనలు వినిపించారు. అరెస్టుల విషయంలో సిఐడి పోలీసులు ఉన్నతస్థాయి కోర్టుల మార్గదర్శకాలను పట్టించుకోవడం లేదని ఎఫ్ఐఆర్‌లో తొలుత పేరు లేకపోయినప్పటికినీ తర్వాత అదనంగా నమోదు అన్యాయంగా చేశారని వాదించారు. చిత్రహింసలకు గురిచేసేందుకు ఇటువంటి కేసులు పెడుతున్నారని అన్ని సెక్షన్లలో కూడా బెయిల్ ఇచే ్చ అవకాశం ఉన్నప్పటికి హింసే లక్ష ్యంగా సిఐడి పోలీసులు పెట్టుకున్నారని న్యాయవాదులు వాదించారు. వాదనలు అనంతరం నరే ం్ద్రకు కలిగిన గాయాలపై గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందించి నివేదిక తెప్పించాలని న్యాయాధికారి శృతవింద ఆదేశించారు...


నరేంద్రను జిజిహెచ్‌కు తరలిస్తున్న సిఐడి పోలీసులు

# సజ్జలతో కిలారి మాటా మంతి

**పొన్నూరు, అక్టోబరు 13,ప్రభాతవార్త:** పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల పొన్నూరు నియోజకవర్గంలో జరిగిన పలు సంఘటనలపై సజ్జలతో మాట్లాడారు. నియోజకవర్గంలో పార్టీ



సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, నాయకులు

భవిష్యత్తు కార్యాచరణ గురించి ముచ్చటించారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ పార్టీకి ఎవరు వ్యతిరేకంగా వ్యవహరించినా కఠిన చర్యలు తీసుకొంటామని చెప్పారు. రావి వెంకటరమణపై పార్టీ సరైన నిర్ణయం తీసుకొన్నందుకు దన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, మైనార్టీ నాయకుడు షేక్ సైఫుల్లా, కాపు యువనాయకుడు ఆకుల రామమోహన్, అంజుమన్ కమిటి ఛైర్మన్ షేక్ మహమ్మద్(మాము), దండమూడి సర్పంచి భవనం వంశీరెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ లంకపోతు పిచ్చిరెడ్డి, పలువురు నాయకులున్నారు.

# స్వర్ణపురి నుంచి అరుణాచలంకు బస్సు సర్వీసు

## - డిపో మేనేజర్ తోట శ్రీనివాస్

**పొన్నూరు, అక్టోబరు 13,ప్రభాతవార్త:** ప్రయాణీకుల సౌకర్యార్థం గిరి ప్రదక్షిణను పురస్కరించుకొనిపొనూ ్నరు నుంచి అరుణాచలంకు బస్సు సర్వీసును నడుపుతున్నట్లు డిపో మేనేజర్ తోట శ్రీనివాస్ తెలిపారు. స్థానిక డిపో కార్యాలయంలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరి ప్రదక్షణను పురస్కరించుకొ నవంబరు 6వ తేదీన అరుణాచలానికి సర్వీసును నడుపుతామని చెప్పారు. మార్గమధ్యలో కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ పుణ్యక్షేత్రాలను సందర్శించే విధంగా సర్వీసును నడుపుతామన్నారు. ప్రయాణం చేయాలనుకొనేవారు ముందుగా రిజర్వేషన్ చేయించుకోవాలన్నారు. ఒక్కొక్కరికి టికెట్ ధర రూ.2900లుగా నిర్ణయించినట్లు చెప్పారు. గిరి ప్రదక్షణకు వెళ్ళేవారు సమాచారం నిమిత్తం డిపో కంట్రోలర్ పాయింట్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చున్నారు. ఫోన్ నెం:08643-244441 సంప్రదించాలన్నారు. గుంటూరు పల్నాడు(హైదరాబాదు)రైలుకు లింక్ సర్వీస్‌గా నడుపుతున్న బస్సును ప్రయాణీకులు కోరిన మీదట నిడుబ్రోలు కల్పనా బిల్డింగ్ వరకు పొడిగించినట్లు చెప్పారు. ఈ బస్సు ఉదయం 3.45గంటలకు నిడుబ్రోలు నుండి బయలుదేరుతుందన్నారు. గుంటూరు రైల్వే స్టేషన్‌కు 5గంటలకు చేరుతుందని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# సచివాలయ సిబ్బంది యూనిఫాం ధరించాలి

**పొన్నూరు, అక్టోబరు 13,ప్రభాతవార్త:** సచివాలయ సిబ్బంది తప్పని సరిగా ప్రభుత్వం అందజేసిన యూనిఫాం ధరించాలని ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ ఆదేశించారు. మండల పరిధిలోని కొండముది సచివాలయాన్ని గురువారం ఎంపిడిఓ సందర్శించి సచివాలయం ద్వారా అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకొన్నారు. సేవలు అందించడంలో అలసత్వం వహిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. సచివాలయానికి వచ్చే ప్రతి అర్జీకి జవాబుదారీగా ఉండాలన్నారు. గ్రామంలో పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు. పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండాచూడాలన్నారు.



# నాణ్యమైన ఆహారాన్ని వడ్డించాలి

**పొన్నూరు, అక్టోబరు 13,ప్రభాతవార్త:** విద్యార్థులకు రుచి,శుచి, నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు మధ్యాహ్నభోజన నిర్వాహకులు శ్రద్ధ చూపాలని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ ఆదేశించారు. మండల పరిధిలోని నండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఆయన సందర్శించి పాఠశాలలో విద్యార్థుల హాజరును పరిశీలించారు. పాఠశాలలో రికార్డులు పరిశీలించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేందుకు ఉపాధ్యాయులు శ్రద్ధ కనపరచాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం వండి వడ్డించాలన్నారు. విద్యార్థులకు శుద్ధి చేసిన నీటిని అందించాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు బి.ఉదయభాస్కరరావు విద్యార్థులకు అందిస్తున్న వసతులు, పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బోధిస్తున్న విధానాన్ని తదితర వివరాలను అందజేశారు. ఎంఈఓ వెంట సీఆర్పీ దేవరపల్లి దాసు ఉన్నారు.



# సమస్యలపై పోరాటం సిఐటియుకే సాధ్యం

**పొన్నూరు, అక్టోబరు 13,ప్రభాతవార్త:** అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న సంఘం సిఐటియు అని జిల్లా అధ్యక్షుడు దండా లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పొన్నూరు ప్రాజెక్టు



కమిటి సమావేశంలో గురువారం జరిగింది. ఈ సమావేశంలో సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు వై.నేతాజీ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తున్న అంగన్‌వాడీ వర్కర్స్‌ను ప్రభుత్వాలు నిర్బంధాలతో ఉద్యమాలను అణచివేస్తుందన్నారు. ఇది సరైన విధానం కాదన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు వచ్చే నెల 25,26,27తేదీలలో గుంటూరులో జరుగుతాయన్నారు. మహాసభల విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా ఎంవి సుకన్య, శశికళ, గౌరవాధ్యక్షులుగా ఎన్.రమేష్‌బాబు, కార్యవర్గ సభ్యులుగా పి.విజయలక్ష్మి, అనూరాధ, వి.నాగమణి, కృష్ణవేణి, మాధవి, కృష్ణకుమారి, సుజాతలు ఎన్నుకొన్నారు.

# భవిష్యత్ ప్రకృతి వ్యవసాయానిదే

## - సంబోధిని సంస్థ ప్రతినిధి కృష్ణమూర్తి

**పొన్నూరు, అక్టోబరు 13,ప్రభాతవార్త:**

రానున్న రోజుల్లో వ్యవసాయ రంగంలో అనేక మార్పులు రాబోతున్నాయని, తద్వారా ప్రకృతి వ్యవసాయానిదే భవిష్యత్ అని ఢీల్లీకి చెందిన సంబోధిని సంస్థ ప్రతినిధి ఆర్.కృష్ణమూర్తి అన్నారు. చుండూరు మండల పరిధిలోని మోదుకూరు గ్రామంలో గురువారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటల్లో అధిక పోషక విలువలు కలిగిన పదార్థాలుంటాయన్నారు. రసాయనాలు లేకుండా పండించిన పంటల ద్వారా మనుష్యుల జవసత్వాలు పెరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆరోగ్యవంతమైన జీవనం సాగించేందుకు రానున్న రోజుల్లో ప్రకృతి వ్యవసాయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పలు ప్రయోగాల ద్వారా ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన విషయాలను వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్లు పుట్ల సువర్ణరావు,వ్యవసాయ సిబ్బంది, ఐసిఆర్పీలు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

### కుటుంబ కలహాల పరిష్కారం కొరకు

# ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటు

**బాపట్ల,ఆక్టోబర్13,ప్రభాతవార్త:** క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాల వలన కుటుంబ వ్యవస్థలో తలెత్తిన సమస్యలను రాజీపర్చుటం కొరకే ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు.స్దానిక పట్టణపోలీసుస్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌ను గురువారం ఆయన ప్రారంబించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కుటుంబంలో తలెత్తేకలహాలను నిర్మూలించెందుకే ఫ్యామలీ కౌన్సిల్‌సెంటర్ ఉపయోగ పడుతుందన్నారు.క్షణికావేశంలో కలిగేకలహాల వలన ఎంతో విలువైనజీవితం దుర్భర స్థితికి చేరుకుంటుందన్నారు.క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాల వలన కుటుంబ వ్యవస్ధ చిన్నాబిన్నం అవుతుందన్నారు.ఈ తరహా లో తలెత్తెసమస్యలను పరిష్కరించెందుకు ఈసెంటర్ పనిచేస్తుందన్నారు.కుటుంబ సభ్యులు ఇరువురు పంతాలు విడనాడి ప్రశాంత వాతావరణంలో మెలగాలన్నారు. అవేశంలో తీసుకునే నిర్ణయాలు సరైనవి కాదని తెలిపెందుకు ఫ్యామిలీ కౌన్సిలింగ్ కేంద్ర దోహదపడుతుందన్నారు.ఈసెంటర్‌లో కుటుంబ వ్యవహారాలపై నిష్ణాతులైన ఇద్దరు న్యాయ సలహాదారులు,చట్టాలపైఅవగాహన కలిగిన మాజిపోలీసు అధికారి,ఆరోగ్య సమస్యలతో తలెత్తే వివాధాలను నివృత్తి చేసెందుకు అనుభవం కలిగిన వైద్యాధికారి ప్రస్తుతం స్టేషన్‌లో విధులునిర్వహించే పోలీసు అదికారి ఫ్యామిలీ కౌన్సిల్‌సెంటర్‌లో అందుబాటులో ఉంటారన్నారు. త్వరలోనే చీరాలలో కూడా ఫ్యామిలీసెంటర్‌ను ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్,డిఎస్పీ ఎ.శ్రీనివాసరావు,టౌన్ సిఐ కృష్ణయ్య,బాపట్ల స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ ఏ.శ్రీనివాస్,ఏరియా వైద్యశాల వైద్యాధికారి ఎ.రత్నాంజలి,న్యాయవాది అవినాష్,ఉషారాణి,రిటైర్డ్‌పోలీసు అధికారి సిహెచ్ శ్రీనివాసరావు,సిబ్బ ంది,తదితరులు పాల్గొన్నారు.



ఫ్యామిలీ కౌన్సిలింగ్ హాల్‌నుప్రారంబిస్తున్నజిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్

# మాజీ డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి త్వరగా కోలుకోవాలి

**పిట్టలవానిపాలెం, ఆక్టోబర్13,ప్రభాతవార్త:** మాజిడిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి త్వరగా కోలుకోవాలి ఏపి రహదారులు అభివృద్ధి కార్పోరేషన్ డైరెక్టర్ అహ్మద్ హుస్సేన్ అన్నారు.మండల పరిదిలోని చందోలు బండ్లమ్మ దేవాలయంలో మాజి డిప్యూటీస్పీకర్ కోనా రగుపతి అరోగ్యం మెరుగుపడాలని గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ బాపట్లజిల్లా రధసారధి,నిరంతరం బాపట్ల నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న శాసనసభ్యులు కోనా రఘుపతి త్వరగా కోలుకోని బాపట్ల ప్రజలకు అందుబాటులో ఉండాలని దేవుడిని కోరుకున్నామన్నారు. ఈకార్యక్రమంలో పివి పాలెం మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు చేబ్రోలు కృపానందం, బండ్లమ్మ దేవాలయం చైర్మన్ ప్రభాకరరెడ్డి,నాయకులు మునీర్,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల్లో పాఠకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

**బాపట్ల,ఆక్టోబర్31,ప్రభాతవార్త:** గ్రంధాలయాల్లో పాఠకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా కృషి చేయాలని రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ మందపాటి శేషగిరిరావు తెలిపారు.స్థానిక బాపట్ల పట్టణ గ్రంధాలయాన్ని గురువారం రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ మందపాటి శేషగిరిరావు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంధాలయ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలకు వెళ్ళి అక్కడ ఉన్న అకడమిక్‌లైబ్రేరిని పరిశీలించారు.గ్రంధాలయంలోని సాంకేతికపరిజా క్షనం,సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు.బాపట్ల మున్సిపల్ కమీషనర్ బానుప్రతాప్‌ను కలిసి లైబ్రెరిసెస్ గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రందాలయసంస్ద చైర్మన్ బత్తుల దేవానంద్,జిల్లా గ్రందాలయ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి,గ్రంధాలయాధికారి శివాజిగణేషన్,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# స్పందన అర్జీలను విచారించి పరిష్కరించాలి

**నిజాంపట్నం, అక్టోబరు 13, ప్రభాతవార్త:** స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను వేగవంతంగా విచారించి సమస్యలను పరిష్కరించాలని రేపల్లె ఆర్‌డిఓ జగన్నాథం పార్థసారధి అన్నారు. గురువారం మండలంలోని బావాజీపాలెం సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన అర్జీల సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే వేటు తప్పదని ఆయన క్రిందిస్థాయి అధికారులను, సిబ్బందిని హెచ్చరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సచివాలయంలోని సిబ్బంది సేవలు అందించాలన్నారు. క్రిందిస్థాయి సిబ్బంది పనితీరును అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న సచివాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు వేగవంతం చేసి నిర్మాణం పూర్తి చేయాలన్నారు. అనంతరం నిజాంపట్నం తహశీల్దార్ కార్యాలయంలో వివిధశాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. సిబ్బంది పనితీరు, రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం శిరీష, ఎంపిడిఓ నాగలక్ష్మి, డిటి సయ్యద్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.



బావాజీపాలెం సచివాలయంలో రికార్డులను తనిఖీ చేస్తున్న రేపల్లె ఆర్‌డిఓ జగన్నాథం పార్థసారధి

# మెనూ సక్రమంగా పిల్లలకు అందించాలి

**కొల్లూరు, అక్టోబరు 13, ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కేంద్రాలలోని పిల్లలకు, బాలింతలకు, గర్భిణీలకు మెనూ రుచికరంగా తయారు చేసి పుష్కలంగా అందించాలని ఎపిఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్, మండల ప్రత్యేక అధికారి బివి రమణ అన్నారు. గురువారం మండల ప్రత్యేక అధికారి రమణ కొల్లూరులోని సచివాలయం 2,3లను పరిశీలించారు. జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, గౌడపాలెం 5 అంగన్‌వాడీ కేంద్రాల్లోని మెనూలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు ప్రభుత్వం నిర్ధేశించిన విధంగా మెనూ తయారు చేసి అందించాలన్నారు. స్థానిక గౌడపాలెంలోని అంగన్‌వాడీ కేంద్రంలోని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలల్లోని పిల్లలకు ప్రభుత్వం పంపిణీ చేసిన టేబుల్‌ను కార్యకర్తలకు అందించారు. పాఠశాలఅంగన్‌వాడీ కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సత్యనారాయణరావు, పంచాయితీ కార్యదర్శి బి మల్లికార్జున, కొల్లూరు ఐసిడిఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# పార్టీ అధిష్ఠానమే సుప్రీం

## - ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు

**పొన్నూరు, అక్టోబరు 13,ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ గల పార్టీ అని ఎవరైనా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వేటు తప్పదని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణను సస్పెండ్ చేయడం ద్వారా రుజువైందని వైకాపా నాయకుడు, రాష్ట్ర ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో వైకాపా జెండా ఎగురవేసిన నాటి నుంచి రావి వెంకటరమణ, ఆయన వర్గం ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యపై ఎన్ని అవాకులు, చవాకులు పేలినా శాంతికాముకుడిగా ఉండి భరించారన్నారు. అయితే ఎమ్మెల్యే రోశయ్య మౌనాన్ని,



సమావేశంలో మాట్లాడుతున్న వైకాపా నాయకులు

సహనాన్ని పరీక్షించే విధంగా రావి వర్గం ఇబ్బంది పెట్టిందన్నారు. పార్టీ అధిష్ఠానం రావి వర్గం చేస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలపై విచారణ చేపట్టి చివరికి రావిని సస్పెండ్ చేసిందన్నారు. ఇప్పటికైనా ఆయన వర్గంలోని నాయకులు పార్టీకి పనిచేసే విధంగా ఆలోచన చేసి కలిసి పనిచేసేందుకు ముందుకు రావాలన్నారు. ఎవరైనా పార్టీకి వ్యతిరేకంగా పాల్పడితే వేటు తప్పదని హెచ్చరించారు. మాజీ కౌన్సిల్ మూకిరి అనీల్‌కుమారి మాట్లాడుతూ అధిష్ఠానమే సుప్రీం అని, అధిష్ఠానం ఎవరికి టిక్కెట్ ఇస్తే వారిని గెలిపించుకునేందుకు కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉండాలన్నారు. రావి వెంకటరమణను సమన్వయకర్తగా నియమించినప్పుడు పార్టీ ఆదేశాల మేరకు ఆయన నేతృత్వంలో పనిచేశామన్నారు. ఆ తర్వాత పార్టీ కిలారి వెంకటరోశయ్యతో పనిచేయమన్నంది, కాబట్టి ప్రస్తుతం ఆయనతో పనిచేస్తున్నామన్నారు. ఇప్పటికైనా పార్టీకి దూరంగా వున్న నాయకులు ఎప్పుడు వచ్చినా పొన్నూరులో పార్టీ ద్వారాలు తెరచే ఉంటాయన్నారు. పార్టీ ఆఫీసులో కలవడం ఇష్టంలేకపోతే ఎమ్మెల్యే రోశయ్య ఇంటికి వెళ్ళి కలిసినా కలిసి పనిచేసే అవకాశం ఉంటుందన్నారు. దండమూడి సర్పంచి, పార్టీ యూత్ నాయకుడు భవనం వంశీ మాట్లాడుతూ పార్టీ 2019లో అభ్యర్థిగా కిలారి వెంకటరోశయ్యను ప్రకటించిందని, ఆయన్ను గెలిపించుకోవడం జరిగిందన్నారు. ఇక్కడ వ్యక్తులు ముఖ్యం కాదని, పార్టీయే ప్రధానమైనదని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. రావి వెంకటరమణ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడాన్ని గుర్తించిన పార్టీ అనేక పర్యాయాలు రావికి షోకాజ్ నోటీసులు కూడా ఇచ్చిందన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కూడా రావిని ఏంటన్నా పొన్నూరులో లొల్లిచేస్తున్నావ్ అని ప్రశ్నించినప్పటికీ రావిలో ఎలాంటి మార్పు రాకపోవడం, రానున ్న ఎన్నికల్లో టిక్కెట్ నాకేనని చెప్పడం వంటి మాటలతో నియోజకవర్గంలో పార్టీని రెండుగా చీలిపోయేవిధంగా చేశారన్నారు. పార్టీ ఎవరిని అభ్యర్థిగా ప్రకటిస్తే వారికే నాయకులు, కార్యకర్తలు అంతా మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి ఆకుల వెంకటేశ్వరరావు, ముస్లీం మైనార్టీ యూత్‌నాయకుడు షేక్ సైఫుల్లా, నూతలపాటి మనోహరప్రసాద్, కొల్లేరు శ్రీనివాసరావు, అంబటి వెంకటేశ్వరరావు, అమిరినేని సాంబశివరావు, యందేటి వెంకటసుబ్బయ్య, ములకుదుటి రఘురాం విద్యాసాగర్, గోపిశెట్టి వాసు, గోపిశెట్టి నాగేశ్వరరావు, మోపర్తి ప్రమీల,షేక్ షర్మిల పాల్గొన్నారు.

# ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలి

## - మండల పరిషత్ అధ్యక్షురాలు పద్మలీల

**పొన్నూరు, అక్టోబరు 13,ప్రభాతవార్త:** ప్రతి రైతు పంట నమోదు, ఈకెవైసి చేయించుకోవాలని మండల పరిషత్ అధ్యక్షురాలు భవనం పద్మలీల కోరారు. మండల పరిధిలోని పెదపాలెం, కొండముది గ్రామాల్లో ఆమె వ్యవసాయాధికారులతో కలిసి పర్యటించి రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఈకెవైసి చేయించుకొనేందుకు శుక్రవారంతో ఆఖరు అని ప్రతి రైతు తప్పని సరిగా పంట నమోదు చేయించుకోవాలన్నారు. పంట నమోదు చేయించుకోవడం ద్వారా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు నష్టపరిహారం పొందడం సులభమవుతుందన్నారు. వ్యవసాయ అసిస్టెంట్లు, విఆర్వోలు సమన్వయంతో పనిచేసి రైతుల్లో అవగాహన కల్పించి పంట నమోదు, ఈకెవైసి పూర్తి చేయాలన్నారు. సచివాలయాలద్వారా అందించే సేవలను పారదర్శకంగా ఉండే విధంగా సిబ్బంది చూడాలన్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన ప్రకారం ప్రతి రోజు సాయంత్రం 3గంటల నుంచి 5గంటల వరకు స్పందన కార్యక్రమం నిర్వహించాలన్నారు. సచివాలయాలకు వచ్చే అర్జీలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ సిహెచ్ తిరుమలాదేవి, ఎంపిడిఓ మారుతీ శేషమాంబ, మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.



రైతు భరోసా కేంద్రంలో మాట్లాడుతున్న ఎంపిపి భవనం పద్మలీల తదితర అధికారులు

# రావిపై సస్పెన్షన్ వేటు

**పొన్నూరు, అక్టోబరు 13,ప్రభాతవార్త:**

మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పొన్నూరు నియోజకవర్గ మాజీ సమన్వయకర్త రావి వెంకటరమణపై ఆ పార్టీ అదిష్ఠానం సస్పెన్షన్ వేటు వేసింది. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం రాత్రి సుమారు 9గంటల ప్రాంతంలో ప్రకటించింది. రావి వెంకటరమణ పొన్నూరు నియోజకవర్గంలో గత కొంత కాలం నుంచి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు అధిష్ఠానానికి ఫిర్యాదులు అందినట్లు తెలిసింది. దీంతో నియోజకవర్గంలో పార్టీ కిలారి, రావి వర్గాలుగా విడిపోయి స్థానికులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం పార్టీ పెద్దల దృష్టికి వెళ్ళింది. ఇక పార్టీకి చికిత్స చేయకపోతే మరింత నష్టపోయే ప్రమాదముందనే ఉద్దేశంతో పార్టీ క్రమశిక్షణా కమిటి రావి పార్టీకి చేస్తున్న వ్యతిరేక కార్యకలాపాలపై రహస్య విచారణ వివిధ స్థాయిల్లో చేపట్టింది. చివరికి రావి వెంకటరమణ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు నిర్ధారణ కావడంతో పార్టీ అధినేత జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు రావి వెంకటరమణను పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ సస్పెండ్‌తో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరు గీత దాటినా చర్యలు తప్పవనే సంకేతాలను ఇచ్చినట్లయింది.

# డ్రోన్ సర్వేతో రైతుల భూముల వివరాలు తెలుసుకోవచ్చు

**కొల్లివర, అక్టోబరు 13 ప్రభాతవార్త:** డ్రోన్ ద్వారా సర్వే చేయటం వలన రైతులకు సంభందించిన భూముల వివరాలు తెలుసుకునే అవకాశం ఉందని తహశీల్దార్ నాంచారయ్య పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని వల్లభాపురంలో జగనన్న శాశ్వత భూ హక్కు భూరక్షణ పధకంలో భాగంగా డ్రోన్ ద్వారా భూముల రీసర్వే ప్రక్రియను రెవిన్యూ అధికారులు ప్రారంభించారు.ఈ సందర్భంగా నాంచారయ్య మాట్లాడుతూ ఈ నెలాఖరు లోపు మండలంలోని అన్ని గ్రామాల్లో డ్రోన్ ద్వారా చేసే రీసర్వే ప్రక్రియ పూర్తికానున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో సర్పంచ్ వల్లభాపురం నిర్మల,ఎంపిడిఓ శ్రీనివాసులు,డిప్యూటి తహశీల్ధార్ బాలకృష్ణారెడ్డి,సర్వేయర్ కట్టా వరప్రసాద్,ఉప సర్పంచ్ అవుతు పోతిరెడ్డి,మాజీ సర్పంచ్ లంకిరెడ్డి అప్పిరెడ్డి,వైసీపీ నేత ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి,మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి,మాజీ మండల ఉపాధ్యక్షుడు కళ్ళం వెంకటప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



డ్రోన్ ద్వారా భూముల రీసర్వే ప్రక్రియను ప్రారంభిస్తున్న రెవిన్యూ అధికారులు

# స్కూల్ అసిస్టెంట్ తెలుగుహిందీ ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్

**గుంటూరు విద్య, అక్టోబర్ 13, ప్రభాతవార్త :**

అక్టోబర్ 14 ఉదయం 12గంటలకు గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో స్కూల్ అసిస్టెంట్ (తెలుగు),మధా ్యహ్నం 2గంటలకు స్కూల్ అసిస్టెంట్ (హిందీ) ఉపాధ్యాయుల పదోన్నతుల కౌన్సిలింగ్ జరుగునని గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి,పి.శైలజ తెలియజేశారు.అర్హుల జాబితాను deognt.blogspot.inలో పొందుపర్చటమైందని దీనిపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్న యెడల అక్టోబర్ 14 ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు తెలియజేయాల్సిందిగా జిల్లా విద్యాశాఖాధికారి తెలియజేశారు.కావున ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన పదోన్నతికి అర్హతగల సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులు మరియు ల్యాంగ్వేజ్ పండిట్స్ తమ సర్వీసు రిజిస్టర్‌తో హాజరు కావాల్సిందిగా పి.శైలజ తెలిపారు.

# తెదేపా కేంద్ర కార్యాలయ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర అరెస్ట్ అప్రజాస్వామికం



మాట్లాడుతున్న మద్దిరాల గంగాధర్

**పెదకూరపాడు, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర అక్రమ అరెస్ట్‌ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ ఖండించారు. వైకాపా ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేక ప్రభుత్వం ప్రతిపక్ష నేతలపై కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. టిడిపి నేతలు టార్గెట్ చేసి అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గపు చర్య అని గంగాధర్ అన్నారు. చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్న పోలీసులు తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. కోర్టు ఎన్నిసార్లు చీవాట్లు పెట్టినా సిఐడి పోలీసుల తీరు మారడం లేదన్నారు. ఇదే కేసులో సీనియర్ జర్నలిస్ట్ అంకబాబు అరెస్టును కోర్టు తప్పుపట్టిన విషయాన్ని మరచి మళ్ళీ అరెస్ట్ చేయడం ఏమిటని గంగాధర్ ప్రశ్నించారు. నోటీసులు ఇవ్వకుండా రాత్రి పూట చేస్తున్న అరెస్టులు కోర్టులో నిలబడవన్నారు. దీనికి అధికారులు తగిన మూల్యం చెల్లించక తప్పదని గంగాధర్ హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇలాంటి చర్యలను మానుకోవాలన్నారు. నరేంద్రను తక్షణమే విడుదల చేయాలని మద్దిరాల గంగాధర్ డిమాండ్ చేశారు. నరేంద్ర కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందన్నారు.

# సిపిఐ జాతీయ మహాసభలను విజయవంతం చేయండి

**పెదకూరపాడు, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** సిపిఐ జాతీయ మహాసభలు విజయాన్ని కాంక్షిస్తూ ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో జిజిబూ ప్రచారం విజయవాడలో ఈ నెల 14 నుంచి 18వ తేదీ వరకు జరగనున్న సిపిఐ 24వ జాతీయ మహాసభల విజయవంతాన్ని కాంక్షిస్తూ గురువారం పల్నాడు జిల్లా ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో పెదకూరపాడు నియోజకవర్గంలో కరపత్రాలు పంచుతూ విప్లవ గేయాలు పాడుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ప్రజా నాట్యమండలి ప్రధాన కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ, పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావులు మాట్లాడుతూ మహాసభల ప్రధాన లక్ష్యం బిజెపి ఓడించి దేశంలో లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే ప్రధాన అజెండా అన్నారు. దేశాన్ని కాపాడుకోవడానికి మోడీని ఓడించాలని పిలుపునిచ్చారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ 47 ఏళ్ళ తర్వాత సిపిఐ జాతీయ మహాసభలకు మన రాష్ట్రం ఆతిధ్యం ఇస్తుందని తెలిపారు. 1961–75 లో మహాసభలు నిర్వహించిన చరిత్ర విజయవాడ గడ్డకు ఉందన్నారు. ఈ మహాసభలకు వివిధ రాష్ట్రాలు, ఇతర దేశాల నుంచి ప్రతినిధులు హాజరౌతారన్నారు. వేలాది మంది సిపిఐ కార్యకర్తలు, నాయకులు, సానుభూతిపరులు, ప్రజా సంఘాలు, కార్మికులు 14వతేదీన జరగనున్న ర్యాలీ, బహిరంగ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి నాయకులు బొంత నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, సిపిఐ సీనియర్ నాయకులు సి. హెచ్. పానయ్య, దొడ్డా రాజు, ఎస్. కె. షరీఫ్, బాజి, ముసలయ్య, పరగటి రాజు, కె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

# కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణానికి స్థల పరిశీలన



**అచ్చంపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** కృష్ణానదిపై నూతనంగా నిర్మించబోయే బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి నివేదికను త్వరలోనే ప్రభుత్వానికి అందజేస్తామని ఆర్. వి. అసోసియేట్స్ ప్రాజెక్ట్ హెడ్ శ్రీనివాసరావు తెలిపారు. అచ్చంపేట మండలం మాదిపాడు నుండి ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం ముక్త్యాలను కలుపుతూ కృష్ణానదిపై నూతనంగా బ్రిడ్జిని నిర్మించనున్నారు. పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు కృషితో ఈ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన నివేదికను తయారు చేశామన్నారు. ప్రాజెక్ట్ హెడ్ సహాయకులు భరత్, పున్నారెడ్డి, ఆర్అండ్‌బి ఇఇ, ఎస్. ఇ. రాజానాయక్, డి. ఇ. పున్నారావులు గురువారం బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు. బ్రిడ్జిని పరిశీలించిన వారిలో అచ్చంపేట వైస్ ఎంపిపి గంగసాని నరసింహారెడ్డి (బాబు), మాదిపాడు సర్పంచ్ మాదా ఈశ్వరమ్మ వెంకట్రావు, ఎంపిటిసి భూక్యా స్వర్ణమ్మ రమేష్ నాయక్, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

# తిరుపతిస్వామికి నివాళులర్పించిన ఎమ్మెల్యే సతీమణి వసంతకుమారి

**అచ్చంపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** మండలంలోని నిండుజర్ల గ్రామానికి చెందిన వైకాపా నాయకులు కుందూరు తిరుపతిస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. గురువారం ఆయన పెద్దకర్మ కార్యక్రమంలో పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సతీమణి వసంతకుమారి పాల్గొని తిరుపతిస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తిరుపతిస్వామి మృతి పట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో విపత్తుల నివారణ అవగాహన




**నరసరావుపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ఎల్. శివశంకర్ ఆదేశాల మేరకు రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో గురువారం అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫైర్ ఆఫీసర్ సుబ్బారావుతో పాటు ప్రిన్సిపాల్ ప్రసాద్, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎం. ఆర్. శేషగిరిరావు, శరత్‌బాబు, శ్రీనివాసగుప్తా, రామాంజనేయులు, వెంకటేశ్వరరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రకృతి విపత్తులు ఏ విధంగా సంభవిస్తాయి, అవి ఎన్ని రకాలుగా ఉంటాయో తెలియజేశారు. విపత్తులను ఎలా ఎదుర్కోవాలో వివరించారు. వరదలు, తుఫాన్‌లు వచ్చినప్పుడు ఏ విధంగా సంసిద్ధంగా ఉండాలో తెలిపారు. ముఖ్యంగా అగ్ని ప్రమాదాలు ఎన్ని రకాలుగా ఉంటాయి, అవి ఏ పరిస్థితులలో వస్తాయి అనే అంశాలను వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తపాళా వారోత్సవాలలో భాగంగా రక్తదానం

**నరసరావుపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** తపాళా వారోత్సవాలలో భాగంగా పట్టణంలోని విజయ బ్లడ్ బ్యాంక్ నందు తపాళా కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది గురువారం రక్తదానం చేశారు. డివిజనల్ పోస్టల్ సూపరింటెండెంట్ కె. వెంకటస్వామి ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. అదే విధంగా భావన కళాశాలలో లెటర్ రైటింగ్ కాంపిటీషన్‌ను నిర్వహించారు. సూపరింటెండెంట్ వెంకటస్వామి మాట్లాడుతూ బెన్‌టెన్ నేషనల్ క్యాంప్‌లో పాల్గొన్న వారికి ధన్యవాదాలు తెలిపారు. తపాళా శాఖలో చిన్న మొత్తాల పొదుపు ఖాతాలు, పది సంవత్సరాలలోపు బాలికలకు సుకన్య సమృద్ధి ఖాతాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ జీవిత భీమా గురించి వివరించారు. కార్యక్రమంలో తపాళాశాఖ అధికారులు రాజశేఖర్, ఫాతిమా, శివన్నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# విమెన్స్ వరల్డ్ కప్ అధికారిక ఆటోమోటివ్ భాగస్వామిగా కియా

**గుంటూరు విద్య, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** యూ–17 విమెన్ స్ వరల్డ్ కప్ ఇండియాలో రవాణా అవసరాలకు సహాయపడటానికి తమ ప్రొడక్ట్ శ్రేణిలో నుంచి 68 వాహనాలను ఫిఫాకు కియా ఇండియా సరఫరా చేసిందని, నవీ ముంబాయిలో డివై పాటిల్ స్టేడియంలో జరిగిన వెహికల్ హ్యాండ్ ఓవర్ కార్యక్రమంలో కియా కారెన్స్ 30 యూనిట్లు, కియా కార్నివాల్ 20యూనిట్లు, కియా సెల్టోస్ 18 యూనిట్లను ఫిఫా అధికారులకు అప్పగించిందని, సంస్థ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. ఫిఫాయూ–17విమెన్స్ వరల్డ్ కప్ ఇండియా 2022కోసం కియా అధికారిక ఆటోమోటివ్ భాగస్వామి అని టే–జిన్ పార్క్ ఈ సందర భంగా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# దేవాదాయశాఖామంత్రి సత్యనారాయణకు ఎమ్మెల్యే వినతిపత్రం



వినతిపత్రం అందజేస్తున్న గ్రామ పెద్దలు, ఎమ్మెల్యే గోపిరెడ్డి

**రొంపిచర్ల, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి కొట్టు సత్యనారాయణకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, విప్పర్ల రెడ్డిపాలెం గ్రామ పెద్దలు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ విప్పర్లరెడ్డిపాలెం గ్రామంలో నిర్మించ తలపెట్టిన శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరామన్నారు. సిజిఎఫ్ ద్వారా నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. గ్రామ పెద్దలతో కలిసి విజయవాడలో మంత్రి సత్యనారాయణను కలిసి ఆలయ నిర్మాణానికి సంబంధించిన వివరాలను అందించామని పేర్కొన్నారు. రొంపిచర్ల మండలంలో మండల కేంద్రమైన రొంపిచర్లతో పాటు పలు గ్రామాల్లో ఆలయాలు, గ్రామ ప్రజలకు ఉపయోగపడే కళ్యాణ మండపాలు నిర్మాణంలో ఉన్నాయన్నారు. టిటిడి, రాష్ట్ర ప్రభుత్వం, దాతల సహకారంతో వేగంగా వాటిని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన తెలిపారు. మంత్రి కొట్టు సత్యనారాయణ నిధుల కేటాయింపుకు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలియజేశారు.

# ప్రతి గ్రామంలోని గడపగడపకు ఆరోగ్య సేవలు

**రొంపిచర్ల, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** ప్రతి గ్రామంలోని గడపగడపకు ఆరోగ్య సేవలు అందించే విధంగా ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని విలేజ్ హెల్త్ క్లీనిక్‌లను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే గోపిరెడ్డి అన్నారు. మండలంలోని వీరవట్నం గ్రామంలో గురువారం ఆయన పర్యటించారు. గ్రామంలో రూ. 17.50 లక్షలతో ఏర్పాటు చేసిన విలేజ్ హెల్త్ క్లినిక్‌ను, రూ. 21 లక్షలతో ఏర్పాటు చేసిన రైతు క్లినిక్‌లను ఆయన ప్రారంభించారు. ఈ



కార్యక్రమంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

సందర్భంగా పలు కాలనీలలో ఏర్పాటు చేసిన వీధి బల్బులను ప్రారంభించి మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి రెండు వేల మంది జనాభాకు సచివాలయాన్ని ఏర్పాటు చేసి పాలనలో ప్రజలకు అవసరమైన సేవలను అందించడంలో సిఎం జగన్ విప్లవాత్మకమైన మార్పులను తెచ్చారని తెలియజేశారు. ఏఎన్ఎం, మిడ్ లెవల్ హెల్త్ వర్కర్ 24 గంటలు విలేజ్ హెల్త్ క్లీనిక్‌లలో అందుబాటులో ఉంటారని, 67 రకాల మందులను అందజేస్తారని, 20కు పైగా మెడికల్ టెస్ట్‌లు నిర్వహిస్తారని తెలిపారు. అదే విధంగా నెలలో రెండు మూడు పర్యాయాలు వైద్యులు గ్రామాన్ని సందర్శించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలియజేశారు. గ్రామంలో రూ. 3 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని, త్వరలోనే ప్రభుత్వం నుండి అనుమతులను తీసుకువస్తామని ఆయన తెలియజేశారు. దీని వలన వెయ్యి ఎకరాలకు పైగా పొలాలకు సాగునీరు అందుతుందన్నారు. ఒక వైపు సంక్షేమం, రెండవ వైపు అభివృద్ధి పథకాలను వేగంగా ప్రభుత్వం అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పిల్లి ఓబుల్‌రెడ్డి, గ్రామ, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శంకరభారతీపురం విద్యార్థుల ప్రతిభ




**నరసరావుపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** శంకరభారతీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో మెడల్స్ సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను హెచ్ఎం వరప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ ఝాన్సీ రాణి అభినందించారు. పాఠశాలకు చెందిన ఎం. మనోవిఘ్నేష్, కె. అఖిల్‌సాగర్, జి. శ్రీతేజ, అనాస్, ఎం. శివసాయిశ్రీకర్‌లు గోల్డ్‌మెడల్‌ను, సిల్వర్ మెడల్‌ను, బ్రాంజ్ మెడల్‌ను సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులు తమిళనాడులో జరిగే సౌత్‌జోన్ తైక్వాండో పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొంటారని హెచ్ఎం వరప్రసాద్ తెలియజేశారు.

# తెదేపా విస్తృతస్థాయి సమావేశం



మాట్లాడుతున్న జి. వి. ఆంజనేయులు

**నరసరావుపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** ఈ నెల 16న పల్నాడు జిల్లా టిడిపి విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షులు జి. వి. ఆంజనేయులు తెలియజేశారు. ఈ నెల 16వతేదీన కోటప్పకొండ రోడ్డులో సమావేశం జరుగుతుందన్నారు. జిల్లాలోని పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు సమావేశానికి హాజరౌతారని తెలియజేశారు. అన్ని నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలు సమావేశానికి హాజరు కావాలన్నారు. ఈ నెల 19న నరసరావుపేటలో జరిగే మినీ మహానాడుపై చర్చ జరుగుతుందన్నారు. మినీమహానాడుకు పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెంనాయుడు తదితరులు హాజరౌతున్న నేపథ్యంలో లక్షల సంఖ్యలో పార్టీ శ్రేణులను తరలించే విధంగా సమావేశంలో చర్చిస్తామని జి. వి. ఆంజనేయులు తెలియజేశారు. విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని జి. వి. ఆంజనేయులు కోరారు.

# మినీమహానాడు స్థల పరిశీలన

**నరసరావుపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన మినీమహానాడు ఏర్పాట్లను టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్ బాబు మాట్లాడుతూ పల్నాడు జిల్లా ఏర్పడిన తర్వాత పార్టీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు నిర్ణయించామన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుతో పాటు మాజీ మంత్రులు ఈ కార్యక్రమానికి హాజరౌతారని తెలిపారు. జిల్లా నలుమూలల నుండి పార్టీ శ్రేణులు వేల సంఖ్యలో హాజరౌతారని తెలిపారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సభకు హాజరయ్యే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ప్రతి గ్రామంలో మినీమహానాడుపై విస్తృత ప్రచారం జరుగుతున్నట్లు డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వేములపల్లి వెంకటనరసయ్య, పులిమి రామిరెడ్డి, కొల్లి బ్రహ్మయ్య, కొట్టా కిరణ్, వాసిరెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.



# నవరత్నాలుతో ప్రతి కుటుంబానికి మేలు

### ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



**నూజెండ్ల, అక్టోబర్13, ప్రభాతవార్త:** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుస్తున్నామని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. గడప–గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొత్త కొత్తపాలెం, పాత కొత్తపాలెం గ్రామాల్లో గురువారం పర్యటించారు. ఎమ్మెల్యే బొల్లా స్వయంగా గ్రామాల్లోని ప్రతి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధి వివరాలు తెలియజేశారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. మండల పార్టీ కన్వీనర్ నక్కానాగిరెడ్డి, సొసైటీ ఛైర్‌పర్సన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి, ములకలూరు సర్పంచ్ కంచర్ల బాబు, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ గంధం బాలిరెడ్డి, తుమ్మా వెంకటరెడ్డి, శేషయ్య, తలారి ఆంజనేయులు, సర్పంచ్ దుప్పలపూడి బిక్షాలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్‌రెడ్డి చేతులో సీఐడి కీలుబొమ్మగా మారింది

### పల్నాడు తెదేపా అధ్యక్షులు జీ.వీ



**వినుకొండ, అక్టోబర్13, ప్రభాతవార్త:** టీడీపీ రాష్ట్ర మీడియా సమన్వయకర్త దారపనేని నరేంద్రను సీఐడి పోలీసులు అరెస్ట్ చేయడాన్ని పల్నాడు జిలా ్ల తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు తీవ్రంగా ఖండించారు. అధికారబలంతో అక్రమ అరెస్ట్‌లు చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం జగన్‌రెడ్డి చేతులో సీఐడి కీలుబొమ్మగా తయారైందన్నారు. తెదేపా నేతల్ని, కార్యకర్తలను వేధించడమే వారికి డ్యూటిగా మారిందని దుయ్యబట్టారు. తప్పుడు అరెస్టులకు పాల్పడిన ప్రతి అధికారిని చట్టం ముందు నిలబెడతాం అని హెచ్చరించారు. వైకాపా నాయకుల అవినీతి, అక్రమ భూదందా, స్మగ్లింగ్ వ్యవహారాల నుంచి ప్రజల దృష్టి మళ్ళించేందుకు అక్రమ అరెస్టులకు తెరతీశారని అన్నారు. రాష్ట్రంలో వైకాపా అప్రజాస్వామిక పాలన చేస్తూ రాజ్యాంగ విలువలను కాలరాస్తుందన్నారు. వెంటనే నరేంద్రను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# రోడ్లు అధ్వానం...ప్రజలకు ఇక్కట్లు.



**నూజెండ్ల, అక్టోబర్13, ప్రభాతవార్త :** మండలంలోని పుచ్చనూతల పంచాయితీ పరిధిలోని రవ్వారం గ్రామంలోని మెయిన్ బజారు ఆర్అండ్‌బి రోడ్డు పరిస్థితి అధ్వానంగా మారింది. ఇటీవలే రోడ్ల ఆక్రమణలు తొలగించారు. సైడు కాలువలు నిర్మించకపోవడం డ్రైనేజీ వ్యవస్థ మెరుగుకు చర్యలు చేపట్టకపోవడంతో వర్షం పడినప్పుడు రోడ్లు అధ్వానంగా తయారవుతున్నాయి. ప్రజలు, వాహనాలు రాకపోకలు చేయాలంటే నరకం చూస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే మండలకేంద్రమైన నూజెండ్లలో మండల ఆఫీసుకు వెళ్లే రహదారి అధ్వానంగా ఉంది. ఆర్అండ్‌బి మెయిన్ రోడ్డుపైకి మురుగు నీరు పారుతుంది. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పారిశుద్ధ్య లోపంతో ప్రజలు సీజనల్ అంటువ్యాధులు, జ్వరాల బారిన పడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల విమర్శలు చేస్తున్నారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# వల్లభ డెయిరీ నందు రూఫ్ టాప్ సోలార్ సిస్టం ప్రారంభం


**వినుకొండ, అక్టోబర్13, ప్రభాతవార్త:** మండలంలోని వెంకుపాలెం గ్రామం వద్ద గల వల్లభ మిల్క్ ప్రొడక్ట్స్ ఫ్యాక్టరీ నందు బెంగళూరుకి చెందిన ఓఆర్ ఎనర్జీ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ రూఫ్ టాప్ సోలార్ సిస్టంను ఏర్పాటు చేసింది. వల్లభ మిల్క్ ప్రొడక్ట్స్ ఛైర్మన్, ఎమ్మెల్యే బొల్లా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో డెయిరీ డైరెక్టర్ రామినేని శ్రీనివాస్, సీఈవో సైదయ్య, ఓఆర్‌బి కంపెనీ సౌత్‌హెడ్ రామకృష్ణ, జనరల్ మేనేజర్ శివకుమార్, మార్కెటింగ్ మేనేజర్ కౌండిన్య, వినుకొండ మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ బాలిరెడ్డి, మాజీ ఎంపిపి రామతులసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులు గుర్తింపుపై శిక్షణ

**బొల్లాపల్లి, అక్టోబర్13, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన బొల్లాపల్లి మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై సమావేశం గురువారం జరిగింది. 2023–24 ఆర్థిక ఏడాదికిగాను గ్రామాల్లో కొత్త పనులు గుర్తింపు గ్రామ సభల ఆమోదం తదితర అంశాలపై శిక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి రాములు, ఎంపిడివో పార్వతి, ఏపీవో ఆంజనేయులు, జేఈ సుధాకర్, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్‌కు టీడీపీ నాయకుల వినతి

**వినుకొండ, అక్టోబర్13, ప్రభాతవార్త:** ఓటర్‌జాబితాకు ఆధార్ అనుసంధాన ప్రక్రియలో సచివాలయ వాలంటీర్ల జోక్యాన్ని అరికట్టి పారదర్శకంగా ప్రక్రియ చూడాలని కోరుతూ మండల టీడీపీ అధ్యక్షులు మీసాల మురళీయాదవ్ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కార్యాలయంలో గురువారం వినతిపత్రం అందజేశారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో వాలంటీర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ముండ్రు సుబ్బారావు, బొట్ల అంజయ్య, సోమేపల్లి బ్రహ్మయ్య, లగడపాటి సూరిబాబు, కంచుమాటి నరేష్, యండ్లూరి వెంకటరావు, మస్తాన్, వీరగంధం ప్రతాప్ పాల్గొన్నారు.



# తారరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**నూజెండ్ల, అక్టోబర్13, ప్రభాతవార్త:** గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. రూ. 4కోట్ల నిధులతో మండలంలోని తలార్లపల్లి గ్రామం నుంచి మారెళ్ళవారిపాలెం మీదుగా అప్పాపురం, నూజెండ్ల, కమ్మవారిపాలెం, రెడ్డిపాలెం వరకు తారు రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే బొల్లా గురువారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమం మండల స్థాయి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# మహానాడు జయప్రదం చేయాలని విస్తృత ప్రచారం

**రొంపిచర్ల, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** మినీమహానాడును జయప్రదం చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు విస్తృత ప్రచారాన్ని నియోజకవర్గంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ముత్తనపల్లి, మునమాక, విప్పర్లపల్లి, వీరవట్నం, అలవాల, వడ్లమూడివారిపాలెం, తురుమెళ్ళ, చిట్టిపోతులవారిపాలెం, అన్నవరం తదితర గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ నరసరావుపేట పల్నాడు జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా తెలుగుదేశం పార్టీ మినీమహానాడును నిర్వహిస్తుందన్నారు. ఎన్టీఆర్ శతజయంతిని పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా మినీమహానాడు జరుగుతుందన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుతో పాటు పార్టీ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరౌతున్నారని తెలిపారు. ఈ నెల 15న రొంపిచర్ల మండలంలో బైక్ ర్యాలీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, కడియాల రమేష్, కుమ్మెత కోటిరెడ్డి, బొడ్డపాటి పేరయ్య, మెట్టు వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లింగంగుంట్లలో నూతన సచివాలయం, విలేజి క్లినిక్‌లను ప్రారంభం

**చిలకలూరిపేట, అక్టోబరు13,ప్రభాతవార్త:** మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని గురువారం ప్రారంభించారు. అనంతరం విలేజి క్లినిక్‌ని కూడా మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి



లింగంగుంట్ల గ్రామంలో అంగన్‌వాడి పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటిస్తున్న మంత్రి విడదల రజిని

మాట్లాడుతూ పేదలందరికి నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందించేందుకు గ్రామాలలో విలేజి క్లినిక్‌లను ఎర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా భావిపౌరులకు నాణ్యమైన విద్యను అందించటం కోసం నాడూనేడు పధకంలో పాఠశాలలను అభివృద్ధి చేసినట్లు వివరించారు. ఇంగ్లిష్ మీడియంను ప్రవేశపెట్టటమే కాకుండా జగనన్న విద్యాకానుక, విద్యాదీవెన, వసతిదీవెన, అమ్మఒడి, జగనన్న గోరుముద్ద లాంటి ఎన్నో పథకాలతో పేద విద్యార్ధులకు జగనన్న మేలు చేస్తున్నారని వివరించారు. అంగన్‌వాడి పాఠశాలను సందర్శించి కొంచెంసేపు విద్యార్ధులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట జడ్‌పిటిసి కోడె సుధారాణి, మండల పార్టీ అధ్యక్షుడు గుత్తా యామలయ్య, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మద్దిరాల విశ్వనాథం, వైసిపి నాయకులు విడదల గోపి, పెదవల్లి రాజకుమార్, పెదవల్లి రాజశేఖర్, కక్కెర శ్రీనివాసరావు, గ్రామ సర్పంచి హమిదాబి, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి మీడియా కోఆర్డినేటర్ నరేంద్రను సిఐడి అక్రమ అరెస్ట్



**చిలకలూరిపేట, అక్టోబరు13,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్రను సిఐడి అధికారులు అక్రమ అరెస ్టచేయటాన్ని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు గురువారం తీవ్రంగా ఖండించారు. తన నివాసంలో ఎర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్ల్లాడుతూ నరేంద్రను ఏ కేసులో అరెస్ట్ చేశారోకూడా చెప్పలేదన్నారు. ఇలాంటి తప్పుడు అరెస్ట్‌లు ఇంకెన్నాళ్లు చేస్తారని ప్రశ్నించారు. 41ఎ నోటిస్ ఇవ్వాలని నిభదనలు స్పష్టంగా చెపుతున్నా అక్రమ అరెస్ట్‌కు తెగబడిన సిఐడి అధికారులు కోర్ ్టముందు దోషులుగా నిలబడక తప్పదని తెలిపారు. నరేంద్రకు తెలుగుదేశం పార్టీ అని ్న విధాల అండగా ఉంటుందని ఈ సందర్భంగా ప్రత్తిపాటి వివరించారు.

# చిలకలూరిపేట వద్ద కేరళ ఏఐయస్‌యఫ్ నాయకులకు ఘనస్వాగతం

**చిలకలూరిపేట టౌన్, అక్టోబరు13,ప్రభాతవార్త:** విజయవాడలో జరగనున్న జాతీయ మహసభలకు కేరళ రాష్ట్రంనుంచి విచ్చేసిన ఏఐయస్‌యఫ్, ఏఐవైయఫ్ జాతీయ నాయకులకు గురువారం బొప్పూడి వద్ద జాతీయ రహదారిపై జిల్లా సిపిఐ నాయకులు ఎ మారుతి వరప్రసాద్, సిపిఐ ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బా యమ్మ ఘన స్వాగతం పలికారు. కేరళనుంచి వచ్చినవారిలో ఏఐవైయఫ్ జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు సుఖీందర్ మహేశ్వరి, తిరుమలయ్య రామన్, రాష్ట్ర అధ్యక్షుడు పర్చూరి రాజేంద్రబాబు,



కేరళనుంచి సిపిఐ జాతీయ మహసభలకు వచ్చిన నాయకులకు ఘనస్వాగతం పలుకుతున్న స్దానిక నాయకులు

నాయకులు వలివల ఖాదిరి, ఏఐయస్‌యస్ నాయకులు దినేష్, జాన్‌సన్‌బాబు, శివారెడ్డిలను స్దానిక నాయకులు తుమ్మలపాలెం వద్ద ఉన్న అమరవీరుల స్మారక స్దూపాలవద్దకు తీసుకొనివెళ్లారు. వారందరూ అమరవీరులకు నివాళులు అర్పించారు. పట్టణంలోకి తొలుత విచ్చేసిన నాయకులందరికి మోడరన్ కళాశాల వద్ద విద్యార్దులు పూలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తాళ్లూరి బాబూరావు, చెరుకుపల్లి నిర్మల, పేలూరి రామారావు, రావిపాటి వెంటేశ్వరరావు, గాత్రం భగత్‌సింగ్, ఆరాధ్యుల రామకృష్ణ, బొంతా భగత్‌సింగ్, ఏఐవైయఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సుభానిలు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బూరుగుపల్లి వెంకటకృష్ణ మృతి


**చిలకలూరిపేట, అక్టోబరు13,ప్రభాతవార్త:** పసుమర్రు మద్దికామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్దుల సంఘం కోశాధికారి బూరుగుపల్లి వెంకటకృష్ణ (62) బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన మృతిపట ్ల పూర్వ విద్యార్ది సంఘం నాయకులంతా తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. కాగా వెంకటకృష్ణకు భార్య నాగసుధ, కుమారుడు వ్యాసకృష్ణ వినోద్, కుమార్తె కృష్ణ మానసలు ఉన్నారు.

# చికిత్స పొందుతూ యువతి మృతి

**యడ్లపాడు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దింతెనపాడు గ్రామానికి చెందిన యువతి బొందలపాటి కిరణ్మయి(20)చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి స్దానిక ఎస్సై పైడి రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బొందలపాటి రాజేష్ పెద్ద కుమార్తె అయిన కిరణ్మయి నర్సరావుపేట కళాశాలలో డిగ్రీ చదువుతుందని, అయితే కుటుంబంలో పనులు చేయమని చెపుతున్నామన్న కోపంతో కటుంబ సభ్యులను బెదిరించాలన్న ఉద్దేశంతో గృహంలో ఉన్న పురుగు మందును ఈ నెల 8వ తేదిన ఎవరూలేని సమయంలో సేవించటం జరిగిందని, చుటుపక్కల వాళ్ళు గమనించి విషయాని ్న తండ్రికి తెలపగా వెంటనే వైద్యనిమిత్తం చిలకలూరిపేట మరియు మెరుగైన వైద్యంకోసం గుంటూరు జీజీహెచ్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందటం జరిగిందన్నారు. తండ్రి ఫిర్యాదును గుంటూరు పోలీసులు నమోదుచేసుకొని కేసును స్దానిక స్టేషన్‌కు పంపటం జరిగిందని, ఫిర్యాదుపై విచారణ నిర్వహించుతున్నామని తెలిపారు.

# అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకలు

**యడ్లపాడు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** యడ్లపాడు గ్రామంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు గురువారం అల్లూరి 125వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఉపన్యాసకులు రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు మరియు విశ్రాంత ప్రిన్సిపాల్ తోటకూర వెంకటనారాయణ విచ్చేసి విద్యార్దులకు అల్లూరి



సీతారామరాజు జననం 1897 జులై 4న అయన మరణం 1924 మే 7 చనిపోయే వరకు అయన చేసిన వివిధ పోరాటాల ఘట్టాలను తెలియజేసారు. అనంతరం స్కూల్ ప్రినిపాల్ సిహెచ్ సృజన మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు లాంటి మహనీయుల త్యాగ ఫలమే బాలికా విద్య మరియు మహిళా చైతన్యానికి పునాదులు వేశారని తెలిపారు. స్కూల్ డైరెక్టర్ పోపూరి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిధిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.


# విద్యార్ధులకు భోజన ప్లేట్లు పంపిణీ

**దుర్గి, అక్టోబర్ 13, ప్రభాతవార్త :**

ఆత్మకూరు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు మధా ్యహ్న భోజన ప్లేట ్ల పంపిణీ జరిగింది. మాచర్ల మథర్ థెరిస్సా సేవాసమితి ఆధ్వర్యంలో జక్కిరెడ్డి మనోహర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని జక్కిరెడ్డి మర్రెడ్డి, మేరి, ప్రసన్నల సహకారంతో 100 మంది విద్యార్థులకు మధ్యాహ ్న భోజన ప్లేట్లను అందించారు. ఈ సందర్భంగా యంఈఓ అల్లిసురేష్ మాట్లాడుతూ విశ్వమాత మథథెరిస్సా అందించిన సేవలను ప్రభుత్వం గుర ్తించి భారతరత్న బిరుదును ఇచ్చి గౌరవించిందని, ఆమె సేవల స్ఫూర్తితో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. మథర్‌థెరిస్సా సేవాసమితి అధ్యక్షులు కసిరెడ్డి శాంతిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గాదె కిరిటిరెడ్డి, జక్కిరెడ్డి మర్రెడ్డి, జక్కిరెడ్డి చిన్నప్పరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, నాగిరెడ్డి, శౌరెడ్డి, లాయర్ చిలమకూరి నాగిరెడ్డి, చంద్రయ్య, పాఠశాల హెచ్.యం కోటయ్య, ఉపాధ్యక్షులు నాగరాజు, భార్గవి, ఆంతోనమ్మ, ఫాస్టర్ కె.ఎ.పాల్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా గ్రూపు సభ్యులు ఆర్ధికంగా అభివృద్ధి చెందాలన్నదే ధ్యేయం

**యడ్లపాడు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** మహిళా గ్రూపు సభ్యులు అర్ధికంగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని అందులో భాగంగా గ్రూపు సభ్యుల ద్వారా వివిధ వ్యాపారాలను చేపట్టేవిధంగా వారిని ప్రోత్సహించుతున్నామని వివిధ రకాల ఉత్పత్తుల వ్యాపారాలను నిర్వహించితే వారు అర్ధికంగా పరిపుష్టిసాదించటం జరుగుతుందని వైయస్అర్ క్రాంతి పథకం ప్రాజెక్టు డైరెక్టర్



సమావేశంలో ప్రసంగిస్తున్న వైఎస్అర్ క్రాంతి పధకం ప్రాజెక్టు డైరెక్టర్ బాలునాయక్

బాలునాయక్ పేర్కొన్నారు. మండల పరిధిలోని జగ్గాపురం గ్రామంలో గురువారం ఎఫర్ట్ వాటర్.ఒఅర్‌జి, వాటర్ ఎయిడ్ వారి సహకారంతో గ్రామానికి చెందిన భారతీయ మహిళా గ్రూపు వారు ఏర్పాటుచేసిన టాయిలెట్ అండ్ ఫ్లోర్ క్లీనింగ్ ఉత్పత్తుల తయారి కేంద్రాన్ని ప్రారంభించి అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పొదుపు సంఘం ద్వారా తయారు చేసిన ఉత్పత్తులు తక్కువ ధరకు ప్రతి పేదవాడికి అందుబాటులో ఉంటాయని, కావున ప్రతి కుటుంబానికి చేరేవిధంగా చూడాలని, పరిశుభ్రత చాలా ముఖ్యమని, అపరిశుభ్రత ఉన్నచోట వివిధ రకాల అంటువ్యాధులు వ్యాపించే అవకాశం ఉటుందని, కావున తయారు చేసిన ఉత్పత్తులను అందరికి అందించే విధంగా అవగాహన కలుగజేసి గ్రూపు అభివృద్ధికి అందరూ కృషిచేయాలని పేర్కొన్నారు. అనంతరం ఎఫర్ట్ డైరెక్టర్ జెవి మోహనరావు మాట్లాడుతూ గ్రామైక్య సంఘాలకు 50వేల చొప్పున రివాల్వింగ్ ఫండ్ ఇస్తామని, దీనిని వినియోగించుకొని పొదుపు గ్రూపు సభ్యులు మరుగు దొడ్లు మరమ ్మత్తులు ఉంటే చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాటర్ ఎయిడ్ రాజేష్, వాటర్.అర్‌జి అభిషేక్, కో అర్డినేటర్ మోహన్, స్వచ్చంద సంస్ధ అధికారి అభిషేక్, ఏపిఎం జీవన్, స్త్రీనిధి మేనేజర్ శ్రీనివాసరావు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# నాడు నేడు పథకాలలో భాగంగా నియోజక వర్గంలో అభివృద్ధి

**మాచర్ల టౌన్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** వైసిపి అధికారంలోకి వచ్చాక సీఎం జగన్ రాష్ట్రంలో ప్రజలందరి సంక్షేమం, అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని వైసిపి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని పిడబ్ల్యూడి కాలనీలోని ఎంపీపీ స్కూల్‌లో నాడు నేడు పథకంలో భాగంగా నాడు నేడు పథకం ద్వారా పాఠశాలలో నూతనంగా వేస్తున్న బోరుకి




కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజక వర్గ అభివృద్ధికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ తురక కిషోర్, కమీషనర్ ఈవి రమణబాబు, ఎంఈఓ వేముల నాగయ్య, బాయ్స్ హాస్టల్ హెచ్ఎం షాహిమా బేగం, బూదాల మరియమ్మ, బూదాల వెంకట సుబ్బయ్య, కౌన్సిలర్లు కిషోర్, జగన్, శంకర్, ఆకుల శ్రీను, మట్టా శ్రీను, నాసరరెడ్డి, మోషే, లూకానందరావు, ఇరికి రాజశేఖర్, కొమెర శ్రీను, మాచర్ల కన్నయ్య తదితరులున్నారు.

# ట్రాక్టర్.. ద్విచక్రవాహనం ఢీ ఒకరి మృతి

**మాచర్ల క్రైం, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** మండలంలోని తాళ్ళపల్లి ప్రాంతంలో ట్రాక్టర్ ద్విచక్రవాహనం ఢీ కొన్న సంఘటనలో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. బంధువులు తెలిపిన సమాచారం మేరకు జలగం అంజి (35) నాగార్జున సాగర్‌లో హరిత రిసార్ట్స్‌లో కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. విధులకు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ద్విచక్రవాహనం ఢీ కొనటంతో అంజి అక్కడికక్కడే మృతి చెందాడు. అంజికి భార్య, కుమారుడున్నట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రమాదభరితంగా విద్యుత్ స్తంభం

**దుర్గి, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** ఓబులేశునిపల్లె జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల సమీపంలోని కాలనీలో విద్యుత్‌స్తంభం కూలటానికి సిద్ధంగా ఉంది. స్తంభానికి క్రిందిభాగంతా దెబ్బతిని ఇనుపతీగలు బయట పడ్డాయి. ప్రతి నిత్యం ఈ రహదారి నుండి కాలనీవాసులు సంచరిస్తుంటారు. కూలిపోవటానికి సిద్ధంగా ఉన్న స్తంభానికి ఆశాఖ సిబ్బంది తాత్కలికంగా ఇనుక యాంగ్లర్లతో కట్టులు వేశారు. ఎప్పుడు కూలుతుందోనని కాలనీవాసులు భయపడుతూనే ఆ రహదారిలో సంచరిస్తున్నారు. ఎటువంటి ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి ఆ ప్రదేశంలో వేరొక స్తంభాన్ని ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.



# గత పూర్వ వైభవం తిరిగొచ్చేనా

**విజయపురిసౌత్, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరిస్థితి ఎలా ఉందంటే పేరు గొప్ప ఊరు దిబ ్బ అనే దానికి నిదర్శనంలా ఉంది. ఏదో రెండో మూడో ట్రిపుల్ ఐటి సీట్స్ సాధించి గొప్పలు చెప్పుకోని చేతులు దులుపుకోవటం తప్ప పెద్దగా అనుకున్నంత ఉత్తీర్ణత సాధించలేదు. చెప్పుకోతగ్గట్లుగా సరైన సిబ్బంది కూడా లేరు. ఉన్న అరకొర సిబ్బందితో ఏదో తూతూ మంత్రంగా చెప్పుకొని ముందుకు వెళ్తున్న వైనం. ఇక్కడ ఉన్న హెడ్ మాస్టార్‌కు రెంటచింతల ఇన్‌చార్జి ఎంఇఓగా ప్రమోషన్ ఇవ్వగా ఆయన అక్కడకు అంకితం అయినట్లు




సమాచారం. కనీసం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎఫ్ఏసి ఇంఛార్జి కూడా లేకపోవటం దురదృష్టకరం. ప్రభుత్వం ప్రతి విద్యార్థిని విద్యార్ధులకు ముఖ్యంగా చదువుతో పాటుగా కంప్యూటర్ కమ్యూనికేషన్ నాలెడ్జి కూడా నేర్పాలని ప్రతి పాఠశాలకు ప్రభుత్వం కొంత నిధి సేకరించి కంప్యూటర్ రూమ్,కంప్యూటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఇక్కడ పరిస్థితి దీనికి భిన్నంగా కంప్యూటర్ రూమ్ ఉంది. కంప్యూటర్స్ ఉన్నాయి. కానీ విద్యార్ధులకు బోధన చెప్పే ఉపాధ్యాయులు లేకపోవటం విడ్డూరంగా ఉంది. సుమారు 15 కంప్యూటర్స్ నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. పదవ తరగతి అనంతరం ఉన్నత తరగతులకు వెళ్ళే విద్యార్ధులకు ప్రభుత్వం 6వ తరగతి నుండే శ్రీకారం చుట్టి వారు పదవ తరగతి ముగిసిన తర్వాత కంప్యూటర్‌పై పట్టు సాధించి పై చదువులకు అవసరమయ్యే విధంగా రూపొందించాలని అన్ని ప్రణాళికలతో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా పాఠశాలల్లో ప్రవేశపెట్టిన ఈ కంప్యూటర్ విద్యా విధానం ఇక్కడ నీరు కారిపోతుంది. అసలు విద్యార్ధులకు మా పాఠశాలలో కంప్యూటర్స్ ఉన్నాయా అన్న విషయం తెలియకపోవడం ఇందుకు నిదర్శనం. లైబ్రరీ కూడా అంతే బీరువాలలో మాత్రమే బుక్స్ దర్శనమిస్తాయి. చదివే పిల్లలు ఉన్నారు కానీ చదివించే శ్రద్ధ చూపారు అని విద్యార్ధులు వాపోతున్నారు. విద్యార్ధుల కోసం త్రాగునీరు అందించేందుకు ప్రతి పాఠశాల నందు మంచినీటి సరఫరా కోసం ప్రభుత్వం ప్రతి పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగింది. కానీ అది ఇక్కడ పూర్తిగా పాడైపోయి కొన్ని నెలల నుండి నిరుపయోగంగా ఉంది. ఇక్కడ పరిస్థితి ఎలా ఉందంటే అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని అన్నట్టు ఉంది వ్యవహారం. ఇప్పటికైనా అధికారులు శ్రద్ధ చూపించి తగు ఉపాధ్యాయులను, సిబ్బందిని నియమించాలని, పాఠశాలకు నైట్ వాచ్‌మెన్‌ను నియమించితే పాఠశాల బాగుపడుతుందని తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# బ్యాంకింగ్ ఫైనాన్స్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు

**గుంటూరు విద్య, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** ఐఐటి మద్రాస్ వారి టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్,ఐఐటి మద్రాస్ ప్రవర ్తక్ ఫౌండేషన్,విద్యార్థులు బా ్యంకింగ్,ఫైనాన్స్‌లో కేరీర్ రూపొందించడానికి పరిశ్రమ సంబంధిత నైపుణ్యాల కోర్సులను అందిస్తుంది.చెన్నైలో ప్రీమీయర్ ఫైనాన్స్ సెక్టార్ సర్టిఫైడ్ ట్రైనర్ ఇన్‌ఫ్యాక్ ్టప్రోతో,ఐఐటి మద్రాస్ వారి చొరవ డిజిటల్ స్కిల్ ్స అకాడమీ సహకారంతో కోర్సులు అందించబడుతున్నాయి.ఈ సందర్భంగా ఐఐటి మద్రాసు,ఐఐటి మద్రాస్ ప్రవర్తక్ ఫౌండేషన్ చైర్మన్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.కామకోటి మాట ్లాడుతూ ఈ కోర్సులో దేశవ్యాప్తంగా ఉన్న సాధకులు అందరి వద్దకు ప్రత్యేకించి,డిజిటల్ అక్షరాస్యత అతి తక్కువగా లభించే భారతదేశంలోని సుదూర ప్రాంతాలకు చేరుతాయని అన్నారు.తాము ఎంచుకున్న కెరీర్ ప్రయాణాల్లో అభివృద్ధి చెందటంలో ప్రతి ఒక్కరికి సహాయపడతాయని ఆయన తెలిపారు.

# చైల్డ్ ఇన్‌ఫోలో పేరు లేకుండానే ప్రైవేట్ విద్య

**గుంటూరు విద్య, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** విద్యాశాఖ అధికారుల తనిఖీ బృందాలు గత కొన్ని రోజుల నుంచి ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల సంఖ్య అధికారిక రికార్డులలో సంఖ్య సరిసమానంగా ఉందా లేదా మౌలిక వనరులు వసతులు,నియమ నిబంధనలు పాటింపు,తదితర అన్ని అంశాలపై తనిఖీలుచేస్తున్నాయి.శ్రీనివాసరావుతోట,చంద్రమౌళీనగర్,బ్రాడీపేట,అరండల్‌పేట తదితర ప్రాంతాల్లోని పలు ప్రైవేటు పాఠశాలలను అధికారులు తనిఖీ చేసినప్పుడు చెల్డ్ ఇన్‌ఫో లేకుండానే అధికమంది విద్యార్థులు ఆయా పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నట్లు అధికారిక బృందం గుర్తించింది.ఎల్‌కెజీ,యుకేజి,నర్సరీ తరగతుల నిర్వహణ చాలాచోట్ల లోపభూయిష్టంగా ఉండటమే కాకుండా సక్రమమైన తీరులో రికార్డుల నిర్వహణ లేని విధానాన్ని సైతం అధికారులు గుర్తించారు.అయితే ఆయా పాఠశాలల యాజమాన్యాలు మాత్రం పనిచూసుకోమంటున్నారు.కారణం అధికారులను మేనేజ్ చేయడం మాకు బాగా తెలుసు అంటున్నారనే ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.చైల్డ్ ఇన్‌ఫో లేకుండా అడ్మిషన్ ఎలా ఇస్తారు? ఆధార్ లేకపోతే దానికి ప్రత్యామ్నాయ విధానాన్ని పాఠశాల విద్యాశాఖ గతంలోనే సూచించింది.ఆ సూచనలు పాటించకుండా చైల్డ్ ఇన్‌ఫో లేకుండా,ఆయా వివరాలు విద్యాశాఖకు తెలుపకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించే తీరు ప్రశ్నార్థకంగా ఉంది.

# సందడి చేయనున్న బుల్లితెర నటులు

**గుంటూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :**

బుల్లితెర నటులు శ్రీముఖి,సుధీర్,యాంకర్ ప్రదీప్‌లు బులి ్లతెర ప్రేక్షకులను సందడి చేయనున్నారు.ఆదివారం సాయంత్రం 5.30గంటలకు ప్రసారం జరిగే జి.తెలుగు కుటుంబ అవార్డు ఫంక్షన్‌లో వారి ప్రతిభా పాటవాలను ప్రదర్శించనున్నారు.ఈ సందర్భంగా జరిగే కార్యక్రమంలో ఆయానటుల నాటికకు గాను ఉత్తమ అవార్డులను ప్రదానం చేయనున్నారు.

# బలవంతంగా హిందీని రుద్దటం దేశ సమగ్రతకు విరుద్ధం

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** దేశ వైవిధ్యాన్ని నిరాకరిస్తు హిందీ అమలుకోసం కేంద్రరాష్ట్రాలపై ఒత్తిడి చేయటం ఆందోళనకరమని బలవంతంగా హిందీని రుద్దటం దేశసమగ్రతకు విరుద్ధమని అవగాహన సంస్థ ఖండిస్తుంది.హిందీని రుద్దుతూ పార్లమెంటరీ కమిటీ చేసిన ప్రతిపాదనలు అమలుచేస్తే హిందీయేతర రాష్ట్రాల ప్రజల దేశంలో రెండవ తరగతి పౌరులుగా మారిపోయే ప్రమాదం ఉందని అవగాహన సంస్థ ఆందోళన వెలిబుచ్చుతుంది.ఇంగ్లీషు భాషస్థానంలో హిందీ భాషను దేశమంతటా అమలు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా నేతృత్వంలోని పార్లమెంట్ అధికార భాషా కమిటీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమర్పించిన నివేదికలో చేసిన ప్రతిపాదనలు దిగ్భ్రాంతిని కలుగచేస్తున్నాయని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.

# శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘ 44వ వార్షికోత్సవ మహోత్సవాలు

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** స్థానిక లక్ష్మీపురంలోని శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాజ కళావేదికగా శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘ 44వ వార్షికోత్సవ సభ మరియు వాగ్గేయకారుల సంగీత మహోత్సవాలు అక్టోబర్ 15నుండి 17వరకు వైభవంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘ ప్రాంగణంలో జరిగిన ఒక సమావేశంలో సంస్థ సహాయ కార్యదర్శులు ఎస్.గిరిజాశంకర్,వల్లూరి కృష్ణకిషోర్ తెలిపారు.ఈ సందర్భంగా మాట ్లాడుతూ మొదటిరోజు శనివారం సాయంత్రం సభ మరియు కుమారి స్వరాత్మిక చైనె ్న వారి సంగీత గాత్ర కచేరి,ఆదివారం సాయంత్రం శబరి గిరిష్ తిరుపతి వారి గాగ్రత కచేరి,సోమవారం సాయంత్రం ఐశ్వర్య విద్యారఘునాథన్ శాస్త్రీయ సంగీత కచేరి జరుగుతాయని,కార్యక్రమాల్లో తొలిరోజు సంస్థ అధ్యక్షులు డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు,ముఖ్యఅతిథిగా కేంద్ర సంగీత నాటక అకాడమీ,కూచిపూడి నాటా ్యచార్య,కళారత్న ఎల్.ఎన్.డాక్టర్ ఎస్‌పి భారతి పలువురు ప్రముఖులు పాలొ ్గంటారని తెలిపారు.సమావేశంలో గిరిజాశంకర్ పాల్గొన్నారు.

# క్విన్‌బే టెక్నాలజీ ప్రాంగణ ఎంపికల్లో ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**గుంటూరు విద్య, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** బెంగళూరుకు చెందిన ప్రముఖ అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కంపెనీ క్విన్‌బే టెక్నాలజీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 17మంది ఒక్కొక్కరికి రూ.12లక్షల ప్యాకేజీతో ఉద్యోగ అవకాశాలు లభించాయని



ఇప్పటివరకు 678మంది వివిధ కంపెనీల్లో ఉదో ్యగ అవకాశాలు పొందినట్లు కళాశాల పాలకమండలి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ తెలిపారు.కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ,కళాశాల కోశాధికారి డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవీంద్ర లు ఆయా విద్యార్థులను అభినందించారు.విద్యార్థులు వారి మేధోశక్తి ఉపయోగించి మంచి సంస్థల్లో ఉన్నతస్థాయి ఉద్యోగ అవకాశాలు పొందటం ఎంతో గర్వంగా ఉందని కళాశాల మేనేజ్‌మెంట్ పేర్కొంది.వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్,డైరెక్టర్ ఫైనాన్ ్స,పరిపాలనా అధికారి డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు,సిఎస్‌బిఎస్ విభాగాధిపతి డాక్టర్ ఎం.వి.పి.చంద్రశేఖర్, సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ శ్రీలత,ఐటి విభాగాధిపతి డాక్టర్ శ్రీకృష్ణ,ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి డాక్టర్ కె.చంద్రశేఖర్,ఈసీ విభాగాధిపతి డాక్టర్ టి.రంగబాబు,ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సిహెచ్ శ్రీనివాసరావు,వి.జగదీష్,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆధునిక లలిత సంగీత ప్రపంచానికి రారాజు సాలూరి రాజేశ్వరరావు

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** సాలూరి రాజేశ్వరరావుని తెలుగునాట ఆధునిక లలిత సంగీత ప్రపంచానికి రారాజుగా పేర్కొనవచ్చని ఆస్వర శిల్పిగళం నుండి జాలువారిన మధుర సంగీతం నేటికీ శ్రోతల్ని మైమరపింపజేస్తుందని అవగాహన మనమూ పాడుదాం రండి బృంద సభ్యులు నివాళులర్పించారు.అవగాహన సంస్థ కార్యాలయంలో ప్రముఖ సంగీత దర్శకుడు సాలూరి రాజేశ్వరరావు శతజయంతి సందర్భంగా ఆ సంగీత స్రష్టకి స్వర నీరాజనం అర్పించారు గాయనీ గాయకులు.కార్యక్రమంలో సంగీత విద్వాంసుడు,విశ్రాంత టెలికం అధికారి మొగిలి మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర రంగంలో కొన్ని దశాబ్ధాలు సాలూరి మకుటాయమానంగా విరాజిల్లాయన్నారు."ఇల్లాలు" చిత్రంలో శ్రోతలకు ఒక కొత్తరకం సంగీతాన్ని పరిచయం చేశారన్నారు.మరొక సంగీత విద్వాంసుడు వి.ఎస్.ఎన్.మల్లీశ్వరరావు మాట్లాడుతూప రాజేశ్వరరావు ప్రతిభను యావద్భారతానికి తెలియజెప్పిన చిత్రం చంద్రలేఖ అని అందులో కర్నాటక,హిందూస్తానీ,పాశ్చాత ్య,శాస్త్రీయ సంగీతాలను జానపద పోకడల్ని సమ్మిళితం చేసి సంచలనం సృష ్టించారన్నారు.సాలూరి రూపకల్పన చేసిన అనేక పాటలను గాయకులు రాజశేఖర్,దేవీప్రసాద్,పాండురంగస్వామి, ఆంజనేయప్రసాద్,రవిచంద్ర తదితరులు ఆలాపించారు.

# ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఆకస్మిక తనిఖీ

**పెదనందిపాడు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నాగులపాడు బీసీ కాలనీలో అంగన్‌వాడీ సెంటర్‌ను ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.మనోరంజని ఆకస్మిక తనిఖీ చేశారు.అంగన్‌వాడీ సెంటర్‌లో గర్భిణీ స్త్రీలు,బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం గురించి లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు.అంగన్‌వాడీ సెంటర్ మరమ్మత్తుల గురించి వివరించారు.చిన్నారులతో ప్రీ ప్రైమరీ విద్య గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ సుజాత దేవి,సూపర్‌వైజర్ భారతీ,జరీనా,అంగన్‌వాడీ టీచర్ ఉదయలక్ష్మి పాల్గొన్నారు.



# ఆర్టెమిస్ 1 ప్రయోగానికి మూడోసారి ముహూర్తం!



**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** ప్రపంచమంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న ఆర్టెమిస్ 1 ప్రయోగానికి ముచ్చటగా మూడోసారి షెడ్యూల్ ఖరారైంది. అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రయోగం ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడిన విషయం తెలిసిందే. మూడో ప్రయత్నంగా నవంబరు 14న ఈ రాకెట్‌ను ప్రయోగించేందుకు నాసా సిద్ధమైంది. ఇటీవల ఫ్లోరిడాలో హరికేన్ సంభవించడంతో ఈ రాకెట్‌ను లాంఛ్‌ప్యాడ్ నుంచి హాంగర్‌కు తరలించారు. అక్కడ ఇంజనీర్లు తనిఖీలు పూర్తయిన అనంతరం ఈ కొత్త తేదీని ఖరారు చేసినట్లు నాసా ఓ బ్లాగ్‌లో వెల్లడించింది. గతవారం జరిపిన పరిశీలనలు, తనిఖీల అనంతరం రాకెట్, వ్యోమనౌకను లాంచ్‌ప్యాడ్‌కు తరలించేందుకు ఇంకొంత పనే మిగిలి ఉందని ఇంజనీర్లు ధృవీకరించారు అని నాసా తెలిపింది. నవంబరు 4 నాటికి రాకెట్‌ను తిరిగి లాంఛ్ ప్యాడ్ వద్దకు తీసుకురానున్నారు. నవంబరు 14న 69 నిమిషాల లాంఛ్ విండోలో నాసా ఈ ప్రయోగం చేపట్టనుంది. ఒకవేళ ఆ రోజున కుదరని పక్షంలో బ్యాకప్ తేదీని కూడా సిద్ధం చేసుకున్నారు. నవంబరు 16 లేదా 19న మరో లాంఛ్ విండోలో ప్రయోగం చేపట్టేందుకు అవకాశాలున్నాయని నాసా తెలిపింది. చంద్రుడిపైకి మనిషిని పంపే ప్రాజెక్టులో భాగమే ఆర్టెమిస్ 1. నాసా చేపడుతోన్న ఈ యాత్రలో శక్తిమంతమైన రాకెట్‌తో సహా వ్యోమనౌకలను నింగిలోకి పంపేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆగస్టు 29న ఫ్లోరిడాలోని కెనెడీ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లాల్సి ఉండగా చివరి గంటలో ఇంధన లీకేజీలో సమస్య తలెత్తడంతో ప్రయోగాన్ని నిలిపివేశారు. ఆ తర్వాత సెప్టెంబరు 3న మరోసారి షెడ్యూల్ చేయగా అప్పుడు కూడా ఇంధన లీకేజీ సమస్య వచ్చింది. దీంతో వాహకనౌకకు ఇంజనీర్లు మరమ్మతులు చేస్తున్నారు. తొలుత లాంఛ్‌ప్యాడ్‌పైనే ఉంచి మరమ్మతులు చేయగా ఇటీవల హరికేన్ కారణంగా హ్యాంగర్ వద్దకు తీసుకొచ్చారు. చంద్రుడిపై శాశ్వత నివాసానికి పునాదులు వేసే ప్రయత్నాల్లో భాగంగా నాసా ఈ ప్రయోగాన్ని చేపడుతోంది. అయితే ప్రస్తుతం మాత్రం అందులో ఉన్న ఓరియన్ క్యాప్సూల్ మానవరహితంగానే చంద్రుడి కక్ష్యలోకి వెళ్లి రానుంది. 2024లో ఆర్టెమిస్ 2, 2025లో ఆర్టెమిస్ 3 ప్రయోగాలను నాసా చేపట్టనుంది.

# హిజాబ్ వివాదంపై సుప్రీం భిన్న స్వరాలు!



**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** కర్ణాటకలో హిజాబ్ బ్యాన్ వివాదంపై సుప్రీంకోర్టులో భిన్న తీర్పులు వెలువడ్డాయి. ఈ అంశంపై గతంలో సుదీర్ఘంగా విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం తీర్పును రిజర్వ్‌లో ఉంచింది. తాజాగా దానిపై ద్విసభ్య ధర్మాసనంలోని న్యాయమూర్తులు వేర్వేరు అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ భిన్న తీర్పులు వెలువరించారు. వివాదంపై కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పును జస్టిస్ హేమంత్ గుప్తా సమర్థించగా విద్యార్థుల చదువులకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలని జస్టిస్ సుధాంశు ధులియా అభిప్రాయపడ్డారు. దీంతో తుది తీర్పు కోసం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనానికి ఈ కేసును సిఫార్సు చేస్తున్నట్లు జస్టిస్ హేమంత్ గుప్తా వెల్లడించారు. విద్యాసంస్థల్లో హిజాబ్ వస్త్రధారణపై కొద్దినెలల క్రితం కర్ణాటకలో పెద్ద ఎత్తున ఉద్రిక్తతలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. పలు జిల్లాల్లో హిజాబ్‌కు మద్దతుగా, వ్యతిరేకంగా నిరసనలు కొనసాగాయి. ఇదే సమయంలో హిజాబ్ వస్త్రధారణకు అనుమతి ఇవ్వాలంటూ పలువురు విద్యార్థినులు కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. విచారణ అనంతరం హిజాబ్ ధరించడం మతపరంగా తప్పనిసరి కాదంటూ తుది తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే.

# బ్రిటన్ పార్లమెంట్‌నుద్దేశిస్తూ 'రోబో' ప్రసంగం
## ఊహాశక్తితో కళను సృష్టించగలనన్న రోబో ఐడా

**లండన్, అక్టోబర్ 13:** ఆధునిక యుగంలో అద్భుతాలు జరుగుతున్నాయి. కృత్రిమ మేధస్సుతో మనుషులు చేసే పనులను కూడా రోబోల(హ్యూమానాయిడ్ రోబోట్స్) ద్వారా చేయిస్తున్నారు. తాజాగా బ్రిటన్ పార్లమెంట్‌లో(హౌస్ ఆఫ్ లార్డ్స్‌లో) ఓ రోబో ప్రసంగించి అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఓ రోబో పార్లమెంట్‌లో ప్రసంగించడం ఇదే మొదటిసారి. 2019లో ఐడాన్ మెల్లర్ రూపొందించిన ఈ రోబోను బ్రిటన్ గణిత శాస్త్రవేత్త అడా లవ్‌లేస్ పేరిట ఐడ్గా గా పిలుస్తున్నారు. ఇప్పటికే అమెరికాకు చెందిన బోస్టన్ డైనమిక్స్ రూపొందించిన రోబో కుక్క, హాంకాంగ్‌కు చెందిన హ్యాన్సన్ రోబోటిక్స్ అభివృద్ధి చేసిన సోఫియా ప్రపంచం దృష్టిని ఆకర్షించాయి. సోఫియాకు సౌదీ అరేబియా పౌరసత్వం కూడా కల్పించింది. తాజాగా ఐడా ఆ జాబితాలో చేరింది. తాను జీవిని కాదు..కానీ, కళను ఉత్పత్తి చేయగల సామర్థ్యం తనకు ఉంది అంటూ బ్రిటన్ పార్లమెంట్‌నుద్దేశించి ఆ రోబో ప్రసంగించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. 'మీకు ఉన్న ఆలోచనాశక్తి వేరు. అయితే, నాకు కూడా ఊహాశక్తి ఉంది. ఆ ఊహల నుంచి కళను సృష్టించగలను. మీకున్నట్లు నాకు ఆత్మాశ్రయ అనుభవాలు లేవు' అంటూ తనకున్న పరిమితులతోపాటు మానవుల వలె తాను చేయగల పనులను ఆ రోబో వివరించింది. సాంకేతికత, కృత్రిమ మేధ వల్ల మానవుల సృజనాత్మకతపై దాడి జరగనున్నదా..? అనే అంశంపై కమ్యూనికేషన్స్, డిజిటల్ కమిటీ సభ్యులనుద్దేశిస్తూ ఐడా ఎక్కువగా మాట్లాడింది. ఐడా..ప్రపంచంలోనే మొదటి 'అల్ట్రా రియలిస్టిక్ ఏఐ హ్యూమనాయిడ్ రోబోట్ ఆర్టిస్ట్'.. ఈ రోబో రూపకల్పనలో జరిగిన ఓ సాంకేతిక తప్పిదం వల్ల ప్రసంగం మధ్యలో ఐడాకు మెల్లకన్ను వచ్చింది.

# ఉగ్రవాదుల్ని పట్టించిన సైనిక జాగిలం మృతి

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** అనంతనాగ్ జిల్లాలో ఇద్దరు ఉగ్రవాదుల్ని సైన్యానికి పట్టించిన 'జూమ్' ఇకలేదు. ఉగ్రదాడిలో రెండు తూటాలు తగలడంతో సైనిక ఆసుపత్రిలో చేర్పించి శస్త్రచికిత్స చేయగా చికిత్స పొందుతూ గురువారం ప్రాణాలు విడిచింది. సైనిక జాగిలం జూమ్ అడ్వాన్స్‌డ్ ఫీల్డ్ వెటర్నరీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సైన్యం వెల్లడించింది. ఈ రోజు ఉదయం బాగానే స్పందించిందని అకస్మాత్తుగా ఎగ ఊపిరి రావడంతో కుప్పకూలిపోయిందని తెలిపారు. మాతృదేశాన్ని రక్షించుకొనే క్రమంలో తమ ప్రాణాలు మీదకు వచ్చినా వెనకడుగు వేయని సైనికుల మాదిరిగానే వారి శిక్షణలో ఆరితేరిన జూమ్ ముష్కరుల్ని పట్టించడంలో తన నిబద్ధతను చాటుకుంది. జమ్మూకాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా తంగపావా ప్రాంతంలో ఇద్దరు లష్కరే తొయిబా ఉగ్రవాదులు నక్కినట్లు సమాచారం అందడంతో భద్రతా బలగాలు రంగంలోకి దిగాయి. ముష్కరులను గుర్తించే పనిని అధికారులు జూమ్ అనే జాగిలానికి అప్పగించారు. దీంతో అది ఉగ్రవాదులను గుర్తించి, వారిపై దాడి చేసింది. ఈ క్రమంలో రెండు తూటాలు శరీరంలోంచి దూసుకెళ్లినా అది తన పోరాటాన్ని ఆపలేదు. ఇంతలో భద్రతా దళాలు అక్కడికి చేరుకుని, ఉగ్రవాదులను హతమార్చాయి. ఈ ఘటనలో జూమ్‌తో పాటు ఇద్దరు సైనికులు కూడా గాయపడ్డారు. ఉగ్రవాదులను గుర్తించి మట్టుబెట్టడంలో జూమ్ ప్రదర్శించిన తెగువకు ప్రశంసలు వెల్లువెత్తాయి. కఠినమైన సైనిక శిక్షణ పొందిన ఈ జాగిలం గతంలోనూ అనేక ఆపరేషన్లలో ఎంతో నిబద్ధతను ప్రదర్శించింది.



# నడిరోడ్డుపై కాలిపోయిన వరద బాధితుల బస్సు



## 21 మంది సజీవ దహనం

**ఇస్లామాబాద్, అక్టోబరు 13:** పాకిస్థాన్‌లో ఘోర ప్రమాదం జరిగింది. నడిరోడ్డుపై ఓ బస్సులో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 21 మంది సజీవ దహనమయ్యారు. మరికొందరికి గాయాలయ్యాయి. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సింధ్ ప్రావిన్స్‌లోని జంషోర్ జిల్లా నూరియాబాద్ సమీపంలో ఎం9 మోటార్ వేపై బుధవారం అర్ధరాత్రి ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఏసి బస్సులో షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిందని స్థానిక అధికారులు వెల్లడించారు. మృతులంతా వరద బాధితులని, కరాచీ నుంచి తమ స్వగ్రామానికి వెళ్తుండగా, వారు ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదానికి గురయిందని తెలిపారు. అధికారులు చెప్పిన వివరాల ప్రకారం ఆగస్టు నెలలో పాకిస్థాన్‌ను వరదలు ముంచెత్తడంతో వరద బాధితులను కరాచీలోని పునరావాస కేంద్రాలకు తరలించారు. ప్రస్తుతం పరిస్థితులు కొంత చక్కబడడంతో వారంతా తిరిగి స్వగ్రామాలకు వెళ్తున్నారు. ఈక్రమంలో సింధ్ ప్రావిన్స్ ఖైర్‌పూర్‌నాథన్ షా ప్రాంతానికి చెందిన 45 మంది ఏసి బస్సులో తమ ఇళ్లకు బయలుదేరారు. అయితే బస్సు నూరియాబాద్ సమీపానికి చేరుకోగానే, ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. చూస్తుండగానే బస్సు మొత్తం వ్యాపించాయి. అందులో ఉన్న వారంతా ప్రాణాలు దక్కించుకునేందుకు ప్రయత్నించారు. ఏసి బస్సు కావడం, కిటికీలన్నీ మూసి ఉండడంతో చాలా మంది ప్రయాణికులు బయటకు వెళ్లలేకపోయారు. మంటల్లో కాలిపోయి కొందరు, దట్టమైన పొగతో ఊపిరాడక మరికొందరు మరణించారు. కొంతమంది మాత్రం అతి కష్టం మీద బస్సు మెయిన్ డోర్ నుంచి బయటకు వచ్చారు. స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మంటలు చెలరేగిన నిమిషాల వ్యవధిలోనే బస్సంతా కాలిపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికులు కూడా వారికి సాయం చేశారు. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. దాదాపు 20 మంది ప్రయాణికులు బస్సులోనే మరణించారు. వారి మృతదేహాలను బయటకు తీశారు. గాయపడ్డ వారిని జంషోర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు చెప్పారు. ఈ ఘటనతో మృతుల స్వగ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

# గుజరాత్ ఆప్ చీఫ్ అరెస్ట్

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** గుజరాత్ ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ గోపాల్ ఇటాలియా గురువారం అరెస్ట్ అయ్యారు. ప్రధాని మోడీతో పాటు మహిళనుద్దేశించి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై ఆప్ నేతకు జాతీయ మహిళా కమిషన్ సమన్లు జారీచేసింది. దీనికి వివరణ ఇచ్చుకునేందుకు దేశరాజధానిలోని కమిషన్ కార్యాలయానికి వెళ్లగా ఆయనను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే ఆప్ నేతలు కార్యాలయం బయట ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకునేలా ప్రవర్తించారని కమిషన్ చీఫ్ రేఖ శర్మ ట్వీట్ చేశారు. దీంతో పోలీసులు ఇటాలియాను అరెస్ట్ చేశారు. 'అంతకుముందు జాతీయ మహిళ కమిషన్ చీఫ్ నన్ను జైలుకు పంపిస్తారని బెదిరిస్తుంది. మోడీ ప్రభుత్వం పటేల్ వర్గానికి జైలు కన్నా ఏం ఇస్తుంది. పాటిదార్ వర్గాన్ని బిజెపి అసహ్యించుకుంటుంది. నేను జైలుకు భయపడను' అని ఇటాలియా ట్వీట్ చేశారు. దీనిపై ఢిల్లీ మంత్రి స్పందిస్తూ ఆప్ నేత అనే కారణంతోనే అరెస్టు చేశారని విమర్శించారు. అంతకుముందు వివాదాస్పదమైన విడియోలో మోడీనుద్దేశించి తీవ్రంగా వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మహిళలు ఆలయాలకు వెళ్లడం ద్వారా ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు. వారికి గౌరవం కావాలంటే ఆలయాలకు వెళ్లొద్దని పేర్కొన్నారు. దీనిపై ఎన్సీడబ్ల్యూ సమన్లు జారీచేసింది.



ఆంగ్‌సాన్‌సూకీ

# జైలుశిక్ష 26 యేళ్లు పొడిగింపు

**బ్యాంకాక్, అక్టోబరు 13:** మయన్మార్ ప్రజాస్వామ్య ఉద్యమకారిణి, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత ఆంగ్‌సాన్‌సూకీ(77) జైలుశిక్షను ఆ దేశంలోని కోర్టు 26 ఏళ్లకు పొడిగించింది. డ్రగ్స్ తరలిస్తున్న వ్యాపారవేత్త నుంచి లంచం తీసుకున్నట్లు సూకీపై వచ్చిన ఆరోపణలపై దాఖలైన కేసులో ఆమెను కోర్టు దోషిగా తేల్చింది. ఈ కేసులో కోర్టు ఆమెకు మూడేళ్ల శిక్ష విధించింది. ఇప్పటికే ఆమెకు పలు కేసుల్లో 23 ఏళ్ల జైలు శిక్ష విధించారు. అక్రమంగా వాకీటాకీలు దిగుమతి చేసుకున్నారని, కరోనా నిబంధనలను ఉల్లంఘించారని, అధికార రహస్యాలను బహిర్గతం చేశారని, ఎన్నికల్లో అవినీతికి పాల్పడ్డారని, దేశద్రోహంసహా పలు కేసుల్లో ఆమెను మయన్మార్ కోర్టులు దోషిగా తేల్చాయి. మయన్మార్‌లో సూకీ నేతృత్వంలోని నేషనల్ లీగ్ ఫర్ డెమోక్రసీ 2020 నవంబర్‌లో జరిగిన ఆ దేశ సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆ ప్రభుత్వం సైనిక నియంతృత్వానికి వ్యతిరేకంగా పలు సంస్కరణలు తీసుకువచ్చేందుకు యత్నించింది. ఆ క్రమంలో 2021 ఫిబ్రవరి 1న అక్కడి సైన్యం ఆ ప్రభుత్వాన్ని కూల్చివేసి, సూకీని నిర్బంధించింది. అప్పటి నుంచి ఆమె జైలులోనే ఉంటున్నారు. తన దేశంలో సైనిక నియంతృత్వానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య ఉద్యమాన్ని నడిపినందుకు ఆంగ్‌సాన్ సూకీ 1989 నుంచి 2010 వరకు గృహ నిర్బంధ శిక్ష అనుభవించారు. ఆమె పోరాటాన్ని గుర్తించిన అంతర్జాతీయ సమాజం సిఫారసుమేరకు ఆమెకు 1991లో నోబెల్ శాంతి బహుమతిని ప్రకటించారు.

# అభ్యర్థుల పట్ల తారతమ్యం చూపుతున్నారు
## శశిథరూర్ ఆగ్రహం



**న్యూఢిల్లీ, అక్టోబరు13:** కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల విషయంలో కొందరు నాయకులు తారతమ్యత చూపుతున్నారని, అంతర్గతంగా సమాన అవకాశాలు లేవని శశిథరూర్ విమర్శించారు. ఆయా రాష్ట్రాల్లో అభ్యర్థుల పట్ల నాయకులు, కార్యకర్తలు వ్యవహరిస్తున్నతీరు సరిగ్గా లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు నేతలు అధ్యక్ష రేస్‌లో తనకు ప్రత్యర్థిగా ఉన్న మల్లికార్జునఖర్గేకు బహిరంగంగానే మద్దతు ప్రకటిస్తున్నారని, ఆయన కోసం సమావేశాలు కూడా నిర్వహిస్తున్నారని థరూర్ గుర్తు చేశారు. ఇలాంటి చర్యలు బరిలో నిలిచిన అభ్యర్థులకు సమాన అవకాశాలు దక్కకుండా ఇబ్బందికలిగిస్తాయని ఆయన అన్నారు. ఈ విషయంలో తాను తమ పార్టీ ఎన్నికల అధికారి మధుసూదన్‌మిస్త్రీని నిందించడంలేదని థరూర్ అన్నారు. 22 ఏళ్లుగా ఎన్నికలు జరగకపోవడం వల్ల వ్యవస్థలో లోపాలున్నాయన్నారు. ఆయా రాష్ట్రాల్లో ప్రచారానికి వెళ్లినపుడు పలువురు పిసిసి అధ్యక్షులు ఖర్గేకు మద్దతు ప్రకటించారని, తన విషయంలో మాత్రం అలా జరగలేదని థరూర్ అన్నారు. తనకు ఎవరూ అందుబాటులో లేకుండా చేశారని థరూర్ విమర్శించారు. బరిలో నిలిచిన ఇద్దరు అభ్యర్థుల విషయంలో అగ్ర నేతలు తామతమ్యత చూపడం ఎంతవరకు సరైందని ఆయన ప్రశ్నించారు. రాహుల్‌గాంధీ చెప్పినట్లుగా 'భయపడకుండా ఓటు వేయండి' అని తాను కూడా చెబుతున్నానని థరూర్ అన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్ష స్థానానికి ఈ నెల 19న పోలింగ్ జరగనున్నది. ఈ నెల 12న కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల అధికారి మిస్త్రీ మాట్లాడుతూ.. రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరుగుతాయని, ఓటింగ్ సమయంలో ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఎవరు ఎవరికి ఓటు వేసింది తెలియదన్నారు. ఒక రాష్ట్రంలో ఎవరికి ఎన్ని ఓట్లు లభించాయో కూడా బహిర్గతం కాదన్నారు. అభ్యర్థులకు సమాన అవకాశాలుంటాయని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ అధ్యక్ష స్థానానికి జరుగుతున్న ఎన్నిక కోసం 36 పోలింగ్ స్టేషన్లు, 67 పోలింగ్ బూతులను ఆ పార్టీ ఏర్పాటు చేస్తోంది. ఈ ఎన్నికకు 9000 మంది పార్టీ డెలిగేట్లకు ఓటు హక్కు ఉంది.

# నేటి నుంచి 17వ తేదీ వరకు గుజరాత్‌లో అఖిల భారత న్యాయసదస్సు

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** న్యాయ శాఖ మంత్రులు, కార్యదర్శులతో ఈ నెల 14 నుంచి 17 వరకు అఖిల భారత సదస్సును కేంద్ర న్యాయ శాఖ మంత్రిత్వ శాఖ నిర్వహించనున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో మొత్తం న్యాయ వ్యవస్థను ఉన్నతీకరించడానికి చర్చలు జరపనున్నట్లు ఆ ప్రపకటనలో పేర్కొన్నది. గుజరాత్‌లోని ఏకత్తానగర్‌లో ఈ న్యాయ సదస్సు నిర్వహించనున్నారని, ప్రారంభ సదస్సు శనివారం ఉదయం నిర్వహించనున్నట్లు కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ తెలిపింది. దేశ న్యాయ వ్యవస్థకు సంబంధించిన వివిధ రకాల అంశాలపై చర్చలు జరపడానికి ఒక ఫోరం ఏర్పాటు చేయడానికి కేంద్ర మంత్రిత్వ శాఖ చొరవ తీసుకున్నది. తద్వారా విధానకర్తలు దేశ భవిష్యత్ కోసం ఓ రోడ్‌మ్యాప్‌ను అభివృద్ధి పరచడానికి అవకాశం కలుగుతుందని ఆ ప్రకటన తెలిపింది. ఈ సదస్సు వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలితాల న్యాయ శాఖ మంత్రులు, కార్యదర్శులు తమ ఆలోచనలను పరస్పరం వెల్లడించుకునేందుకు ఓ వేదికలా ఉపయోగపడుతుందని, తద్వారా మొత్తం దేశ న్యాయ వ్యవస్థను అప్‌గ్రేడ్ చేసుకునేందుకు వీలు కలుగుతుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# 62.84 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు
## ప్రపంచలో వైరస్‌తో 65.66 లక్షల మంది మృతి

**జెనీవా, అక్టోబరు 13:** ప్రపంచదేశాల్లోకరోనాకేసులు పెరుగుతున్నాయి. బుధవారం నాటికి మొత్తం 62.84 కోట్లమందికి కరోనాసోకితే వారిలో 65.66 లక్షలమంది చనిపోయారు. మరో 38,603 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 60.77 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.42 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.06 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 19.27 లక్షలమంది చనిపోయారు. మరో 10,036 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.32 కోట్లకుపైగా నమోదుకాగా మరో 55.38 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.71 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.45 లక్షలమంది చనిపోయారు. మరో 7744 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.22కోట్లకుపైగా రికవరీలుంటే వారిలో 32.93 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.14 కోట్లమందికిపైగాకరోనా బాధితులుంటే వారిలో 14.83 లక్షలమంది చనిపోయారు.మరో 9523 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 18.55 కోట్లకుపైగా నమోదుకాగా మరో 44.53 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.42కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.31 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.



# టీమ్‌థాకరే అభ్యర్థికి హైకోర్టు క్లియరెన్స్
## అభ్యర్థి రాజీనామా ఆమోదించాలని కమిషనర్‌కు ఆదేశం

**ముంబయి, అక్టోబరు 13:** ముంబయి ఉప ఎన్నికల్లో శివసేన థాకరే వర్గం పోటీచేసేందుకు మార్గం సులువయింది. నగర స్థానిక సంస్థలనుంచి పోటీచేసే అభ్యర్థి రాజీనామాను అనుమతించాలని బాంబే హైకోర్టు ఆదేశించడంతో శివసేన థాకరే అభ్యర్థి ఉప ఎన్నికలో పోటీకి మార్గం ఏర్పడింది. ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వం అభ్యర్థిని నిలువరించేందుకుగాను బృహన్‌ముంబయి కార్పొరేషన్‌పై ఒత్తిడిచేస్తోందని థాకరే వర్గం ఆరోపిస్తూ బాంబే హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసింది. శుక్రవారంతో నామినేషన్ల దాఖలుకు చివరితేదీ కావడంతో రుతుజా లట్కే రాజీనామాను అంగీకరించకపోవడం కావాలనే జాప్యంచేయడంతో అసలు అభ్యర్థి పోటీచేసే వీలుందా అన్న సందేహాలు వ్యక్తం అయ్యాయి. చివరకు బాంబే హైకోర్టు ఉత్తర్వులు జారీచేయడంతో ఇపుడు నామినేషన్ దాఖలుకు మార్గం ఏర్పడింది. అయితే ముంబయి కార్పొరేషన్‌చీఫ్ ఆమె రాజీనామాను ఆమోదించాలంటే తనకు నిబంధన ప్రకారం నెలరోజుల గడువు ఉందని, ఆపైనే నిర్ణయం తీసుకోవచ్చని చెపుతూ తనపై ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేదని ఆయన తిరస్కరించారు. కమిషనర్ ఇక్బాల్ చాహల్ తనకు ఎలాంటి ఒత్తిళ్లు ఎదురుకాలేదని చెప్పారు. దీనిపై ఇక లత్కే బాంబే హైకోర్టులో పిటిషన్ దాఖలుచేయడంతో ఆమె రాజీనామాను ఆమోదించాలని ఉత్తర్వులు జారీచేసారు.

# టేకాఫ్ అయిన వెంటనే ఊడిపడిన విమానం టైరు



**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లోనే వందకిలోల బరువుండే విమానం టైరి ఊడి కిందపడిపోయింది. ఈ విమానంకు సంబంధించిన విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఇటలీ విమానాశ్రయంలో ఈ సంఘటన జరిగింది. బ్రెజిల్‌కు చెందిన ఏవియేషన్ బ్లాక్ ఏరోయిన్ తన ట్విట్టర్‌ఖాతాలో ఈ విడియోను పోస్టుచేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద కార్గో విమానమైన బోయింగ్ 747:400 డ్రీమ్‌లైనర్ విమానాన్ని యుఎస్ కార్గో ఎయిర్‌లైన్ అట్లాస్ ఎయిర్ నిర్వహిస్తోంది. విమానం టేకాఫ్ అయిన కాసేపటికే దానిటైరు ఊడికిందపడింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 2780, మృతులు 6
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,21,319

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2780 కేసులు నమోదయ్యాయి. ఐదుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,21,319కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.

# జర్నలిస్టు ఆయూబ్‌రాణాపై ఇడి ఛార్జిషీట్

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** ధాతృత్వంపేరుతో అక్రమంగా నిధులు సంపాదించిందన్న కేసులో జర్నలిస్టు రాణా అయ్యూబ్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీట్‌దాఖలుచేసింది. ఆన్‌లైన్‌క్రౌడ్‌ఫండింగ్ ప్లాట్‌ఫామ్ కెట్టోద్వారా నిధులసమీకరణ ప్రచారాలద్వారాసేకరించిన సొమ్ముకు సంబంధించి ఘజియాబాద్‌పోలీసులు గత ఏడాది సెప్టెంబరులో కేసునమోదుచేసారు. ఐపిసి, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం, బ్లాక్ మనీచట్టంలోని వివిధనిబంధనలను ఉపయోగించారు. ఈ కేసు ఆధారంగా ఇడి మనీలాండరింగ్‌పై విచారణప్రారంభించింది. వృత్తిరీత్యా జర్నలిస్టు అయిన అయ్యూబ్ విదేశీ విరాళాల క్రమబద్ధీకరణ చట్టంకింద రిజిస్ట్రేషన్ లేకుండానే విదేశీ విరాళాలు అందుకున్నారన్న ఆరోపణలు వచ్చాయి. అయూబ్ 2020 ఏప్రిల్‌నుంచి కెట్టోప్లాట్‌ఫామ్‌లో మూడు నిధుల సమీకరణప్రచారాలుప్రారంభించారు. సుమారు 2.69 కోట్లకుపైగా నిధులను సేకరించినట్లు తేలింది. మురికివాడల నివాసితులు, రైతులకోసం నిధులసేకరణ అస్సాం, బీహార్, మహారాష్ట్రలకు సహాయక చర్యలు, దేశంలో కొవిడ్‌తో ప్రభావితమైనవారికి సాయంకోసం ఈప్రచారాలుజరిగాయి. ఆన్‌లైన్‌ప్లాట్‌పామ్‌లలో సేకరించిన ఇధులు ఆమె తండ్రి, సోదరి ఖాతాల్లోకి వచ్చినట్లు తేలింది. తర్వాత వాటిని ఆమె వ్యక్తిగత ఖాతాలకు బదిలీచేసినట్లు ఏజెన్సీ ఆరోపించింది. అయూబ్ తనకోసం రూ.50 లక్షల ఫిక్సెడ్ డిపాజిట్ సృష్టించేందుకు మరో రూ.50 లక్షలను కొత్త బ్యాంక్ ఖాతాకు బదిలీచేసేందుకు యత్నించినట్లు ఇడి అభియోగాలునమోదుచేసింది. కేవలం 29 లక్షలుమాత్రమే సహాయ కార్యక్రమాలకు ఉపయోగించారని, సహాయ కార్యక్రమాలకోసం ఎక్కువ ఖర్చులను క్లెయిమ్‌చేయడానికి ఆయూబ్‌ద్వారా నికిలీ బిల్లులు ఇచ్చినట్లు ఇడి ఆరోపించింది. ఎఫ్‌డితోసహా 1.77 కోట్లకుపైగా ఉన్న ఖాతాల్లోని బ్యాంకునిల్వలను ఈఏడాది ఫిబ్రవరిలోనే ఇడి జప్తుచేసింది. తనపై వచ్చిన ఆరోపణలు నిరాధారమని, అభూతకల్పనలని ఎమ్మెల్యే గతంలోప్రకటించారు. నిధులు ఖర్చుల వివరాలను తెలియచేస్తూ రూ.40 లక్షల విలువైన సహాయక చర్యలకు సంబంధించిన బిల్లులు ఇన్‌వాయిస్‌లు అందించామన్నారు. 74.50 లక్షలను మహారాష్ట్ర సిఎంకేర్స్ ఫండ్; పిఎంకేర్స్ పండ్‌కు విరాళంగా అందించింది. 1.14 కోట్లకుపైగా సహాయకార్యక్రమాలకోసం ఉపయోగించామని తెలిపారు. ఆదాయపు పన్నుశాఖద్వారా 1.05 కోట్లు పన్ను వసూలుచేసారని మిగిలిన సొమ్ము ఆమెఖాతాలో ఎఫ్డీరూపంలో ఉందని ఆమె ప్రకటించారు.



# ఖలిస్థాన్ నేత పన్నూపై రెడ్‌కార్నర్ నోటీస్ జారీకి ఇంటర్‌పోల్ నిరాకరణ

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** ఖలిస్థాన్ వేర్పాటువాద నాయకుడు గురుపట్వంత్‌సింగ్‌పన్నూపై రెడ్‌కార్నర్ నోటీస్ జారీ చేయాలన్న సిబిఐ అభ్యర్థనను ఇంటర్‌పోల్(ది ఇంటర్నేషనల్ క్రిమినల్ పోలీస్ ఆర్గనైజేషన్) తిరస్కరించింది. భారత్‌లోని నిఘా సంస్థలు సేకరించిన సమాచారాన్ని ఇంటర్‌పోల్‌కు అందించారు. ఇంటర్‌పోల్ అనుమానాలు వ్యక్తం చేస్తూ అభ్యర్థనను తిప్పి పంపింది. కెనడా నుంచి పని చేస్తు న్న ఖలిస్థాన్ వేర్పాటు సంస్థ ఎస్‌ఎఫ్‌జె సహ వ్యవ స్థాపకుడు, దానికి లీగల్ అడ్వైజర్‌గా పన్నూ వ్యవహరిస్తున్నాడు.

# శివయ్య సేవలో సంకటహార చతుర్దశి హోమాలు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 13 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతిగాంచిన తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక,ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంటుంది. ఈ నేపథ్యంలో గురువారం' సంకట హర చతుర్థశి' సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. చతుర్థశితో పాటు కిర్తిక రావటంతో ఇటు వినాయక ఆలయాలు, అటు సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అంజంజి వినాయక



ఆలయం వద్ద,పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంజంజి వినాయక ఆలయం ఎదురుగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారథ్యంలో ఇఓ వికెసాగర్‌బాబు ప్రత్యేక పూజలు హోమాలు ఏర్పాటు చేసారు. మహిమాన్వితమైన ఆలయంలో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి నెల ఆలయంలో పూజలు నిర్వహించుటకు ధర్మకర్తల మండలి చైర్మెన్ శ్రీనివాసులు పాల్గొంటున్నారు. ఆయన సారధ్యంలో నిర్వహిస్తున్నారు. ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదమంత్రాలను పఠిస్తుండగా అర్చకులు శాస్త్రోక్తంగా హోమాలు నిర్వహించారు. వేదమంత్రాలతో స్వామిని ప్రసన్న చేసుకోవటానికి ప్రయత్నించగా హోమాలు నిర్వహించారు. తరువాత దీపారాధన, నైవేద్యం వితరణ గావించారు. ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, వేదపండితులు పేరాగ్రాజు, అర్చకులుచిన శర్మ, గోవిందశర్మ పూజలు నిర్వహించారు. ఈ హోమాలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. గురువారం పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయంలో కిర్తిక సందర్భంగాస్వామి వారికి ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలునిర్వహించారు. వందలాది లీటర్ల పాలుతోపాటు పన్నీరు, పంచామృతం, అభిషేకాలు నిర్వహించారు.

పట్టణంలోని మూల మూలల్లోని భక్తులు ఇక్కడ స్వామివారికి పాలను సమర్పించి తమమొక్కులను తీర్చుకున్నారు. ఇక్కడ స్వామికి కన్నులు మిరుమిట్లు గోల్పునట్లు అలంకారాలు నిర్వహించారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే పలు పూజలు, అభిషేకాలు, సేవలకు దేవస్థానం దిట్టం ఏర్పాటు చేసారు. అయితే దిట్టంలో పేర్కొన్న కొన్ని సరకులను స్టోర్స్ లో నిల్వ ఉంచటం లేదు.

దాంతో అర్చకులు వాటిని పూజల ప్రాధాన్యతను బట్టి బయట కొనుగోలు చేయాల్సి వస్తుంది. దాంతో ప్రాధాన్యత రోజుల్లో నిర్వహించే ప్రత్యేక పూజల సమయంలో అర్చకులు మార్కెట్లో వాటిని కొనుగోలు చేయాల్సి వస్తుంది. ఉదాహరణకు సంకటహార చతుర్థశి సందర్భంగా నిర్వహించే పూజల్లో అటుకులు వాడాల్సి ఉంటుంది, దానిని దిట్టంలో పొందుపరచారు. కానీ వస్తువులు స్టోర్స్ లో ఉండదు. దాంతో అర్చకులు తిప్పలు పాడాల్సి వస్తుంది. ఈ విధానాలకు స్వస్తి చెప్పాలని కోరుతున్నారు.



# విఆర్ఓ, విఆర్ఏ చేతివాటం.. రికార్డులు తారుమారు!

## నకిలీ పాసు పుస్తకాలు పంపిణీ, న్యాయం కోసం అధికారులను ఆశ్రయించిన రైతులు

**గంగవరం, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** ఓ విఆర్ఓ,ఓ విఆర్ఎల చేతివాటంతో రెవెన్యూ రికార్డులు తారుమారయ్యాయి. లక్షలాది రూపాయలు చేతులు మారాయి. ఒకరి పేరట ఉండాల్సిన రెవెన్యూ రికార్డులు విఆర్ఓ తన ఇష్టం వచ్చిన విధంగా తారుమారు చేయడంతో బాధిత రైతులు బోరున విలపిస్తూ గురువారం పోలీసులకు, తహశీల్దారుకు ఫిర్యాదు చేశారు. బాధిత రైతుల కథనం మేరకు వివరాలిలా.. చిత్తూరు జిల్లా గంగవరం మండలం జీడిమాకులపల్లె పంచాయతీకి చెందిన విఆర్ఓ సుధాకర్, విఆర్ఎ మాధవిలు కొంగోళ్ళపల్లెకు చెందిన రెడ్డెప్పరెడ్డి అనే దళారీతో కుమ్మక్కై ప్రతి చిన్న పనికి భారీ మొత్తంలో లక్షలాది రూపాయల వసూళ్ళకు పాల్పడుతున్నట్లు రైతులు పేర్కొన్నారు. ప్రధానంగా పట్టాదారు పాసుపుస్తకాల్లో, మ్యుటేషన్లు,1బిలు, అడంగల్ మార్పిడి, నూతనంగా రెవెన్యూ రికార్డులలో పేర్ల నమోదు విషయాలలో భారీ ఎత్తున అక్రమాలకు పాల్పడి వాస్తవ యజమానుల స్థానంలో నకిలీ పేర్లను సృష్టించారని, దీంతో తాము లక్షలాది రూపాయలు విలువ చేసే భూములతో పాటు జీవనోపాధిని కూడా కోల్పోతున్నామని వాపోయారు. నెలలు, సంవత్సరాల తరబడి కార్యాలయాలు చుట్టూ కాళ్ళరిగేలా తిరుగుతున్న తమకు న్యాయం జరగడం లేదని బాధితులు ఆరోపించారు. దీంతో విసిగిపోయిన జీడిమాకులపల్లె, కొంగోళ్ళపల్లెకు చెందిన సుమారు 50 మంది రైతులను తమకు న్యాయం చేయాలని అధికారులను ఆశ్రయించారు. జీడిమాకులపల్లెకు చెందిన రామక్రిష్ణారెడ్డి వద్ద రూ.7 లక్షలు తీసుకొని మామడుగు వద్ద 35 సెంట్లు పట్టాభూమి ఇస్తామని సామలగడ్డ వద్ద ఇతర రైతుకు చెందిన డికెటి భూమిని ఇచ్చారని, నడింపల్లెకు చెందిన పాపన్న అనే రైతుకు పంట రుణాలు ఇప్పిస్తామని ఓ బ్యాంక్ ద్వారా రూ.70 వేలు మంజూరు చేయించి అదే భూమిని గ్రామానికి చెందిన ఈశ్వరమ్మ అనే మహిళకు రిజిస్ట్రేషన్ చేయించాడని, అదే గ్రామానికి చెందిన సుబ్బయ్య అనే రైతు ఇటీవల మృతి చెందడంతో ఆయన పేరుపై గల భూమిని మృతుడి భార్య సాలమ్మపై నమోదు చేయిస్తామని చెప్పి ఆ భూమిని కూడా రాగిణి అనే మహిళ పేరున రిజిస్ట్రేషన్ చేయించాడని, అదే గ్రామానికి చెందిన బాల్‌రెడ్డికి చెందిన సర్వే నెంబరు 88లో గల 50 సెంట్ల పట్టా భూమిని కూడా రాగిణి అనే మహిళ పేరున రిజిస్ట్రేషన్ చేయించాడని వాపోయారు. ఇదే విధంగా సుమారు 50 మంది రైతులను విఆర్ఓ, విఆర్ఎలతో కలిసి దళారీ రెడ్డెప్పరెడ్డి మోసం చేశాడని బాధితులు ఆరోపించడంతో బాగోతం బయట పడింది. ఈ విషయంపై తహశీల్దారు మురళీని వివరణ కోరగా మామూళ్ళ విషయం తన దృష్టికి రాలేదని, విచారణ జరిపి రికార్డులను పరిశీలిస్తామన్నారు.

# భర్తపై భార్య హత్యాయత్నం

**నెల్లూరురూరల్, అక్టోబరు13 ప్రభాతవార్త** భర్తపై భార్య హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరురూరల్ మండలం సౌత్‌మోపూరు గ్రామంలో గురువారం జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. సౌత్‌మోపూరు గ్రామానికి చెందిన ప్రసన్నకుమార్ చిట్టమూరు మండలం మల్లాం గ్రామానికి చెందిన లక్ష్మీప్రసన్నను నాలుగేళ్ల క్రితం వివాహం చేసుకున్నారు. లక్ష్మీప్రసన్నకు అంతకు ముందుగా పెళ్ళి అయి ఇరువురు బిడ్డలున్నారు. రెండవ వివాహానంతరం లక్ష్మీప్రసన్నకు మరో కుమారుడు జన్మించాడు. ఆ బిడ్డ సౌత్‌మోపూరు గ్రామంలోని నాయనమ్మ ఇంట్లో ఉంటున్నాడు. ఈమధ్యకాలంలో భార్యాభర్తల నడుమ అభిప్రాయభేదాలు తలెత్తాయి. ఈనేపథ్యంలో కుమారుని చూచేందుకు గురువారం భార్యాభర్తలు ఇరువురు నెల్లూరు - పొదలకూరు మార్గంలో మోటారుసైకిల్‌పై సౌత్‌మోపూరుకు బయలుదేరారు. మార్గమధ్యలో వీరువురి మధ్య వాగ్వాదం జరిగిన నేపథ్యంలో కొత్తూరు వద్ద లక్ష్మీప్రసన్న ఒక చాకును కొనుగోలు చేశారు. అనంతరం ప్రయాణంలో తనను వదిలేస్తే చంపేస్తానంటూ లక్ష్మీప్రసన్న భర్తను గొంతుపై చాకు పెట్టి బెదిరించింది. ఈనేపథ్యంలో జరిగిన పెనుగులాటలో భర్త ప్రసన్నకుమార్ గొంతుకు గాయమయింది. గాయపడిన బాధితుణ్ణి చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నెల్లూరురూరల్ పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రసన్నకుమార్

# గిద్దలూరులో ఎసిబికి చిక్కిన అవినీతి చేప

## రూ.40 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన టి.పి.వో సతీష్

**గిద్దలూరు టౌన్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** గిద్దలూరులో ఓ అవినీతి అధికారిని అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. గిద్దలూరు నగర పంచాయితీ కార్యాలయ పట్టణ ప్రణాళిక విభాగంలో ఏ.సీ.బీ అధికారులు గురువారం సాయంత్రం ఆకస్మికంగా దాడులు చేశారు. ఈ దాడుల్లో పట్టణ ప్రణాళిక విభాగం అధికారి రూ.40 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఓ స్థలంలో నిర్మాణం చేపట్టేందుకు కావాల్సిన ప్లాన్ అనుమతుల మంజూరుకు లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏ.సీ.బీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో ఫిర్యాదు మేరకు ఒంగోలు ఏ.సీ.బీ డీ.ఎస్పీ టి.వి.వి ప్రతాప్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు. పక్కాగా పకడబ్బందీగా దాడి చేశారు. దాడిలో అధికారి పట్టుబడిన వెంటనే కార్యాలయం ప్రధాన గేట్‌ను మూసి వేశారు. లోపలివారు బయటకు వెళ్ళకుండా, బయటి వారు లోపలికి రాకుండా కట్టుదిట్టం చేసి దాడి కొనసాగించారు. టౌన్ ప్లానింగ్ సెక్షన్‌లోని రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం వివరాలను ఒంగోలు ఏ.సీ.బీ డీ.ఎస్పీ టి.వి.వి ప్రతాప్‌కుమార్ పాత్రికేయులకు వివరించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. గిద్దలూరులోని హీరో హోండా మోటారు సైకిళ్ళ విక్రయదారుడైన నన్నెబోయిన రాజశేఖర్ యాదవ్



నిండా అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో షోరూం నిర్వహిస్తున్నాడు. వ్యాపారాభివృద్ధిలో భాగంగా ఇటీవల ఆర్టీసి బస్టాండ్ సమీపంలో ప్రధాన రహదారి పక్కనే ఓ స్థలం లీజుకు తీసుకొని అందులో షెడ్ నిర్మించి వాహనాల విక్రయాలు చేపట్టారు. అయితే ఈ క్రమంలో సదరు స్థలంలో నూతన షెడ్, భవన నిర్మాణానికి కావాల్సిన అనుమతుల మంజూరు కోరుతూ రాజ శేఖర్.. దర ఖాస్తు చేసు కొన్నాడు. అను మతుల మంజూరుకు పట్టణ ప్రణాళిక విభాగం అధికారి ఏ.సతీష్ కుమార్ రూ.50 వేలు డిమాండ్ చేశారు. రూ.40 వేలు ఇచ్చేందుకు ఒప్పందం జరిగింది. లంచం ఇవ్వడం ఇష్టం లేని రాజశేఖర్ ఏ.సీ.బీ అధికారులను ఆశ్రయించారు. దీంతో ఏ.సీ.బీ అధికారులు రంగంలోకి దిగారు. గురువారం సాయంత్రం రాజశేఖర్ .. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారి సతీష్‌కు లంచం ఇచ్చేందుకు వెళ్ళారు. ఆ అధికారి సూచన మేరకు కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పని చేస్తున్న షేక్ అజీజ్‌కు రూ.40 వేలు లంచం అందజేస్తుండగా ఏ.సీ.బీ అధికారులు పట్టుకున్నారు. టి.పి.వో ఏ. సతీష్‌కుమార్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగి షేక్ అజీజ్‌ను అదుపులోకి తీసుకున్నారు. దాడుల్లో ఏ.సీ.బీ విభాగం సి.ఐలు శేషు, శ్రీనివాసరావు, అపర్ణ, ఎసైలు జేవిఎన్ ప్రసాద్, షేక్ షరీఫ్ సిబ్బంది పాల్గొన్నారు. **ప్రభుత్వ అధికారి లంచం అడిగితే ఫిర్యాదు చేయాలి :** రాష్ట్రంలో అవినీతి నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం కొత్తగా 14400 యాప్‌ను తీసుకొని వచ్చిందని ఏ.సీ.బీ డీ.ఎస్పీ టి.వి.వి ప్రతాప్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వ అధికారి లంచం అడినప్పుడు దానికి సంబంధించిన పత్రాలు లేదా సంభాషణ రికార్డులను యాప్‌లో అప్‌లోడ్ చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఫిర్యాదులు అంది వెంటనే సదరు అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. **నగర పంచాయితీపై దాడి రెండో సారి :** గిద్దలూరు నగర పంచాయితీపై ఏ.సీ.బీ అధికారులు దాడులు చేయడం ఇది రెండో సారి. తొలి సారి 2015లో ఏ.సీ.బీ అధికారులు దాడి చేసి అప్పటి మేనేజర్ ఫణికుమార్‌ను పట్టుకున్నారు. తరువాత గురువారం జరిగిన దాడిలో టి.పి.వో సతీష్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగి షేక్ అజీజ్ పట్టుబడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రధానంగా మున్సిపల్ కార్యాలయాలపై ఏ.సీ.బీ దాడులు జరుగుతుండటంతో అవినీతి అధికారుల గుండెల్లో రైళ్ళు పరిగెత్తుతున్నాయి.



# దుర్గమ్మ ఆలయంలో నాలుగవ రోజు కొనసాగనున్న హుండీ లెక్కింపులు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** దుర్గమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయి. ఈ ఉత్సవాల సందర్భంగా భక్తులు దుర్గమ్మకు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను గురువారం లెక్కింపు ప్రారంభించారు. మూడవ రోజు లెక్కింపుల్లో రు.2కోట్ల 53లక్షల 7వేల 950ల నగదుతో పాటు బంగారం 600 గ్రాములు, వెండి 6కేజీల 920 గ్రాములు కానుకల రూపకముగా భక్తులు సమర్పించినట్లు ఆలయ ఇవో ధర్భముళ్ళ భ్రమరాంబ తెలిపారు. రక్షణాధికారుల సమక్షంలో హుండీల లెక్కింపును ఇఒ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ 14వ తేదీ కూడా హుండీ లెక్కింపులు జరుపుతామన్నారు. - **నిత్యన్నదాన పథకానికి విరాళం :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే నిరతాన్న పథకమునకు గుంటూరుకు చెందిన బి.రమాదేవి, సురేందర్ రెడ్డి దంపతులు రూ.1,00,000/-లు, బి.సాయికృష్ణ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు రూ.1,41,116/-లు విరాళమును ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబకు అందచేశారు. దాతలకు శ్రీస్వామి అమ్మవార్ల దర్శనానంతరం, వేద పండితుల ఆశీర్వచనం, అమ్మవారి ప్రసాదము అందచేయడం జరిగినది.

# జగనన్న పథకాలపై ప్రజలు సంతృప్తి

## ఎమ్మెల్యే బియ్యపుమధుసూధన్‌రెడ్డి

**తొట్టంబేడు, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** జగనన్న పథకాలే ప్రజలకు అండగా ఉంటాయని, జగనన్న ప్రవేశపెడుతున్న పథకాలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఎంఎల్‌ఏ తెలిపారు. ప్రభుత్వ పథకాలకు అర్హులందరికీ జగనన్న సంక్షేమ పథకాలు అందాలని ఎంఎల్‌ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి అధికారులను, వాలంటీర్లను ఆదేశించారు. గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా గురువారం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని గుండేలిగుంట సచివాలయ పరిధిలోని సిద్ధిగుంట, పెద్దగుంట, చోడవరం, హరిజనవాడ, యానాదిసెంటర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎంఎల్‌ఏ పర్యటించారు. ఈసందర్భంగా గ్రామాల్లో ఎంఎల్‌ఏకు ఘనస్వాగతం పలికారు. ఎంఎల్‌ఏ ఇంటింటికి తిరుగుతూ అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ సాగిన కార్యక్రమంలో అర్హత ఉన్న వారందరికీ త్వరలోనే ప్రభుత్వ పథకాలు అందించాలని వాలంటీర్లను ఆదేశించారు. అర్హులైన వారికి పథకాలు అందించాలని వాలంటీర్లను, అధికారులను ఎంఎల్‌ఏ కోరారు. గడపగడపకు పర్యటిస్తున్న ఎంఎల్‌ఏకు మహిళలు మంగళహారతులు, పూలతో స్వాగతం పలికారు. పలువురు వృద్దులను పలకరిస్తూ ఫించన్ అందుతోందా లేదా అని తెలుసుకుని 2024లో కూడా జగనన్నను ఆదరించాలని కోరారు. అనంతరం సంక్షేమ పథకాలపై కరపత్రాలను పంపిణీచేశారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాలను కార్యకర్తలు, నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్ళి అర్హులైన వారికి రాకుండే వారికి అందించాలని కోరారు. కార్యక్రమం అనంతరం ఎంఎల్‌ఏను పూలమాతో సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ సుదాకర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మోహన్‌కిషోర్‌నాయుడు, ఎంపిటిసి వేమాలయ్య, భాస్కర్‌రెడ్డి, జయరామిరెడ్డి, వినాయకరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, భాను, వంశీ, మునిరెడ్డి, వెంకటరమణారెడ్డి, రఘురాం, గురవారెడ్డి, వెంకట్రావు, ప్రసాద్, సుధాకర్, జయరామై, యుగంధర్ ప్రసాద్, బాలగురవయ్య, మణి, శివ, కొమ్మనగుంటకు చెందిన మోహన్, రాజేంద్రప్రసాద్, రాఘవులు, వెంకటేష్ డిల్లీబాబు తదితరులు పాల్గొన్నారు.



సిద్దిగుంటలో ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

# ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధం కండి: సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మనం మరో ఏడాదిన్నర కాలంలో ఎన్నికలకు వెళ్తున్నామని, అయినప్పటికి ఈ రోజు నుంచే సిద్ధం కావాలని ఏపీ సీఎం, వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గ కార్యకర్తలతో సీఎం జగన్ గురువారం ప్రత్యేకంగా బేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు నుంచి వచ్చిన కార్యకర్తలను కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గాల వారిగా ముఖ్యమైన కార్య కర్తలను కలుసుకోవాలన్నదు ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. గడప, గడపకు కార్యక్రమాన్ని ప్రతి అసెంబ్లీ చేపడుతున్నామన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు తమ సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గాలో గడప, గడప కార్యక్రమంలో క్రీయాశీలకంగా పాల్గొంటున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని రీతిలో మనం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. ప్రతి పేదవాడికి ఆర్థికంగా నిలబడే శక్తిని ఇస్తున్నామన్నారు. వీటిని ప్రజలకు వివరించడం మన బాధ్యత అన్నారు.





# చింతూరు అటవీ అధికారుల మెరుపుదాడులు!

## భారీ స్థాయిలో అక్రమ కలప పట్టివేత

**చింతూరు మోతుగూడెం, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు అటవీ అధికారి (డిఎఫ్ఓ) వి.సాయిబాబా ఆధ్వర్యంలో మెరుపు దాడులు నిర్వహించారు. మోతుగూడెం గ్రామంలో గురువారం ఉదయం కార్పెంటర్ షెడ్లపై ఉన్న ఇళ్లపై తన సిబ్బందితో కలిసి ఈ దాడులు నిర్వహించారు. తనకు వచ్చిన సమాచారం ప్రకారం రేంజ్ సిబ్బంది అందర్ని అప్రమత్తం చేసి మోతుగూడెం గ్రామంలో ఉన్న ఎనిమిది కార్పెంటర్ల షెడ్లలో మరియు షెడ్లు ప్రక్కన ఉన్న ఇళ్లు గ్రామ చివరన ఉన్న ప్రదేశాల్లో గోప్యంగా భద్రపర్చిన కలపను స్వాధీనం చేసుకున్నారు. మోతుగూడెం రేంజ్ కార్యాలయంకు వాటిని తరలించారు. డిఎఫ్ఓ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. పట్టుబడిన కలప తయారైన మంచాలు, సోపా సెట్లు మరియు విడిభాగాల సైజుల రూపంలో, మరియు భారీగా ఉన్న టేకు దుంగలు సైజులుగా ఉన్నాయని డిఎఫ్ఓ తెలిపారు. ఇందులో టేకు సైజులు 47 నెంబర్స్ 0.490 సి.ఎం.టి, టేకు రౌండ్స్ 13 నెంబర్స్ 0.592 రోజ్ ఉడ్ (జిట్రేగి) 51 నెంబర్స్ 0.860 సి.ఎంటిలుగా కొలతలుగా వచ్చినట్లు తెలిపారు. సుమారుగా అన్ని కలిపి (2.5) సిం.ఎం.టిలుగా లెక్క కట్టినట్లు తెలిపారు. వాటి విలువ ప్రభుత్వ లెక్కల ప్రకారం లక్షా ఎనబై వేలు రూపాయలుగా ఉంటుందన్నారు. కార్పెంటర్లు వేలం పాట ద్వారా టేకు కలపను కొనుగోలు చేసి వస్తువుల తయారు చేసుకోవాలి గాని ఇందుకు విరుద్ధంగా అటవీ చట్టాలను వారు ఉల్లంఘించి అడవిలో ఉన్న టేకు చెట్లను నరికి షెడ్లకు పట్టుకు వచ్చి అక్రమ వ్యాపారం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో కూడా భారీగా అక్రమ కలప ఇక్కడ పట్టుకు వచ్చిన సంఘటనలు నెలకొని ఉన్నాయన్నారు. మళ్ళీ ఇప్పుడు అదే తరహాలో కలప పట్టుబడిందన్నారు. ఈ దాడుల్లో రేంజ్ అటవీ క్షేత్రాధికారి కొండలరావు, డిఆర్ఓ సత్యనారాయణ రాజు, సెక్షన్ అధికారి చంద్రశేఖర్, విజయ్‌కుమార్, ఎఫ్‌బిఓలు వెంకట్‌రావు, రామదాసు, రాజమ్మా, సరితకుమారి, క్యాంప్ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ మహాసభల సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు : సిపి క్రాంతి రాణా టాటా

**విజయవాడ క్రైం,అక్టోబరు 13,ప్రభాతవార్త** నేడు సిపిఐ 24వ జాతీయ మహాసభలలో భాగంగా మాచినేని బసవపున్నయ్య స్టేడియంలో బహిరంగ సభను నిర్వహిస్తున్న దృష్ట్యా మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ట్రాఫిక్‌ను మళ్ళించనున్నట్లు విజయవాడ సిపి క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు. బహిరంగ సభకు ముందుగా మీసాల రాజారావు బ్రిడ్జి మీదుగా జీఎస్ రాజు రోడ్-గవర్నమెంట్ ప్రెస్ సెంటర్-అజిత్‌సింగ్‌నగర్ బ్రిడ్జి-డాబా కొట్ల సెంటర్-మాచినేని బసవ పున్నయ్య స్టేడియం వరకు సుమారు 25వేల మందితో ర్యాలీని నిర్వహిస్తున్నందున సీతన్న పేట గేటు నుండి బుడమేరు జంక్షన్ వరకు ఏ విధమైన వాహనాలను అనుమతించమని ఆయన స్పష్టం చేశారు. ఏలూరు లాకుల నుండి సికె రెడ్డి రోడ్, జీఎస్ రాజు రోడ్డు లోనికి ఏ విధమైన వాహనాలు బుడమేరు వైపుకు గాని, గవర్నమెంట్ ప్రెస్ వైపుకు గాని అనుమతించమని ఆయన స్పష్టం చేశారు. రైల్వే స్టేషన్ వైపు నుండి సింగ్‌నగర్ వూపుకు సికె రెడ్డి ద్వారా వెళ్ళాల్సిన వాహనాదారులు ఏలూరు లాకులు-అలంకార్ సెంటర్-సాంబమూర్తి రోడ్డు-బోసు బొమ్మ సెంటర్-ఘంటశాల సంగీత కళాశాల రోడ్-ఫుడ్ జంక్షన్-మధురా నగర -పడ వల రేవు-గుణదల సెంటర్- రామ వర ప్పాడు రింగ్-ఇన్నర్ రింగ్ రోడ్-కండ్రిక-పైపుల రోడ్ మీదుగా వెళ్ళాలని తెలిపారు. చిట్టినగర్ వైపు నుండి ఎర్రకట్ట మీదుగా నగరంలోకి వచ్చే వాహనాలు కెఆర్ మార్కెట్ మీదుటా వెళ్ళాలని, ఎర్రకట్ట మీదుగా సింగ్‌నగర -నూజివీడు వెళ్ళే వారు సివిఆర్ ప్లై ఓవర్ మీదుగా వెళ్ళే వారు వైవిరావు ఎస్టేట్, పైపుల రోడ్డు మీదుగా వెళ్ళాలన్నారు. ఫుడ్ జంక్షన్ నుండి సింగ్‌నగర్, నూజివీడు వెళ్ళే వారు మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు బిఆర్టీఎస్ రోడ్డు, రామవరప్పాడు రింగ్, ఇన్నర్ రింగ్ రోడ్ ప్లై ఓవర్ మీదుగా వెళ్ళాలని పేర్కొన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నున్న, నూజివీడు వైపు నుండి కండ్రిక జంక్షన్ మీదుగా నగరంలోకి వచ్చే వాహనాలను కండ్రిక జంక్షన్ వద్ద నుండి మళ్ళించి, ఇన్నర్ రింగ్ రోడ్, రామవరప్పాడు రింగ్ మీదుగా నగరం లోకి వెళ్ళాలని తెలిపారు. పైపుల రోడ్, పాయకాపురం మీదుగా ఒన్‌టౌన్ వెళ్ళే వారు వైవిరావు ఎస్టేట్, సివిఆర్ ప్లై ఓవర్, మిల్క్ ప్రాజెక్ట్ మీదుగా వెళ్ళాలని తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలు: ఇబ్రహీంపట్నం వనుండి కార్యకర్తలను తీసుకొని వచ్చే బస్సులు, లారీలు గొల్లపూడి వై జంక్షన్ నుండి గొల్లపూడి బైపాస -సివిఆర్ ప్లై ఓవర్-వైవిరావు ఎస్టేట్-పైపుల రోడ్ నుండి వాంబే కాలని ఎక్సెల్ ప్లాంట్ రోడ్డులో పార్క్ చేయాలన్నారు.





# రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలుండవు

## అసోసియేషన్ ఫర్ గ్లోబల్ రూరల్ అలర్ట్ (ఆగ్రా) చైర్మన్ అశ్వర్థనారాయణ స్వామి పిలుపు

**అనంతపురం, అక్టోబర్ 13, ప్రభాతవార్త బ్యూరో:** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయని అసోసియేషన్ ఫర్ గ్లోబల్ రూరల్ అలర్ట్ (ఆగ్రా) చైర్మన్ అశ్వర్థనారాయణ స్వామి పిలుపునిచ్చారు. గురువారం ఆర్ట్స్ కళాశాలలో కేంద్ర రోడ్డు రవాణా, ప్రధాన రహదారులు మంత్రిత్వ శాఖ ఆగ్రా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవాణ శాఖ అధికారులు అలాగే పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. జాతీయ రహదారులపై ఇటీవల జరిగిన ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయని, వీటి నివారణకు జాతీయరహదారుల విభాగం వారు చా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అయితే రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఆగ్ర చైర్మన్ అశ్వర్థనారాయణ స్వామి అన్నారు. వాహనాల వేగాన్ని నియంత్రించాల్సిన అవసరం కూడా ఉందని, అలాగే మలుపుల వద్ద ఉండాల్సిన చిహ్నాలు సరిగా కనిపించాలని అభిప్రాయపడ్డారు. అలాగే అధికారులు కూడా కొన్ని సూచనలు చేశారు.

# రాష్ట్రంలో రూ.645 కోట్లతో మంచినీటి పథకాలు

### జగనన్న లేఅవుట్‌లలో మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు - మరో 7 జిల్లాల్లో మంచినీటి పథకాల స్థాయి పెంపుకు నిర్ణయం - టెండర్లు ఆహ్వానించిన ఆర్‌డబ్ల్యుఎస్

**రాజంపేట అర్బన్, అక్టోబరు 13 ప్రభాతవార్త:** జలజీవన్ మిషన్(జెఎల్ఎం) నిధులతో రాష్ట్రంలో కొత్తగా నిర్మాణంలో ఉన్న జగనన్న లేఅవుట్‌లలో శాశ్వత ప్రాతిపదికన మంచినీటి పథకాలు ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. అలాగే మరో 7 జిల్లాల్లో మంచినీటి పథకాల స్థాయి పెంచేందుకు కూడ చర్యలు చేపట్టింది. ఇందుకుగాను 645 కోట్ల వ్యయంతో పనులు చేపట్టేందుకు అంచనాలు సిద్ధం చేసింది. అంతేగాకుండా ఆర్‌డబ్ల్యుఎస్ చీఫ్ ఇంజనీర్ ఈ పనులు చేపట్టేందుకు టెండర్లను కూడ ఆహ్వానించారు. టెండర్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా జగనన్న లేఅవుట్‌లలో నీటిసౌకర్యం పూర్తి కాకపోవడంతో పనులు ముందుకు సాగడంలేదు. చాలాచోట్ల నిధుల కొరతతో పనులు నిలిపివేశారు. ఫలితంగా లేఅవుట్‌లలో లబ్దిదారులు ఇళ్ల నిర్మాణం పనులను కూడ నిలిపివేశారు. దీంతో కేంద్ర ప్రభుత్వ పథకమైన జెఎల్ఎం ద్వారా 252 కోట్ల వ్యయంతో జగనన్న లేవుట్‌లలో శాశ్వత ప్రాతిపదికన మంచినీటి పథకాల ఏర్పాటుకు టెండర్లను పిలిచారు. ఈనెల 28 లోగా టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ చీఫ్ ఇంజనీర్ టెండరు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మండల స్థాయిలో ప్యాకేజిలు ఏర్పాటు చేశారు. మండలాల వారిగా ప్యాకేజిలకు టెండర్లు ఆహ్వానించారు. రివర్స్ టెండరు పద్ధతిలో టెండర్ల ప్రక్రియ జరుగుతోంది. ప్రస్తుతం చీఫ్ ఇంజనీర్ పిలిచిన టెండరు నోటీసు ప్రకారం 57 ప్యాకేజిలకు టెండర్లు పిలిచారు. అలాగే జెఎల్ఎం పథకం ద్వారానే శ్రీకాకుళం, అనకాపల్లె, గుంటూరు, పల్నాడు, బాపట్ల, అన్నమయ్య జిల్లాల్లో మంచినీటి పథకాల స్థాయి పెంపు(ఎఫ్‌హెచ్‌టిసి)కు 393 కోట్ల వ్యయంతో మండలాలవారిగా ప్యాకేజిలకు టెండర్లు పిలిచారు. ఈ టెడర్ల ప్రక్రియకు కూడ ఈనెల 28లోగా పూర్తి కానుంది. టెండర్ల ప్రక్రియ సకాలంలో పూర్తి చేస్తే కనీసం వచ్చే నెలాఖరు నాటికైనా పనులు ప్రారంభించేందుకు అవకాశం ఉంటుంది.



## గవర్నర్‌తో భేటీ అయిన బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ విన్ ఓవెన్

**విజయవాడ,అక్టోబరు 13,ప్రభాతవార్త ప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌తో బ్రిటిష్ డిప్యూటీ హై కమీషనర్ విన్ ఓవెన్ భేటీ అయ్యారు. గురువారం విజయవాడ రాజ్‌భవన్‌కు చేరుకున్న డిప్యూటీ హై కమీషనర్ బృందానికి గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా స్వాగతం పలికారు. దర్బార్ హాలు వేదికగా రాష్ట్ర గవర్నర్,బ్రిటిష్ డిప్యూటీ హై కమీషనర్‌ల నడుమ అరగంటకు పైగా జరిగిన సమావేశంలో విభిన్న అంశాలు చర్చకు వచ్చాయి. ఇరు దేశాల మధ్య సంబంధాలు,విభిన్న అంశాలలో అమలవుతున్న సంయుక్త ప్రాజెక్టుతలపై వీరు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రత్యేకించి రాష్ట్రంలో విద్యారంగం అభివృద్ధి ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్న విధానం బాగుందని బ్రిటిష్ డిప్యూటీ హై కమీషనర్ గారెత్ విన్ ఓవెన్ ఈ సందర్భంగా ప్రశంసించారు. రాష్ట్రంల ఓని జాతీయ స్థాయి సంస్థలు,వాటి ఉన్నతిని గురించి మాట్లాడుతూ శ్రీహరికోట అంతరిక్ష కేం ద్రం నుండి విదేశాలకు చెందిన ఉపగ్రహాలను సైతం ప్రయోగిస్తున్న తీరును గవర్నర్ హరిచందన్ వివరించారు. కార్యక్రమంలో రాజ్‌భవన్ సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాష్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రుషికొండ తవ్వకాల విషయంలో ప్రభుత్వంపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖపట్టణంలోని రుషికొండ తవ్వకాల విషయంలో ఏపీ రాష్ట్ర ప్రభుత్వంపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.తవ్వకాలపై కేంద్ర అటవీశాఖా కమిటీ వేస్తామంటే ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించింది.ఈ విషయంలో ఏదో దాస్తున్నారని న్యాయస్థానం అభిప్రాయపడింది.రుషికొండ తవ్వకాలపై తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణబాబుతో పాటు పలువురు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసారు.వీటన్నింటిపై విచారణను నిర్వహిస్తున్న ఏపీ హైకోర్టు గురువారం విచారణ నిర్వహించింది.రుషికొండపై 9.88 ఎకరాలకు అనుమతిస్తే 20 ఎకరాల్లో తవ్వకాలు జరిపారంటూ పిటిషనర్ల తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు.ఈ తవ్వకాలకు సంబంధించిన గూగుల్ మ్యాప్‌ను ఆయన హైకోర్టుకు సమర్పించారు.ప్రభుత్వ పక్ష న్యాయవాది నిరంజన్‌రెడ్డి తన వాదనల వినిపిస్తూ అనుమతి ఉన్నంత మేరకే ప్రభుత్వం తవ్వకాలు చేస్తున్నట్లు చెప్పారు.దీనిపై స్పందించిన న్యాయమూర్తి మరైతే ఫోటోలు అబద్దాలు చెబుతాయా? అని ప్రశ్నించారు.తమకు కొంత సమయం కావాలని దీనిపై అఫిడవిట్ దాఖలు చేస్తామని ప్రభుత్వ న్యాయవాది కోర్టును అభ్యర్ధించారు.ఈ సందర్భంలోనే హైకోర్టు న్యాయమూర్తి రుషికొండ తవ్వకాల విషయంలో ప్రభుత్వం ఏదో దాస్తున్నట్లు అనిపిస్తోందన్నారు. అన్ని వివరాలు కోర్టుకు తెలియజెస్తామని ప్రభుత్వ న్యాయవాది స్పష్టం చేసారు.దీంతో కేసు తదుపరి విచారణను న్యాయమూర్తి నవంబర్3కి వాయిదా వేస్తూ ఆదేశాలు జారీ చేసారు.




## వామపక్ష, ప్రజాతంత్ర లౌకిక శక్తులు ఏకం కావాలి

### సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** దేశాన్ని అధోగతి పాల్జేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ఓడించడమే లక్ష్యంగా వామపక్ష ప్రజాతంత్ర పార్టీలు,లౌకిక శక్తులు ఐక్యం కావాలని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా కోరారు. ఈ నెల 14 నుండి విజయవాడలో జరగనున్న సిపిఐ అఖిల భారత మహాసభలో పాల్గొనడానికి ఆయన నగరానికి వచ్చారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిజెపిని గద్దె దించడంలో ప్రాంతీయ పార్టీలు ప్రదాన భూమిక పోషించాలన్నారు. దేశ రాజకీయాలను మార్చడం,బిజెపికి ప్రత్యామ్నాయం చూపడమే ప్రధాన అజెండాగా మహా సభలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. మహాసభలకు దేశ,విదేశీ త్రపినిధులతో పాటు వామపక్ష పార్టీల నేతలను ఆహ్వానిస్తున్నామన్నారు. మహాసభ విజయవంతానికి పార్టీ జాతీయ కార్యదర్శి,ఆహ్వాన సంఘ అధ్యక్షులు డాక్టర్ కె.నారాయణ,పార్టీ కార్యదర్శి ఆహ్వాన సంఘ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ నేతృత్వంలో విశేష కృషి చేశారని,కార్యకర్తలు అహర్నిశలూ పనిచేస్తున్నారని అభినందించారు. సిపిఐ 1925లో ఏర్పడిందాని, అప్పటి నుండి 97 సంవత్సరాలుగా లౌకిక వాదం,సమాఖ్య వ్యవస్థ,రాజ్యాంగ పరిరక్షణ నినాదంతో ప్రజల తరపున రాజీ లేని పోరాటాలను నిర్వహిస్తోందన్నారు. మోడీ దేశాన్ని విచ్ఛిన్నం చేస్తూ, బహుళజాతి కంపెనీలకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తోందన్నారు. పలు రాష్ట్రాలల్లో ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నాయని, కొన్ని పార్టీలు బిజెపికి మద్దతిస్తున్నాయని పేర్కొంటూ ఆ పార్టీలు తమ వైఖరిని పునరాలోచించుకోవాలని కోరారు. అన్ని ప్రాంతీయ పార్టీలు ఏకతాటిపైకి వచ్చి బిజెపిని గద్దె దించడంలో బాగస్వాములు కావాలన్నారు. కొత్తగా పార్టీలు పెట్టుకునే హక్కు అందరికీ ఉందని, భారతీయ రాష్ట్ర సమితి పార్టీ విధి విధానాలను పరిశీలిస్తున్నామని ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు.జాతీయ మహాసభల్లో పాల్గొనేందుకు 17 దేశాల నుండి ప్రతినిధులు వస్తున్నారని, జాతీయ కార్యదరవ్శ వర్గ సభ్యులు పల్లవ్‌సేన్ గుప్తా తెలిపారు. రష్యా,చైనా, బంగ్లాదేశ్,క్యూబా,గ్రీస్,ఫ్రాన్స్,టర్కీ,పోర్చుగీస్,నేపాల్,బ్రిటన్ తదితర దేశాల ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు.జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు అతుల్‌కుమార్ అంజన్ మాట్లాడుతూ ఈ మహాసభలో పార్టీ శ్రేణులకు దిశా నిర్ధేశం చేయడంతో పాటు భవిష్యత్తు పోరాటాలను రూపొందించుకుంటామన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ,రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## రాజాసింగ్‌లో ప్రవహించేది కాషాయ రక్తమే ఉషాబాయి

**హైదరాబాద్, అక్టోబరు 13,ప్రభాతవార్త:** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌లో ప్రవహించేది కాషాయ రక్తమేనని ఆయన సతీమణి ఉషాబాయి అన్నారు. ఈమేరకు గురువారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేశారు. హిందూ ధర్మం కోసం ఎన్ని కష్టాలనైనా ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉన్నారని తెలిపారు. తమకు అండగా ఉన్న పార్టీలకు కార్యకర్తలకు, అభిమానులకు ధన్యవాదాలు తెలియజేశారు. దేశం కోసం ధర్మకం కోసం నిరంతరం పనిచేసే రాజాసింగ్ ..అదే ధర్మం కోసం జైల్లో ఉన్న సంగతి మీకు తెలిసిందే. ఈసమయంలో హిందూ సమాజం, బిజెపి కార్యకర్తలు, రాజాసింగ్ అభిమానులంతా మాకు అండగా ఉంటూ ధైర్యాన్ని ఇచ్చారు. రాజాసింగ్, ఆయన కుటుంబం అనాథకాదు. ఇంత పెద్ద హిందూ సమాజం మాకు అండగా ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో రాజాసింగ్ పేరు చెప్పుకుంటూ కొందరు కుట్రలు చేస్తూ సొంత రాజకీయ లబ్ది కోసం ఆయన్ను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. హిందుత్వం పేరుతో కుట్రలు చేస్తు న్నారు. ఇలాంటి వారిపట్ల పార్టీ కార్యకర్తలు, రాజాసింగ్ అభిమానులు జాగ్రత్తగా ఉండాలి. రాజాసింగ్ ధర్మంకోసం ఎన్నిరోజులైనా జైల్లో ఉండేందుకు సిద్దంగా ఉన్నారు. ఆయను జైళ్లు కొత్తకాదు. రాజాసింగ్ క్రమశిక్షణ కలిగిన పార్టీ కార్యకర్త. ఆయన చేతిలో ఉండేది కమలం జెండానే. ప్రవహించేది కాషాయ రక్తమే.

## ఇప్పటి వరకూ 3,849.79 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** తెలంగాణలో జెన్‌కో పెద్ద ఎత్తున విద్యు త్‌ను ఉత్పత్తి చేస్తోంది. ఇటీవల కాలంలో రాష్ట్రంలో భారీగా వర్షాలు కురుస్తుం డడంతో రిజర్వాయర్లలో నీటి మట్టాలు కనీస నిల్వలు దాటి ఉన్నాయి. ఈ నేపథ్యం లో సాధ్యమైనంత ఎక్కువగా విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తోంది. ఇందులో భాగంగానే ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ నెల 10వ తేదీ వరకూ అంటే 6 నెలల 10 రోజులకు 3,849.79 మిలియన్ యూనిట్ల మేర విద్యుత్‌ను ఉత్పత్తి చేసింది.

## ఉత్తర హైదరాబాద్ కోసం ప్రాపర్టీ షో




**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** ఉత్తర హైదరాబాద్ కోసం దేశంలోనే రియల్ ఎస్టేట్ డెవలపర్లతో కూడిన అత్యున్నత సంస్థ కాన్ఫిడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) నప్రోపర్టీ షోను నిర్వహి స్తోంది. హైదరాబాద్ కోసం కొంపల్లిలోని ఆస్పియస్ కన్వెన్షన్ సెంటర్ వద్ద నవంబర్ 5, 6 తేదీల్లో ఈ హైదరాబాద్ ప్రోపర్టీ షోను నిర్వహిస్తున్నట్లు క్రెడాయ్ హైదరాబాద్ నాయకత్వ బృందం అధ్యక్షులు పి రామకృష్ణారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ తెలివైన, చురుకైన పరిపాలన కారణంగా హైదరాబాద్ నగర వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి, పరిశ్రమల అభివృద్ధి చెందుతున్న కారణంగా గృహ, వాణిజ్య రియల్ ఎస్టేట్‌కు డిమాండ్ గణనీయంగా పెరిగిందన్నారు. ఉత్తర హైదరాబాద్‌పై దృష్టి సారించి నిర్వహిస్తోన్న మొట్టమొదటి ప్రోపర్టీ షో ఇదని చెప్పారు. ఈ ప్రోపర్టీ షోలో అత్యుత్తమ ప్రాజెక్టులు ఉంటాయని, వీటిలో అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లు, విల్లాలు, ఫ్లాట్స్, కమర్షియల ప్రాంగణాలు ఉంటాయని తెలిపారు. బాలానగర్, కొంపల్లి, షామీర్‌పేట్, అల్వాల్, మేడ్చల్, పటాన్‌చెర్వు తదితర ప్రాంతాల్లోని ప్రోపర్టీలు అన్నింటినీ ఒకే గూటి కింద కనపించనున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పుడు గ్రిడ్ పాలసీని విడుదల చేసిందని, తద్వారా నగరమంతా వృద్ధికి భరోసా అందిస్తోందన్నారు. ఫలితంగా ఎన్నో కంపెనీలు తమ యూనిట్లను పారిశ్రామిక పార్కుల్లో పెడుతున్నాయని చెప్పారు.

టీఎస్ ఐపాస్ కింద పరిశ్రమలకు, టీఎస్ బీ పాస్ కింద ప్రాజెక్టులకు వేగవంతమైన అనుమతుల యంత్రాంగం ఉండడం వల్ల వృద్ధికి తగిన ప్రోత్సా హంతోపాటు, ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయని వివరించారు. జనరల్ సెక్రటరీ వి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పరిశ్రమలు, ఐటీ, మెడికల్, వేర్ హౌసింగ్ తదితర పరిశ్రమల కోసం ప్రభుత్వం ప్రత్యేక జోన్లగా అభివృద్ధి చేస్తోందన్నారు. ఇది ప్రతిభావంతులను ఆకర్షించడంతోపాటు, హైదరా బాద్‌లో రియల్ ఎస్టేట్ రంగానికి డిమాండ్‌ను పెంచుతోందని తెలిపారు. ఈ కారణంగానే నార్త్ హైదరాబాద్ ప్రోపర్టీ షోకు ప్రణాళిక చేసినట్లు వెల్లడించారు. ఇక్కడ ధరలు అందుబాటులోనే ఉన్నాయని, గృహ కొనుగోలుదారులు అతి తక్కువ ధరల ప్రయోజనం పొందవచ్చన్నారు.

# టిడిపి రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ నరేంద్ర జిజిహెచ్‌కు తరలింపు

**గుంటూరు లీగల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** గన్నవరం ఎయిర్‌పోర్టులో బంగారం స్మగ్లింగ్ జరిగిందన్న అంశంపై సోషల్ మీడియాలో వచ్చిన పోస్టుపై సిఐడి పోలీసులు 3వ నిందితుడిగా నమోదుచేసి బుధవారం రాత్రి అరెస్టుచేసిన తెలుగుదేశంపార్టీ రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ దారపనేని నరేంద్రను గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించాలని గుంటూరు 6వ మున్సిఫ్ మెజిస్ట్రేట్,సిఐడి కేసులు విచారించే ప్రత్యేక న్యాయసా ్థనం న్యాయాధికారి కొల్లి శృతవింద గురువారం రాత్రి ఆదేశించారు.నరేంద్ర ప్రభుత్వ వ్యతిరేకమైన పోస్టులు చేశారంటూ జర్నలిస్టు అంకబాబు ఒకటవ నిందితుడిగా ఉన్న ఈ కేసులో నరేంద్రను ఎఫ్ఐఆర్‌లో 3వ నిందితుడిగా చేర్చి పోలీసులు అరెస్టు చూపించారు.ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం 6గంటల ప్రాంతల్లో మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచేందుకు కోర్టుకు తీసుకురాగా అప్పటికే ఆమె ఇంటికి వెళ్ళిపోవడంతో మెజిస్ట్రేట్ ఇంటిలో నరేంద్రను హాజరు పరిచారు.మెజిస్ట్రేట్‌కు నరేంద్ర తన వాగ్మూలంలో సిఐడి పోలీసులు తనను తీవ్రంగా హింసించారని దుస్తులు తొలగించి కాళ్ళు చాపించి మర్మాయవాలపై వికృత చర్యలు చేపట్టారని కాసేపటికి నడిపించి ఆయింట్‌మెంట్ రాశారని గోడకుర్చి, గుంజీళ్ళు తీయించారని వాగూ ్మలం ఇచ్చారు.రా త్రి 11.30గంటల నుంచి



న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచేందుకు తీసుకొచ్చిన నరేంద్ర

ఉదయం 5గంటల వరకు తనను చిత్రహింసలకు గురిచేశారని మెజిస్ట్రేట్‌కు వివరించారు.అనంతరం ఈ కేసులో సిఐడి పోలీసుల తరపున వాదనలు వినిపించేందుకు హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లు ప్రయత్నిస్తుండగా డిఫెన్స్ న్యాయవాదులు వ్యతిరేకించారు.గుంటూరు కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాత్రమే వాదనలు వినిపించాలని పిపికి హైకోర్టు న్యాయవాదులు సహకరించవచ్చని న్యాయమూర్తి పేర్కొనడంతో ఆ వివాదం సద్దుమణిగింది.అనంతరం నరేంద్ర తరపున డిఫెన్స్ న్యాయవాదులు దొడ్డాల కోటేశ్వరరావు, హైకోర్టు న్యాయవాదులు ఎం లక్ష్మీనారాయణ, కె.కృష్ణారెడ్డి,చుక్కపల్లి రమేష్,సరిపూడి నాగేశ్వరరావు,ఎస్.ఆర్.రాజీవ్ ఆనంద్,మాగులూరి హరిబాబు,కట్టా కాళిదాసు, కొప్పాకుల నారాయణ తదితరులు నరేంద్ర తరుపున వాదనలు వినిపించారు.అరెస్టుల విషయంలో సిఐడి పోలీసులు ఉన్నతస్థాయి కోర్టుల మార్గదర్శకాలను పట్టించుకోవడం లేదని ఎఫ్ఐఆర్‌లో తొలుత పేరు లేకపోయినప్పటికినీ తర్వాత అదనంగా నమోదు అన్యాయంగా చేశారని వాదించారు.చిత్రహింసలకు గురిచేసేందుకు ఇటువంటి కేసులు పెడుతున్నారని అన్ని సెక్షన్లలో కూడా బెయిల్ ఇచ్ే ్చ అవకాశం ఉన్నప్పటికి హింసే లక్ష్ ్యంగా సిఐడి పోలీసులు పెట్టుకున్నారని న్యాయవాదులు వాదించారు.వాదనలు అనంతరం నరే ంద్రకు కలిగిన గాయాలపై గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందించి నివేదిక తెప్పించాలని న్యాయాధికారి శృతవింద ఆదేశించారు.

# జగ్గయ్యపేట మున్సిపల్‌పట్టణంలో శిలాఫలకాల కూల్చివేత రచ్చ

**జగ్గయ్యపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్‌పట్టణంలో ప్రభుత్వవైద్యశాల ప్రహరిగోడ వద్ద గతంలో తెలుగుదేశం ప్రభుత్వహయాంలో కృష్ణాజలాల ప్రాజెక్టు సంబంధించిన శిలాఫలకాలను ధ్వంసం చేసిన సంఘటనలో అధికారపార్టీ వారి అకృత్యాలకు అధికారులు కూడా వంతపాడు తున్నారంటూ టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో టిడిపి కౌన్సిలర్లు, పార్టీ నాయకులు ఆందోళన నిర్వహించారు. గురువారం సాయంత్రం నిముషాల వ్యవధిలోనే పెద్ద సంఖ్యలో టిడిపి కార్యకర్తలు అక్కడికి చేరుకుని నిరసన వ్యక్తంచేస్తుండటంతో సిఐ నాగమురళి, పట్టణ ఎస్ఐ బివి రమణ, మున్సిపల్ కమిషనర్ రాంభూపాలరెడ్డి వచ్చి రాజగోపాల్‌తో చర్చించారు. శిలాఫలకాల కూల్చివేతపై పోలీసులు కేసు నమోదుచేసినా ఇంత వరకు ఎలాంటి పురోగతి లేదని, తాము ఏర్పాటుచేసిన శిలాఫలకాలను ఎవరు తొలగించారంటూ రాజగోపాల్ ప్రశ్నించారు. శిలాఫలకాలను తొలగించేందుకు ఎవరికి అనుమతి ఇచ్చారో వివరాలు ఇవ్వాలని కమిషనర్ రాంభూపాలరెడ్డిని అడిగారు. శిధిలాలను మున్సిపాల్టీ ద్వారా తొలగించటం జరిగిందని కమిషనర్ సమాధానం చెప్పటంతో ఆందోళన సద్దుమణిగింది. కాగా శిలా ఫలకాల కూల్చివేత అంతా టిడిపి, వైఎస్ఆర్‌సిపిలు ఉద్దేశ్య పూర్వకంగా రచ్చ చేసినట్లు ప్రజలు భావిస్తు న్నారు. ప్రశాంత వాతావరణానికి భంగం కలిగిస్తూ టిడిపి శిలాఫలకాలు పగులగొట్టి తొలగించటం, తిరిగి టిడిపి వారు సరిచేసుకున్న వాటిని తీసివేయటం, అధికారికంగా శిలాఫలకాలను తిరిగి ఏర్పాటుచేయిస్తున్నట్లు ప్రతిపక్షానికి



ఎన్టీఆర్ విగ్రహ కూడలిలో ఆందోళనచేస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, టిడిపి కౌన్సిలర్లు, పార్టీ నాయకులు.

సమాచారం చేరవేయకుండా అధికారులు వ్యవహరించటం వంటి అంశాలు అహంకారాలకు ఆజ్యంపోసినట్లుగా రూపాంతరం చెందినట్లు పట్టణంలో చర్చజరుగుతోంది.

# పోలీసుస్టేషన్‌కు చేరిన దేవస్థాన స్థల వివాదం నెల్లూరులో రాజకీయ దుమారం

**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరం మినీ బైపాస్ డంరో షోరూమ్ పక్కన వేణుగోపాలస్వామి దేవస్థానానికి సంబంధించిన స్థలంలో ఓ గిరిజన కుటుంబం గుడిసెతో, చిన్నపాటి పట్టలు కట్టుకొని గత నాలుగేళ్లుగా దోసె, పాయ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వేణుగోపాలస్వామి దేవస్థాన సిబ్బంది వెళ్లినప్పుడు దేవాలయానికి కూడా విరాళాలు ఇస్తున్నట్లు సమాచారం. ఏమైందో ఏమో గాని వేణుగోపాలస్వామి దేవస్థానం అధికారులు, సిబ్బంది రాత్రి దోసెలు పోసుకుంటున్న ప్రాంతంలో ఆ మహిళ చిన్నపాటి గుడిసె పైన పట్టా కట్టిన నిర్మాణాన్ని కూలదోయడంతో గురువారం తారాస్థాయికి చేరిన వివాదం నాలుగవ పట్టణ పోలీసుస్టేషన్‌కు చేరింది. దీంతో బాధిత మహిళ తనకు అన్యాయం జరిగిందని దేవస్థాన సిబ్బంది, చైర్మన్‌పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారు. అప్పటి నుంచి ఈ వివాదం రాజకీయ మలుపు తిప్పుకుందది. నాలుగవ పట్టణ సీఐ గిరిజన మహిళ ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించి దేవస్థానం చైర్మన్, సిబ్బంది, రాజును విచారణ కోసం పిలిచారు. దీంతో వెంకటగిరి ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఆనం రామనారాయణంరెడ్డి సాయంత్రమే నాలుగో పట్టణ పోలీసు స్టేషన్‌కు వచ్చి వేణుగోపాలస్వామి దేవస్థానం చైర్మన్ మజ్జిగ చంద్రమౌళిరెడ్డి, సిబ్బంది రాజును పిలిపించడంపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అది ముమ్మాటికి దేవస్థానం స్థలమని ఆక్రమణలు తొలగిస్తే ఏమైనా నేరమా, దీనికే విచారణకు ఎలా పిలిపిస్తారు అంటూ పోలీసులను ప్రశ్నించారు. అనంతరం ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఆలయ భూములను కాపాడాలని చూస్తే తిరిగి అక్రమ కేసులు పెడతారని ఆరోపించారు. ఆ కేసులకు పోలీసులు వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. కేసులు నమోదు చేసేలా కొందరు నెల్లూరు నగరంలోని పెద్దలు పోలీసులపై ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. ఆలయ చైర్మన్



పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్పీతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనం

చంద్రమౌళిరెడ్డి, ఆలయ ఉద్యోగి రాజుని అక్రమంగా స్టేషన్‌కు పిలిపించారని నేను స్వయంగా డిఐజికి, ఎస్పీకి తెలియజేస్తే వారు నాకు కాల్ చేసి పంపించారని చెప్పారన్నారు. అక్కడే ఉన్న నాలుగో పట్టణ పోలీసుస్టేషన్ సిబ్బంది చైర్మన్‌ను, సిబ్బందిని పంపలేదు. రాష్ట్ర, జిల్లా ఉన్నతాధికారులకు కూడా అబద్దాలు చెప్పారన్నారని పేర్కొన్నారు.

ఎట్టకేలకు పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలతో వారిని స్టేషన్ నుంచి విడిపించుకుని తీసుకెళ్లారు. అన్న వివేకానందరెడ్డి తప్ప మా కుటుంబమంతా ఉన్నామని, నెల్లూరు నగరంలో ఎవ్వరికీ ఏమి జరగకుండా చూసుకుంటామని నగర ప్రజలకు హామీ ఇచ్చారు.

## మోనోక్రోటోఫాస్‌పై నిషేధం

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వరా పెస్టిసైడ్స్ అండ్ ఇన్‌సెక్టిసైడ్స్ వారి మోనోక్రోటోఫాస్ క్రిమిసంహారిక పురుగు మందుపై నిషేధం విధిస్తూ తెలంగాణ వ్యవసాయ శాఖ నిర్ణయించింది. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరక్టర్ వీటి వివరాలను తెలిపారు. వెంకటేశ్వరా పెస్టిసైడ్స్‌కు చెందిన బ్యాచ్ నెంబరు ఎం-009 కలిగిన క్రిమిసంహారిక పురుగు మందు మోనోక్రోటోఫాస్ నాసిరకం కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. వరంగల్‌లోని పురుగు మందుల పరీక్షా కేంద్రంలో ఈ బ్యాచ్ నెంబరు కలిగిన మోనోక్రోటోఫాస్‌ను పరీక్షించగా ఇందులో నాసిరకంగా తేలిందని చెప్పారు. ఈ బ్యాచ్ నెంబరు కలిగిన మోనోక్రోటోఫాస్ పురుగు మందును అమ్మడం, నిల్వ చేయడం, వినియోగించడాన్ని నిషేధించామని, ఈ విషయాన్ని రైతులు దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు.



## ఫైనల్స్‌కు దూసుకువెళ్లిన భారత్ మహిళలజట్టు

**సిల్‌హెట్:** మహిళల ఆసియాకప్‌లో భారత్ ఫైనల్‌కు దూసుకువెళ్లింది. థాయిలాండ్‌పై 74 పరుగుల తేడాతో విజయంసాధించి ఫైనల్‌కు చేరింది. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన భారత్ 20 ఓవర్లకు ఆరువికెట్లు కోల్పోయి 148 పరుగులుచేసింది. ఓపెనర్ షఫాలివర్మ 28 బంతుల్లో ఒకసిక్స్ ఐదుఫోర్లతో 42పరుగులుచేసింది.

కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ నాలుగుఫోర్లతో 36 పరుగులుచేసింది. జెమీమారోడ్రిగ్స్ 27, పూజావస్త్రాకర్17, స్మృతిమంధాన 13 పరుగులుచేసాడు. థాయిలాండ్ బౌలర్లలో టిప్పోచ్ మూడు వికెట్లు తీయగా బూచతం, ఫన్నిత మాయ, తిపట్సా పుట్టావోంగ్ తలో వికెట్‌తీసారు.

149 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన థాయిలాండ్ 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 74 పరుగులుమాత్రమే చేసింది. కెప్టెన్ నరుఎమోల్‌చైవాయి 21పరుగులుచేయగా నత్తబూచతం 21 పరుగులుచేసింది.

భారత బౌలర్లలో దీప్తిశర్మ నాలుగు ఓవర్లలో ఏడుపరుగులిచ్చి మూడు వికెట్లు తీసింది. రాజేశ్వరి గైక్వాడ్ రెండు వికెట్లు తీయగా రేణుకసింగ్, రాణా, షఫాలివర్మ తలోవికెట్ తీసారు. భారత్ ఫైనల్‌లో పాకిస్థాన్‌లేదా శ్రీలంకతో తలపడే అవకాశం ఉంది.

దాదా తొలగింపు వెనుక

# ధోనీ హస్తం?





**ముంబయి:** బిసిసిఐ అధ్యక్షపదవినుంచి సౌరభ్ గంగూలీని తప్పించడంలో తెరవెనుక మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్‌ధోనీ పాత్ర ఉందా? ఎందుకు ధోనీ చేయాల్సి వచ్చిందన్న అంశంపై ఉత్కంఠభరితమైన చర్చ కొనసాగుతోంది. బిజెపి రాజకీయాలకు గంగూలీ బలయ్యాడని టిఎంసి ఎంపిలు ఆరోపిస్తే జైషా వెన్నుపోటువల్లనే బిసిసిఐచీఫ్‌గా తప్పుకున్నాడని దాదా ఫాన్స్ ఆరోపించారు. అలాగే కర్మఫలం అనుభవించక తప్పదని కోహ్లిఫ్యాన్స్ చీర్స్ కొడుతున్నారు. టీమ్ ఎంపికలో అతిజోక్యం, బోర్డులో దాదాగిరి సభ్యులకు నచ్చలేదని దాంతో రెండోసారి బిసిసిఐ అధ్యక్షుడుగా కొనసాగేందుకు నిరాకరించారని ప్రముఖ క్రీడావెబ్‌సైట్లు విశ్లేషిస్తున్నాయి. తాజాగా దాదా తొలగింపు వెనుక ధోనీ హస్తం కూడా ఉందని అంచనా. సిఎస్కే యజమాని మాజీబిసిసిఐ ఛీఫ్ శ్రీనివాసన్‌తో గంగూలీ ధోనికి చెక్‌పెట్టాడని ప్రచారం ఊపందుకుంది. బిసిసిఐకి అధ్యక్షుడిగాపనిచేసిన శ్రీనివాసన్ గంగూలీ పనితనంపై విమర్శలు చేసారట. రోజర్‌బిన్నీని బిసిసిఐచీఫ్‌గా నియమించాలని బిసిసిఐ సమావేశంలో బలంగా వాదనలు వినిపించారనట. సిఎస్కేబాస్ ఏంచేసినా వెనుక మహేంద్రసింగ్‌ధోనీ హస్తం ఉంటుందనన్నది తెలిసిందే. బిసిసిఐచీఫ్‌గా బాధ్యతలుచేపట్టిన వెంటనే గంగూలీ ధోనీకి చెక్‌పెట్టాడు. భవిష్యత్తుకోసం నిర్ణయాలు తప్పవన్నాడు. దీనితోనే ధోనీ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. భారత జట్టుకు మూడు ఐసిసి టైటిళ్లు అందించినధోనీకి బిసిసిఐ కనీసం వీడ్కోలు మ్యాచ్‌కూడా ఏర్పాటుచేయలేదని కనీసం ప్రయత్నం కూడాచేయలేదని అందువల్లనే ధోనీ అక్కసుతో ఉన్నట్లు ధోనీ ఫ్యాన్స్ వాదన.అయితే రిటైర్మెంట్ తర్వాత టి20 ప్రపంచకప్, 2021 టోర్నీకి మెంటార్‌గా నియమించారు.

రవిశాస్త్రి, కోహ్లీల సామర్థ్యంపై నమ్మకంలేకనే గంగూలీ ఈపనిచేసా డని టీమ్ ఎంపికకూడా ఆతడే చేసాడన్న ప్రచారంజరిగింది. గంగూలీని తప్పించడం వెనుక ధోనీహస్తం ఉన్నట్లు అత్యధికప్రచారం జరుగుతోంది. అయితే ఈఆరోపణలను పట్టించుకోకుండా అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ఏరోజయినా, ఎవ్వరయినా తప్పుకోవాల్సిందేనని చెప్పి గంగూలీ హుందాగా వ్యవహరించేందుకు ప్రయత్నిస్తున్నాడు.

వార్నర్‌పై నిషేధం ఎత్తివేతకు

# క్రికెట్ ఆస్ట్రేలియా సమీక్ష!



**కాన్‌బెర్రా:** క్రికెట్ ఆస్ట్రేలియా డేవిడ్‌వార్నర్‌పరంగా కీలకనిర్ణయానికి వచ్చింది. ఆతనిపై విధించిన జీవితకాల కెప్టెన్సీ నిషేధాన్ని ఎత్తివేసేందుకు నిర్ణయించింది. నేడుజరిగే క్రికెట్ ఆస్ట్రేలియాబోర్డు సమావేశంలో తొలిస్టెప్‌గా కెప్టెన్సీ బ్యాన్‌కోడ్‌ను సమీక్షించనున్నది. డేవిడ్‌వార్నర్ జీవితకాల నిషేధాన్ని పూర్తిగా ఎత్తివేసే అంశంలో ప్రపంచకప్‌ముందు ఒక నిర్ణయం ప్రకటిస్తుందని అంచనా. 2018లో న్యూలాండ్స్ బాల్ ట్యాంపరింగ్ కుంభకోణంలో డేవిడ్‌వార్నర్ కీలకంగా ఉన్నట్లు నిర్ధాఇంరిచం ఆతడిని ఒకసంవత్సరంపాటు అన్నిరకాల క్రికెట్‌నుంచి సిఎ బ్యాన్‌చేసింది. ఇక తన కెరీర్‌లో ఎప్పోటికీ కెప్టెన్సీ చేపట్టకూడదన్న నిర్ణయంతో వార్నర్‌పై లైఫ్‌టైమ్ బ్యాన్ విధించింది. ఇటీవలే ఆరోన్‌ఫించ్ వన్డేలకు గుడ్‌బై చెప్పడంతో సరైన లీడర్‌కోసం చూస్తున్న ఆసీస్‌మేనేజ్‌మెంట్ వార్నర్‌ను తదుపరి వన్డేకెప్టెన్‌చేసేందుకు ఈ బ్యాన్ ఎత్తివేసే ఆలోచనలో ఉంది. అనేక మంది మాజీలు, క్రికెటర్లనుంచి సూచనలు రావడంతో క్రికెట్ ఆస్ట్రేలియా తక్షణమే స్పందించింది. డేవిడ్‌గ్రౌండ్‌లో చెలరేగిపోతున్నాడని బోర్డు ఛైర్‌పర్సన్ లాచ్లాన్ హెండర్సన్ పేర్కొన్నారు. నిషేధం ఎత్తివేతకు నైతిక నియమావళిని సమీక్షించాలని, ఆంక్షలను సవరించాలా లేక కొత్తగా చేర్చాలా అనేది నిర్ణయిస్తామని బోర్డు సిఇఒ నిక్ హాక్లీ సంకేతాలిచ్చారు. వార్నర్ టెస్ట్ వైస్ కెప్టెన్‌గాకూడా పనిచేసాడు. వార్నర్ ఆస్ట్రేలియాకు కెప్టెన్‌గాపనిచేసేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలిపాడు. ఇక సర్వసభ్యసమావేశంలో క్రికెట్‌ఆస్ట్రేలియా 2021:22 సంవత్సరానికిగాను 5.1 మిలియన్ ఆస్ట్రేలియా డాలర్ల నికరనష్టంప్రకటించింది. మనకరెన్సీలో సుమారు రూ.26 కోట్లకుపైగా ఉంటుంది. అంతర్జాతీయ క్రీడా మీడియాహక్కుల మార్కెట్‌లో తిరోగమనం కారణంగా ఆదాయంలో 3.5శాతం తగ్గిందని క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది. బిగ్‌బాష్ లీగ్‌కు ఆదరణపెంచే లక్ష్యంతోనే వార్నర్‌కు అలాగే స్టాయినిస్, మాక్స్‌వెల్‌లాంటిప్లేయర్లకు ప్రత్యేక ప్యాకేజిలనుకూడా ఇటీవలేక్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది.

# ఎప్పుడైనా ఎవ్వరైనా తప్పుకోవాల్సిందే!

## బిసిసిఐ చీఫ్ సౌరభ్ గంగూలీ

**న్యూఢిల్లీ:** బిసిసిఐ ఛీఫ్‌పదవిలోగంగూలీ శకం ముగిసింది. బిసిసిఐ అధ్యక్షుడుగా మరోసారి కొనసాగేందుకు బోర్డు పెద్దలు అంగీకరించలేదన్న ప్రచారం పెరిగింది. కొత్త అధ్యక్షుడుగా 1983 ప్రపంచకప్ విజేత జట్టు క్రికెటర్ రోజర్‌బిన్నీ బాధ్యతలుచేపడతాడనే చెపుతున్నారు. అధ్యక్షపదవికి బిన్నీ నామినేషన్ దాఖలుచేసాడని సమాచారం. రెండోసారి అధ్యక్షుడుగా దాదాను కొనసాగించేందుకు బోర్డుసభ్యులు అంగీకరించకపోవడంపై చర్చనీయాంశం అయింది. బిజెపి పార్టీలో చేరకపోవడం వల్లనే ఆతనిపై వేటువేసారని తృణమూల్ కాంగ్రెస్ ఎంపిలు ఆరోపిస్తుంటేమిత్రుడిగా ఉండి జైషా వెన్నుపోటు పొడిచాడని గంగూలీ అభిమానులు చెపుతున్నారు.


కర్మఫలం అనుభవించాల్సిందేనని కోహ్లిఫాన్స్ సంబరాలతో ఉన్నారు. తాజాగా ఒక ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న దాదా స్పందించాడు. బంధన్ బ్యాంక్ కార్యక్రమంలో పాల్గొన్న దాదా బిసిసిఐ అధ్యక్ష బాధ్యతలనుంచి తప్పుకుంటున్నట్లు తెలిపాడు. అడ్మినిస్ట్రేటర్‌గా చాలాకాలం పనిచేసిన తాను దానికి మించినపనిని చేపట్టేందుకు సిద్ధం అన్నాడు. అడ్మినిస్ట్రేటర్‌గా జీవితకాలం ఉండటం వీలుపడదని ఏరోజైనా తప్పుకోవాల్సిందేనన్నాడు. భారతకెప్టెన్‌గా సేవలందించానని,క్యాబ్ చీఫ్‌గాను, బిసిసిఐ చీఫ్‌గా కూడా పనిచేసానని ఇపుడు అంతకుమించిన పనులు చేస్తానన్నాడు. ఈరెండుబాధ్యతలునిర్వర్తించడం కూడా గొప్పగా ఉందని చరిత్రను నమ్మనని, ఎవరైనా ఒక్కరోజులో అంబాని, నరేంద్రమోడీలు కాలేరని, ఆస్థాయికి చేరాలంటే నెలలకొద్దీ కష్టపడాల్సి ఉంటుందని దాదా చెప్పాడు.



## ఆసియాకప్‌ఫైనల్స్‌లో భారత్ వర్సెస్ శ్రీలంక

**సిల్హెట్:** మహిళల ఆసియాకప్ ఫైనల్ బెర్త్‌ను పాకిస్థాన్ మహిళలజట్టు తృటిలోకోల్పోయింది. శ్రీలంకతో గురువారం ఉత్కంఠగాసాగిన సెమీ ఫైనల్‌మ్యాచ్‌లో పాకిస్థాన్ ఒక్కపరుగుతేడాతో ఓటమి పాలయింది. సస్పెన్స్ థ్రిల్లర్‌సినిమాను తలపించిన ఈ లోస్కోరింగ్‌గేమ్‌లో విజయంతో శ్రీలంక ఈనెల 15న భారత్‌తోజరిగే ఫైనల్‌తో తలపడుతుంది. గురువారంజరిగిన సెమిఫైనల్‌లో భారత్ 74 పరుగులతో థాయిలాండ్‌పై విజయం సాధించిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్ చివరి బంతికి మూడు పరుగులుచేయలేక ఓటమి పాలయింది. తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్లకు 122పరుగులుచేసింది. లంకజట్టులో హర్షితా సమరవిక్రమా 41 బంతుల్లో ఫోర్‌తో 35, అనుష్కసంజీవని 26పరుగులతో టాప్‌స్కోరర్లుగా నిలిచారు. ఇతర బ్యాటర్లు విఫలం అయ్యారు. పాక్‌బౌలర్లలో నస్రా సంధు 17 పరుగులిచ్చి మూడు వికెట్లు, నదియా ఇక్బాల్, నిదా దార్, అన్వర్ తలో వికెట్‌తీసారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లుకు 121పరుగులుమాత్రమేచేసి ఓటమి పాలయింది. బిస్మా మరూఫ్ 41 బంతుల్లో 4ఫోర్లతో 42, నిదాధార్ 26 బంతుల్లో 26 పోరాడినా ఫలితంలేకపోయింది. చివరి ఓవర్‌లోపాకిస్థాన్ విజయానికి తొమ్మిది పరుగులు అవసరం కాగా ఆరుపరుగులేవచ్చాయి. చివరి బంతికి మూడు పరుగులు కావాల్సిన సమయంలో చాకచక్యంగా వ్యవహరించిన శ్రీలంక రనౌట్‌చేసి విజయం అందుకుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14